సూర్య
19వ వసంతంలోకి ...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com






visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 20 అక్టోబర్, 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 358

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, ఆశ్వయుజ మాసం బహుళ పక్షం చతుర్దశి మ.1.37 వరకు, తదుపరి అమావస్య హస్త రాత్రి 8.15 వరకు వర్జ్యం తె.4.56 నుంచి రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.00 నుంచి 1.00 వరకు తిరిగి మ. 2.34 నుంచి 3.22 వరకు

# ఇచ్చిన మాట ప్రకారమే భూ భారతి

- ధరణి చట్టం.. కొంతమంది దొరలకు చుట్టంగా మారింది
- ఆ చట్టాన్ని అడ్డుపెట్టుకొని భూమి మీద ఆధిపత్యం చెలాయించాలని చూశారు
- సర్వేలో తప్పులు చేస్తే ప్రజలు తిరగబడే అవకాశం ఉంది
- మా గెలుపునకు అనేక కారణాలు ఉండొచ్చు. కానీ, బీఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణం
- శిల్పకళావేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు-2లో




## దీపావళి శుభాకాంక్షలు




పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, సూర్య సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలు, దీపావళి పర్వదినం సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున (21-10-2025) మంగళవారం నాటి సంచిక వెలువడదు. పునర్దర్శనం (22-10-2025) బుధవారం.

- సూర్య యాజమాన్యం

యువతకు మెరుగైన ఉపాధి అవకాశాల కల్పనకు...

## మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- నక్సల్స్ రహితంగా మారిన జిల్లాలకు మహర్దశ
- మార్చి 31, 2026 నాటికి దేశంలో నక్సలిజం హింసను పూర్తిగా నిర్మూలిస్తాం
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి



2లో



2లో

రాష్ట్ర ప్రజలకు దీపావళి

## శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.












"సరైన ప్రశ్నలు అడగండి, ప్రకృతి దాని రహస్యాలకు తలుపులు తెరుస్తుంది."
-సి. వి. రామన్



"భారతదేశంలో సైన్స్ అభివృద్ధి చెందాలంటే, మనం ఊహ మరియు దూరదృష్టితో ప్రణాళిక వేసుకోవాలి."
-హోమి జె. భాభా



"కల అనేది మీరు నిద్రపోతున్నప్పుడు చూసేది కాదు, అది మిమ్మల్ని నిద్రపోనివ్వనిది."
-ఎ. పి. జె. అబ్దుల్ కలాం

# ఇచ్చిన మాట ప్రకారమే భూ భారతి

- ధరణి చట్టం.. కొంతమంది దొరలకు చుట్టంగా మారింది
- ఆ చట్టాన్ని అడ్డుపెట్టుకొని భూమి మీద ఆధిపత్యం చెలాయించాలని చూశారు
- సర్వేలో తప్పులు చేస్తే ప్రజలు తిరగబడే అవకాశం ఉంది
- మా గెలుపునకు అనేక కారణాలు ఉండొచ్చు. కానీ, బీఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణం
- శిల్పకళావేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





తెలంగాణ బ్యూరోప్రతినిధి: భూమి మీద ఆధిపత్యం కోసం గతంలో యుద్ధాలు జరిగాయని, సర్వేలో తప్పులు చేస్తే ప్రజలు తిరగబడే అవకాశం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సర్వేయర్లుగా శిక్షణ పొందిన అభ్యర్థులకు లైసెన్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టం.. కొంతమంది దొరలకు చుట్టంగా మారిందన్నారు. ఆ చట్టాన్ని అడ్డుపెట్టుకొని భూమి మీద అధిపత్యం చెలాయించాలని చూశారన్నారు. ' మా గెలుపునకు అనేక కారణాలు ఉండొచ్చు. కానీ, బీఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణం. అధికారంలోకి వస్తే ధరణి నుంచి విముక్తి కలిగిస్తామని హామీ ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం మా ప్రభుత్వం రాగానే ఆ చట్టాన్ని తొలగించి భూ భారతి తీసుకొచ్చాం. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వలేదు. ఇచ్చినా పరీక్షలు పెట్టలేదు. ఒకవేళ పరీక్షలు పెట్టినా ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో దొరికేవి. గత ప్రభుత్వ హయాంలో టీజీపీఎస్సీ పునరావస కేంద్రంగా ఉండేది. మా ప్రభుత్వం రాగానే ప్రక్షాళన చేశాం. దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండాలని సీఎం పిలుపునిచ్చారు. "2047 విజన్ డాక్యుమెంట్ కోసం మీ సలహాలు, సూచనలు ఇవ్వండి. ప్రజలను భాగస్వామ్యులను చేసేలా చట్టాలు రూపొందిస్తాం" అని చెప్పారు. "మాకు ప్రత్యేక సైన్యం లేదు.. మీరే మా సైన్యం" అని రేవంత్ అన్నారు. రాజులు యుద్ధాలు చేసినా, కొమరం భీం చేసిన సాయుధ పోరాటం కూడా భూమి కోసం, భుక్తి కోసం జరిగిందని ఆయన గుర్తుచేశారు. "కన్నతల్లి మీద ఎంత ప్రేమ చూపిస్తామో, భూమిపై కూడా అంతే ప్రేమ చూపించాలి. భూములు లాక్కోవాలని చూసిన ప్రతీసారి తిరుగుబాట్లు వచ్చాయి. ధరణి చట్టం కొద్దిమంది దొరలకు చుట్టం అయ్యింది. ధరణి దోపిడీ నుండి మొన్న జరిగిన ఎన్నికలతో ప్రజలు విముక్తి పొందారు" అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. ఏడాదిలోనే 60వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. మేం ఉద్యోగాలు ఇస్తుంటే.. కోర్టులో కేసులు వేసి అపాలని చూస్తున్నారు. కోర్టుల్లో పోరాడి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తున్నాం. త్వరలోనే గ్రూప్-3, గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తాం. లైసెన్స్ పొందిన సర్వేయర్లంతా బాధ్యతా యుతంగా వ్యవహరించి, రైతులకు సాయం చేయాలి" అని రేవంత్ అన్నారు.

## మతతత్వవాదులు బ్రిటీషర్ల కంటే ప్రమాదం

- గాంధీ కుటుంబం దేశంలో శాంతి, సామరస్యతను కాపాడుతోంది
- మూడు తరాలుగా దేశం కోసం గాంధీ కుటుంబం పనిచేస్తోంది
- రాజీవ్ స్ఫూర్తితో రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర
- తెలంగాణలో మతసామరస్యం కాపాడుతామని చార్మినార్ ముందు రాహుల్ గాంధీ మాట చెప్పినట్లుగానే కుల గణన చేశాం
- చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ కార్యక్రమంలో సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: గాంధీ కుటుంబం దేశంలో శాంతి, సామరస్యతను కాపాడుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీని హత్య చేసిన మతతత్వవాదులు బ్రిటీషర్ల కంటే ప్రమాదం అని పేర్కొన్నారు. మూడు తరాలుగా దేశం కోసం గాంధీ కుటుంబం పనిచేస్తోందన్నారు. కుట్రలు, కుతంత్రాలు చేసే వారిని తిప్పికొట్టాలన్నారు. బీసీ కులగణన చేసి వందేళ్ల సమస్యకు పరిష్కారం చూపించాం అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ కార్యక్రమానికి సీఎం రేవంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 'రాజీవ్ గాంధీ గురించి ఎంత చెప్పినా తక్కువే. గాంధీ అనే పదం ఈ దేశానికి పర్యాయ పదం. అన్ని మతాల సహజీవనం ఎలా స్ఫూర్తి ఇస్తుందో.. గాంధీ అనే పదం కూడా అదే స్ఫూర్తినిస్తుంది. గాంధీని బ్రిటిష్ వాళ్ళు ఏం చేయలేకపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన కొన్ని రోజుల్లోనే మతతత్వ వాదులు గాంధీని హత్య చేశారు. బ్రిటిషర్ల కంటే మతతత్వ వాదులు ప్రమాదకరం అని గుర్తు పెట్టుకోవాలి. దేశం కోసం మొదటి తరం గాంధీ.. రెండో తరం ఇందిరా గాంధీ.. మూడో తరం రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు ఇచ్చారు. జాకీర్ హుస్సేన్ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారు' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 'రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మతసామరస్యం కాపాడుతాం అని చార్మినార్ ముందు రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. చెప్పినట్టుగానే కుల గణన చేశాం. 8 సీట్లలో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ పోయింది. ఆ 8 సీట్లలో బీజేపీ గెలిచింది. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లు.. పార్లమెంట్కి వచ్చే సరికి ఇటు పోయాయి. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కూడా కుట్ర జరుగుతుంది' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ గాంధీ సద్భావన అవార్డును సీఎం ప్రధానం చేశారు.

అభివృద్ధి, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యంలో

## యాదవులకు సముచిత స్థానం

- హైదరాబాద్ అభివృద్ధికి యాదవుల సహకారం కావాలి
- సీఎం రేవంత్‌రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: అభివృద్ధి, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యంలో యాదవులకు సముచిత స్థానం కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో సదర్ ఉత్సవాన్ని సీఎం ప్రారంభించారు. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం.. సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించలేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ యాదవులకు రాజకీయ అవకాశాలు కల్పించిందని సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వంలో యాదవులది అత్యంత కీలకమైన పాత్ర అన్నారు. వారికి మరిన్ని అవకాశాల కోసం పార్టీ పెద్దల దృష్టికి తెస్తామని వివరించారు. హైదరాబాద్ అభివృద్ధికి యాదవుల సహకారం కావాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రెండేళ్ల ప్రజా పాలనలో ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగిపోయాయని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రజల జీవితాల్లో ప్రజా ప్రభుత్వం కొత్త వెలుగులు తీసుకువచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ వెలుగుల పండుగను రాష్ట్రంలోని ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు. దీపాల కాంతులతో ప్రతి ఇంటింటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పర్యావరణానికి హాని కలిగించకుండా చిన్నా పెద్దలందరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని, ప్రమాదాలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ ప్రజలకు లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకంతో

## ప్రభుత్వం దీపావళి కానుక

- ప్రజల కోసం పనిచేయండి - ప్రభుత్వ ఆశయం నెరవేర్చండి
- లైసెన్స్‌డ్ సర్వేయర్లకు మంత్రి పొంగులేటి సూచన



దశాబ్దాల తరబడి తీవ్ర అసంతృప్తితో ఉన్న తెలంగాణ రైతాంగానికి లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం రూపంలో రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకను అందించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం శిల్ప కళావేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లు పంపిణీ చేసిన కార్యక్రమానికి మంత్రి పొంగులేటి అధ్యక్షత వహించి ప్రసంగించారు. గత ప్రభుత్వం ధరణి పేరిట చేసిన తప్పులను తమ ప్రభుత్వం సరిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టిందని దీనిలో భాగంగా 3456 మందికి లైసెన్స్‌లు మంజూరు చేశామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు నిరుద్యోగ యువతను దృష్టిలోపెట్టుకొని రెవెన్యూలో భాగమైన సర్వే వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు ఆలోచించి దరఖాస్తులను ఆహ్వానించా మన్నారు. దీనికి బీసీ. ఈబీసీ. ఎస్సీ ఎస్టీ తదితరాలకు చెందిన పదివేల మంది దరఖాస్తు చేసుకోగా ఏడువేల మందికి శిక్షణ ఇచ్చామని వీరిలో 3456 మంది క్షేత్రస్థాయిలో తర్ఫీదు పొంది ఎంపికయ్యారని వీరికి నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా లైసెన్స్‌లు అందజేస్తున్నామని వివరించారు.

నాడు జీపీవో వ్యవస్థ, భూభారతి, సాదాబైనామాల తదతరాల విషయంలో అలక్ష్యం జరిగినందున సుమారు 9.80 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని తమ ప్రజా ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తోందని అన్నారు. చిన్న అవకతవకలు జరగకుండా, ప్రజలకు వ్యతిరేకంగా పనిచేయకుండా ప్రజా, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి పొంగులేటి సర్వేయర్లను కోరారు. మీరు ఈ లైసెన్స్‌లు పొంది సంతోషించినట్లే ప్రజలను కూడా మీ పనులతో సంతోషించేలా చేయాలని తద్వారా ప్రభుత్వానికి పేరుతేవాలని కోరుతూ లైసెన్స్‌డు సర్వేయర్లతో ప్రతిజ్ఞ చేయించారు.

యువతకు మెరుగైన ఉపాధి అవకాశాల కల్పనకు...

## మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- నక్సల్స్ రహితంగా మారిన జిల్లాలకు మహర్దశ
- మార్చి 31, 2026 నాటికి దేశంలో నక్సలిజం హింసను పూర్తిగా నిర్మూలిస్తాం
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మార్చి 31, 2026 నాటికి దేశంలో నక్సలిజం హింసను పూర్తిగా నిర్మూలించేందుకు మార్గం సుగమం అవుతోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' లో భాగంగా వందలాదిమంది నక్సలైట్లు ముందుకు వచ్చి హింసా మార్గాన్ని వదిలి జనజీవన స్రవంతిలో కలిసిపోవడాన్ని తాను స్వాగతిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఇవాళ హైదరాబాద్ లో కిషన్ రెడ్డి నక్సల్స్ అంశం, ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి గురించి మాట్లాడారు. గత మూడు రోజులలోనే 300 మందికి పైగా నక్సలైట్లు లొంగిపోయారు. పెద్ద ఎత్తున నక్సలైట్లు లొంగిపోవడం, అందులో ఎక్కువమంది తెలుగువారు ఉండటం ప్రత్యేక విషయం. ఇంతకాలం నక్సలిజం కారణంగా అనేక జిల్లాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండగా, నేడు దేశమంతా దీపావళి వేడుకలు జరుపుకుంటున్న సమయంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలు చీకటి నుంచి వెలుగు వైపు అడుగులు వేస్తుండటం చాలా సంతోషించదగ్గ విషయం.' అని కిషన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన చర్యలతో దశాబ్దం క్రితం దేశంలో 125 గా ఉన్న నక్సల్ ప్రభావిత జిల్లాలు.. నేడు 11 కు తగ్గాయి. మిగిలిన ఈ 11 జిల్లాలు కూడా త్వరలోనే నక్సల్ రహిత జిల్లాలుగా మారతాయని ఆశిద్దాం అని కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. 'అంబేద్కర్ గారి రాజ్యాంగంలో హింసకు చోటు లేదు. అహింసా మార్గంలో ప్రజలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసుకోవచ్చు. రక్తపాతం ద్వారా, హింస ద్వారా ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏమీ సాధించలేరనే సందేశం మరోసారి స్పష్టమయ్యింది.' అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

'నక్సలైట్ల కారణంగా ఇంతకాలం ఆ ప్రాంతాలు(నక్సల్స్ ప్రభావిత) రోడ్లు, పాఠశాలలు, ఆసుపత్రుల నిర్మాణానికి కూడా నోచుకోలేదు. కనీస మౌలిక వసతులు లేకుండా ప్రజలు అనేక ఇబ్బందులకు గురయినారు. నేడు నక్సల్ రహితంగా మారిన ఆయా జిల్లాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాల కల్పనకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. అని కేంద్రమంత్రి తేల్చిచెప్పారు.

## ప్రజలకు స్పీకర్ దీపావళి శుభాకాంక్షలు



హైదరాబాద్: చిరు దివ్వెలతో చీకట్లను పారదోలేది దీపావళి. వెలుగులు పంచే దీపావళి ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగును ఇవ్వాలని మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పేదలు, రైతుల జీవితాలలో వెలుగులు నింపడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది. సుఖ సంతోషాలు, సిరి సంపదలు, సౌభాగ్యం, సమృద్ధి ఎల్లప్పుడూ మీ ఇంట వెల్లివిరియాలని కోరుకుంటూ తగు జాగ్రత్తలతో కుటుంబ సభ్యులందరు కలిసి దీపావళిని ఆనందంగా జరుపుకోవాలని స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆకాంక్షించారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ దీపావళి శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అంధకారాన్ని పారద్రోలే మహా పర్వదినమైన దీపావళి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు. ఈ దీపావళి పండుగ ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐక్యత మరియు అభివృద్ధి దీపాల వెలుగుల వలె విరజిల్లాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో సమృద్ధిగా ఉండాలని ఆ అమ్మవారిని ప్రార్థిస్తున్నా.

## అంతా ఇంతే!




## దీపావళి శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దీపావళి సందర్భంగా తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చీకట్లపై వెలుగు సాధించిన దీపావళి పండుగ మనలో ఆశ, ఐకమత్యం, సానుకూలతను నింపుతుంది. ప్రతి ఇంటా వెలుగులు నిండాలని, ప్రతి హృదయం సంతోషంతో తళుకులాడాలని కోరుకుంటున్నాను అని మంత్రి సీతక్క అన్నారు.

# ఇదేనా ప్రజా పాలన..?

- బీసీ నేతల అర్ధరాత్రి అరెస్టు ఎందుకు..
- ఉద్యమంలో పాల్గొన్న బీసీ నేతలు తీవ్రవాదులా..రౌడీషీటర్లా..?
- బీసీ నేతల అక్రమ అరెస్టు అప్రజాస్వామికం
- చెదురు ముదురు ఘటనలపై ఎందుకింత కక్ష
- ఉద్యమాన్ని నిలువరించేందుకు ప్రయత్నించటం సిగ్గు చేటు
- ప్రభుత్వం బేషరతుగా ఉద్యమకారులపై పెట్టిన అక్రమకేసులు ఎత్తివేయాలి
- బీసీ జాక్ ఛైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షపాతి అని ప్రకటిస్తూ..బీసీ నేతలను అరెస్టు దేనికి సంకేతమని తెలంగాణ బీసీ జేఏసీ ఛైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. స్థానిక సంస్థలలో బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని న్యాయంకోసం బిసిజాక్ ఈ నెల 18వతేదీన రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో అన్ని రాజకీయపార్టీలు సంపూర్ణ మద్దతుతో బిసి రాష్ట్ర బంద్ సందర్భంగా స్వల్ప, చెదురుమదురు సంఘటనలకు భాద్యులను చేస్తూ బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్, జాక్ కో-ఆర్డినేటర్ గుజ్జ క్రిష్ణ, బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లంపల్లి రాంకోటి ముదిరాజ్, బీసీ విద్యార్థి రాష్ట్రం కన్వీనర్ పల్లగొర్ల మోడీ రాందేవ్. బిసి యవజన సంఘం కన్వీనర్ టీ రాజ్ కుమార్. నిఖిల్, సాయిబాబా పై అక్రమకేసులు పెట్టి అర్థరాత్రి) అక్రమ అరెస్టు చేయటం అప్రజా స్వామికమని తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. స్వల్ప సంఘటనను అడ్డంపెట్టుకొని అర్థరాత్రి నేరస్తులను, కిరాయి రౌడీలను, రౌడీషీటర్లను అరెస్టు చేయని పోలీసులు.. కుట్రపూరితంగా బిసిల అరెస్టులు ఉద్యమాన్ని నిలువరించేందుకు ప్రయత్నించటం సిగ్గుచేటని ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసనలు తెలపటం భారత రాజ్యాంగం పౌరులకి ఇచ్చిన ప్రాధమిక హక్కునని నిరసనలు తెలియ జేసేటప్పుడు ఉద్దేశపూర్వకంగా -బిసి ఉద్యమకారులను ఒక పెట్రోల్బంక్ యాజమాన్యం రెచ్చగొట్టే విధంగా వ్యవహరించారని, అక్కడ జరిగిన స్వల్ప ఘటనపై బిసి ఉద్యమకారులనిపై అక్రమకేసులు పోలీసులు నమోదు చేయటం సరైన చర్యకాదని ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ కూడ ఈచిన్న సంఘటన తప్ప ఎక్కడ బిసి ఆందోళన కారులు, నాయకులు ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతి యుతంగా బిసిలు రాష్ట్ర బంద్ నిర్వహించారని, పోలీసులుకూడా బంద్ నిర్వహణ లో రాష్ట్రంలో అన్ని జిల్లాలో ప్రజాస్వామ్య బద్ధంగా, చట్ట బద్దంగా వ్యవహరించారని ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు. కాచిగూడ పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులు దుర్మార్గమని. 8 మంది బిసి నేతలను అరు సి నేతలను అరరాత్రి పూట అక్రమ అరెస్ట్ లు చేయటం బిసి ఉద్యమాన్ని అణచివేయాలనే ప్రమ తగ్గిస్తే 1 తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసివస్తుందని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. 9 మంది బిసినే తలను అరెస్ట్ చేయటాన్ని అన్నిరాజ కీయ పార్టీలు ఖండిస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా బిసి ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు లని ఆర్. కృష్ణయ్య డిమాండు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి జోక్యం తీసుకుని అక్రమ కేసులను ఎత్తివేసేలా.. ఉన్నతాధికారులకు తగు ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ హయాంలో

## పారిశ్రామికవేత్తలకు గొడుగులు

- కాంగ్రెస్ పాలనలో పారిశ్రామివేత్తలకు తుపాకులు
- సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు చెరువులో
- పట్నం మహేందర్‌రెడ్డి గెస్ట్‌హౌస్ చెరువులోనే..
- మంత్రులు పొంగులేటి, వివేక్ ఇళ్లు చెరువులోనే ఉన్నా టచ్ చేయరు
- కేవీపీ రామచంద్రరావు ఇంటి జోలికి కూడా వెళ్లరు
- పెద్దల ఇళ్ల చిరునామాలు హైడ్రాకు తెలియదు
- పేదల ఇళ్లు రాత్రికి రాత్రే కూల్చివేత..ఇదీ రేవంత్ సర్కార్ లెక్క
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఆక్రమణల పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఇప్పటివరకు ఒక్క పెద్ద వ్యక్తి ఇల్లు అయినా కూలగొట్టారా అని నిలదీశారు. మూసీకి అడ్డంగా కడుతున్నవారిని ఎవరూ పట్టించుకోవట్లేదని వ్యాఖ్యానించారు. ఆదివారం రాజేంద్ర నగర్, జూబ్లీహిల్స్ నేతలు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "బడా నేతల ఇళ్లు కూల్చడానికి హైడ్రాకు దారి దొరకట్లేదు. పేదల వద్ద నివాస పత్రాలు ఉన్నా రాత్రికి రాత్రే కూలుస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు చెరువులో ఉంది. ఆ ఇంటి జోలికి మాత్రం వెళ్లరు. పట్నం మహేందర్‌రెడ్డి గెస్ట్‌హౌస్ చెరువులో ఉన్నా పట్టించుకోరు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ ఇళ్లు చెరువులోనే ఉన్నా టచ్ చేయరు. కేవీపీ రామచంద్రరావు ఇంటి జోలికి కూడా వెళ్లరు. పెద్దల ఇళ్ల చిరునామాలు హైడ్రాకు తెలియదు. పేదల ఇళ్లు కూలిస్తే అడిగేవారు లేరని భావిస్తున్నారు. పెద్దల వద్ద డబ్బులు గుంజి బెదిరింపులకు దిగుతున్నారు. స్థిరాస్తి వ్యాపారం కుప్పకూలడానికి ప్రభుత్వ విధానాలే కారణం. అధికారంలోకి రాగానే సీఎం మొదట దెబ్బకొట్టింది రాజేంద్రనగర్ నియోజకవర్గాన్నే. 2023 కేబినెట్ భేటీలో 400 కిలోమీటర్ల మెట్రో మంజూరు చేశాం. ఎయిర్‌పోర్టు మెట్రోకు టెండర్లు పూర్తి చేస్తే రేవంత్‌రెడ్డి వచ్చాక రద్దు చేశారు. నాకు భూములు ఉన్నాయనే అనుమానంతో ఇలా చేశారు. రాజేంద్రనగర్‌లో భూములున్నాయని సబితా ఇంద్రారెడ్డిపై ఆరోపణలు చేశారు. భూములు చూపితే రాసిస్తానని సబితా ఇంద్రారెడ్డి చెబుతున్నారు. రేవంత్‌రెడ్డికి బంపర్ ఆఫర్ ఇస్తున్నా.. భూములు ఎక్కడున్నాయో చూపాలి. కంపెనీలు, భవనాలు నావే అని చెబుతూ రెండేళ్లుగా జల్లెడ పడుతున్నారు. గత దీపావళికి మంత్రి బాంబులేటి.. బాంబులు పేలతాయన్నారు. మళ్లీ దీపావళి వచ్చింది. బీఆర్ఎస్ హయాంలో పారిశ్రామికవేత్తలకు గొడుగులు పట్టి తీసుకెళ్లాం. కాంగ్రెస్ పాలనలో పారిశ్రామివేత్తలకు తుపాకులు పెడుతున్నారు. ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా దందాలు చేస్తోంది."

# రైతు నేస్తంలో మంత్రి తుమ్మల

ఇప్పటికే వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టిన వ్యవసాయశాఖ

వరంగల్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేంద్ర రాష్ట్ర వాటాలతో అమలు అయ్యే పథకాలన్నింటినీ ఒక్కొక్కటిగా పునరుద్ధరిస్తూ, గరిష్ట స్థాయిలో రైతుల ప్రయోజనం చేకూరేలా వ్యవసాయ మరియు ఉద్యాన శాఖలు చర్యలు చేపట్టాయని గౌరవ వ్యవసాయశాఖ మంత్రి తెలియజేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా విడుదల చేయకపోవడంతో రాష్ట్ర రైతాంగం గత పదేళ్లలో దాదాపు 3000 కోట్ల మేర నష్టపోయిందని, కేంద్ర ప్రభుత్వాలు కూడా రాష్ట్రానికి కేటాయించిన అట్టి నిధులను తిరిగి అవే రాష్ట్రాలకు తరువాత కేటాయిస్తే కనీసం రాష్ట్రాల ప్రాథమిక హక్కులను, అట్టి రాష్ట్ర రైతులు ప్రయోజనాలను కాపాడే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించినట్లు ఉండేదని, కానీ అలా చేయకపోవడంతో అప్పటి ప్రభుత్వ రాజకీయ దురుద్దేశాలకు రైతులు నష్టపోయాయరని గుర్తుచేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాత్రం కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులను పూర్తి స్థాయిలో వాడుకోవాలని, దానికి తగ్గ రాష్ట్రవాటా నిధులు విడుదల చేసి మన రాష్ట్ర రైతులకు ఆర్థికాభివృద్ధికి పాటుపడాలని కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి తుమ్మల తెలిపారు.

రైతుల ప్రయోజనాలే ప్రజా ప్రభుత్వానికి పరమావధి అని తెలిపారు. దానికి తగ్గట్లు ఆర్థిక వెసులుబాటు రాగానే ఒక్కొక్క పథకాన్ని పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో వరితో పాటు పప్పుదినుసులు, నూనె గింజల సాగును కూడా పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ పథకంలో భాగంగా ఈ యాసంగిలో 2.68 కోట్ల సబ్సిడీతో 19,397 ఎకరాలకు సరిపడా 5825 క్వింటాళ్ల శనగ విత్తనాలు 14 జిల్లాలలో పంపిణీకి వ్యవసాయశాఖ ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు. గతవారం పంపిణీ చేసిన వేరుశనగతో పాటు కొద్ది పరిమాణంలో పొద్దుతిరుగుడు (83.78 క్వింటాళ్ల -1 ) హైబ్రిడ్ విత్తనాలను 74 క్వింటాల్ల కుసుమ విత్తనాలకు 45.41 లక్షల మొత్తాన్ని వినియోగించి సరఫరా చేయుటకు నిశ్చయించడమైనదని మంత్రి తెలిపారు. 2025-26 లో 48.54 కోట్లతో జాతీయ ఆహార భద్రత పథకాన్ని అమలు చేస్తున్నామని, విత్తనాలతో పాటు ప్రదర్శన క్షేత్రాలు, విత్తనోత్పత్తి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు గౌరవ మంత్రి తెలియజేశారు.


మిత్రులకు, శ్రేయోభిలాషులకు
ప్రజా ప్రతినిధులకు, నాయకులకు,
అధికారులకు
దీపావళి
శుభాకాంక్షలు
సూర్య
నేటి దినపత్రిక సూర్యకు
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వై.సునీల్ రావు మాజీ మేయర్ & బి.జె.పి. నాయకులు


సూర్య దినపత్రిక 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Happy Diwali
సూర్య
సూర్య దినపత్రిక 19వ వార్షికోత్సవం
మరియు దీపావళి పండుగ సందర్భంగా
ప్రజలకు, పత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు, పాఠకులకు మరియు
అన్ని వర్గాల ప్రజలకు శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి హార్దిక శుభాకాంక్షలు
బాలగౌని వెంకటేష్ గౌడ్
టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి


సూర్య దినపత్రిక 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పోచారం మున్సిపాలిటీ ప్రజలకు,
ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
పాత్రికేయులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దీపావళి మరియు సూర్య దిన పత్రికకు
19వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కీ॥శే॥ పత్తెపు రాజు
గాంధీనగర్ రియల్ ఎస్టేట్స్
ప్లాట్లు, భూములు, ఇండ్లు అమ్మబడును మరియు కొనబడును
పత్తెపు రంజిత్ కుమార్
సెల్: 9912206868
ఆఫీసు: గాంధీనగర్ కమాన్ దగ్గర, యంనంపేట్, పోచారం మున్సిపాలిటీ, మేడ్చల్ జిల్లా


దీపావళి
శుభాకాంక్షలు
శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్


దీపావళి శుభాకాంక్షలు
GAYATHRI
JUNIOR COLLEGE
Right Choice for Bright Students...
State Top Marks in IPE 2025 Results
K. ANU SRI 464/470
SANA MEHVEEN 436/440
COURSES
MPC+
BiPC+
CEC+ MEC
Day & Residential
A. Srinivas
For More Information Contact: 9949437115, 8978370273
Christian Colony, PEDDAPALLI- 505172


మిత్రులకు, శ్రేయోభిలాషులకు,ప్రజా ప్రతినిధులకు,
నాయకులకు, అధికారులకు
నీలం చంద్రశేఖర్


దీపావళి శుభాకాంక్షలు
దీపావళి శుభాకాంక్షలు
SRA
ELEVATORS
Vasu Jeripothula
Managing Director
MBA-Marketing
Mob : 9391689595
Vasu.jeripothula@gmail.com
8801861592, 9491929290


లింగంపేట్ ప్రజలకు,బీజేపీ
పార్టీ శ్రేణులకు,
అధికారులకు,నా
శ్రేయోభిలాషులకు,మిత్రులకు,
దీపావళి
శుభాకాంక్షలు
బొల్లారం క్రాంతి కుమార్
బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు
లింగంపేట్ మండలం, జిల్లాకామారెడ్డి


దీపావళి పర్వదిన శుభాకాంక్షలు
మేడ్చల్ మున్సిపాలిటీ
ప్రజలకు, నాయకులకు,
కార్యకర్తలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
దీపావళి
శుభాకాంక్షలు
ఎమ్.రవీందర్ రెడ్డి
రాయిలాపూర్,
మేడ్చల్ మున్సిపాలిటీ


తోటకూర వజ్రేష్ యాదవ్ గారికి
హృదయపూర్వక
జన్మదిన
శుభాకాంక్షలు
శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు
టీపీసీసీ ఉపాధ్యక్షులు
మేడ్చల్ నియోజకవర్గం
తుంకి వెంకటేష్


రామిడి స్వప్న విజయ్ రెడ్డి


కోరల్
హాస్పిటల్
మహిళలు & పిల్లల కోసం
యూనివర్సల్ హాస్పిటల్ యొక్క ఒక యూనిట్
మీ కుటుంబ
ఆరోగ్యం
మా ప్రథమ
కర్తవ్యం
24/7
Emergency
Services
స్త్రీలు మరియు పిల్లలకు సంపూర్ణ,
నమ్మకమైన & నాణ్యమైన వైద్య సేవలు
స్త్రీల వైద్య సేవలు
సాధారణ & హై రిస్క్ గర్భధారణ
నొప్పి లేకుండా డెలివరీ
ఫెర్టిలిటి & గైనకాలజీ సేవలు
ల్యాపరాస్కోపిక్ & మినిమమ్ ఇన్వేసివ్ సర్జరీ
పిల్లల వైద్య సేవలు
శిశువుల & బాలల ప్రత్యేక వైద్యం
NICU & PICU సదుపాయం
పీడియాట్రిక్ సర్జరీ & యూరాలజీ
వ్యాక్సినేషన్ & వెల్-చైల్డ్ క్లినిక్
ఎందుకు కోరల్ హాస్పిటల్?
అనుభవజ్ఞులైన వైద్య బృందం
24 గంటల ఎమర్జెన్సీ & ఫార్మసీ
అధునాతన ఆపరేషన్ థియేటర్స్
సరసమైన ధరలు, ఇన్సూరెన్స్ సపోర్ట్
ప్రేమతో, శ్రద్ధతో సేవ
Naresh
Marketing executive
Cell: 8106730033
90004 30069
040-45442146
www.koralhospitals.in
info@koralhospitals.in
ECIL, Secunderabad
/opposite Sub Registrar offic


7989708962
సహస్ర హోమియో క్లినిక్
SAHASRA HOMOEO CLINIC
డా. సిహెచ్. శివప్రసాద్
(BHMS) Homoeo Physician
Telangana State Homeopathic Doctors
Association State president
Timings :
10 a.m. to 7 p.m.
సహస్ర ఫౌండేషన్ చైర్మెన్
Jio Complex Konduru Road, Near Gandhi Park
Choutuppal, Dist. Yadadri Bhongiri.


దీపావళి పర్వదిన శుభాకాంక్షలు
కసరబోయిన కనకరాజు
బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ
యూత్ లీడర్,తుర్కపల్లి మండలం,
ములకలపల్లి గ్రామం,
యాదాద్రి భువనగిరి జిల్లా
ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు
దీపావళి, శుభాకాంక్షలు
మరియు 'సూర్య' దినపత్రికకు
19వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు


సూర్య దిన పత్రికకు 18వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
THATTI BELLAM RUCHI COFFEE
రుచి
తాటిబెల్లం కాఫీ
TEA & COFFEE
MILKSHAKES
భూదాన్ పోచంపల్లి
ప్రొ: వంగూరి క్రాంతి కుమార్
9848632101
పోచంపల్లి మండల & పట్టణ ప్రజలకు
దీపావళి శుభాకాంక్షలు
ప్రొ: చేరాల కిరణ్ కుమార్
6303259588

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం



సోమవారం 20 అక్టోబర్ 2025

suryaeditpage@gmail.com

## నేనొక అపురూపమైన దృశ్యాన్ని చూశాను..!



ఎన్నో ఎన్నో ఏళ్లుగా గడ్డకట్టిన బాధ,
కొన్ని కొన్ని నులివెచ్చని పలుకులకి కరిగి
ఒకరి కంటిలోని కన్నీరు నదిలా ప్రవహించి
మరొకరి కన్నుల్లో ఆనంద భాష్పమవడం
చూసాను..!
ద్వేషం,పగ,కోపంభస్మీపటలమైపోయి
సానుభూతి స్నేహహస్తమై చిగురించి
విశాలంగా చాచిన బాహువుల పిలుపుకి
కౌగిలిలో ఒదిగిన భావతప్త
ఆత్మీయతనువీక్షించాను..!
గుండెగాయాలకు చందన శీతల లేపనంపూసి
జతకలిపినవారధి ఇరువురిని ఒకటిగా
నిలబెడితే
కాలం సృష్టించిన ఎడబాటును అధిగమించి
ఈ బంధం విస్తృత ప్రవాహమవడం
అనుభవించాను..!
చాన్నాళ్లుగా ఎదలో దాచుకున్న ప్రేమలు,
మాటల గాలి వాటానికి మబ్బులా మారి,
చల్లని హృదయ క్షేత్ర కొండలను ఢీకొని
భావోద్వేగమైన వర్షంలో నేనూ తడిసి
ముద్దయ్యాను..!మనసుల మధ్య దూరం
తొలగి కలిసిపోవటంతో
తేట మనుషుల అపూర్వ కలయికను
దర్శించాను..
సుందరమైనమానవ సంబంధాల సందేశాన్ని
గైకొని
అమృత జీవన తత్త్వానికి సాక్షిగా నిలిచాను..!
నేనొక అపురూపమైన దృశ్యాన్ని చూశాను..!!

**(14 సంవత్సరాల ఎడబాటును బాపి ఒక్కటైన ఇద్దరు మహిళల అపూర్వ కలయికకు స్పందిస్తూ..)**

**డా. వాసాల వరప్రసాద్,**
**9490189847**

## దీపావళి దీపావళి



దివ్య దీపావళి భవ్య దీపావళి
వెలుగులు తెచ్చు దీపావళి
జీలుగులు తెచ్చు దీపావళి
బతుకుల్లో కాంతి నింపు దీపావళి
పేదల ఆకలి తీర్చు దీపావళి
నింగిలోని నక్షిత్రాలను నెలకు డించిన
దీపావళి
కాంతులు పంచిన దీపావళి
సత్యభామ చనుబాలు దీపావళి
కృష్ణుడు దౌత్యం దీపావళి
మంచిదైన దీపావళి చెడుకాని దీపావళి
అమ్మ దీపావళి అమ్మ కన్నులోన్ని కాంతి
దీపావళి
చంటి పాప అల్లరి దీపావళి
పడతి చంకలో పిల్ల దీపావళి
తాత బోసినోటి నవ్వుపువ్వు దీపావళి
జీవిత రంగుల వలయం దీపావళి
ప్రకృతి తల్లీ మయాజాలందీపావళి
అమావాస్య కన్య అందం దీపావళి
అసుర సంహార ఆయుధం దీపావళి
స్త్రీ నడుమున దోపు పైట కొంగు దీపావళి
తరతరాల స్త్రీ నెత్తురులో పటుత్వం దీపావళి
రమ్య రవళి దీపావళి కమ్మని కవిత దీపావళి
ఆకాశంలో సగం దీపావళి అవకాశంలోసగం
దీపావళి
అతివల అందం దీపావళి సబలలచాతుర్యం
దీపావళి

**రాళ్లబండి సంగం నాయుడు, 490935268**

## నాయనమ్మ గుర్తులు

మా తాత గోడకు బొమ్మైన తర్వాత
నాయనమ్మ ఒంటిమామిడి చెట్టయింది
రోజూ కన్నీటి బొట్లలో తడిసిపోతూ
నిశ్శబ్దపు నీడలోకి జారిపోయేది
కడుపులో కాసిన కాయల కోసం అలుపు
లేకుండా
ఆరాట పడి ఎత్తు నిచ్చెనలు ఎక్కిస్తే చివరకు
కాయలకు తీగ బరువైంది
గుప్పెడు గంజి నీళ్ల కోసం తిప్పలు పడుతూ
నెలకోసారి నెలవంకలా గడపలో అడ్డుపెట్టేది
వస్తూ వస్తూ మూటెడు వ్యధలు , కథలు
మోసుకొస్తూ మా ఎదలపై ఆరబోసేది
ఆమె అక్షరాలను మింగకున్నా అందమ్మైన
అభినయంతో గతకాలపు ముచ్చట్లను
ముందరేసి మా గుండెలను నిలువునా
పిండేసేది
వెలుగులు చీకట్లను మింగక ముందే ఆకిల్ని
నింగిలోని సుక్కల తోని నిండుగా నింపేది
నడిమిట్ల అచ్చిన నడమంత్రపు పేస్ట్ లకు
పాతరేసి బొగ్గుతోనే పళ్ళను మెరిపించేది
శాయకోసం తన కండ్లను ఆగ్నేయ అర్రకు
ఆత్రంగా ఏలాడ దీసేది
కాసిన్ని ఉడుకు నీళ్లు గొంతులో పడ్డాక
నాలుగు బుక్కల చుట్టను తృప్తిగా తాగేసి
కాసేపు కంటి రెప్పలను అలా వాల్చేది
కారం వేసినా , కమ్మని కూర పెట్టినా ,
ఏనాడు కిమ్మనకుండా కడుపులో పడేసి తన
పరివారపు పరువును గుండెలో దాచేది
తొంబై ఏండ్లు అచ్చిన తలపై తెల్ల ఏంట్రుకలు
ఊసు లేదు , దవడ పండ్లు ఊగిన జాడలేదు
సుస్తి జేత్తే పడిగడుపున పసుపు ముద్ద
గోరువెచ్చని నీళ్లు నాలుగు పూటలు దట్టించి
నయం జేసుకోనే మా నాయనమ్మ మంచల
సత్యనారాయణకు మంచి గురువు
కొండ మీదున్న తాతకు తక్లఫ్ అయితాందని
నాకు శెప్పకుండానే ఎల్లి పోయింది
ఇప్పుడు నాయనమ్మ లేదు కానీ ఆమె
గుర్తులు నన్ను వెంటాడుతూనే ఉన్నాయి
ఆమె లేదు కానీ ఆమె మాటల లోతులు
నాకు జీవితపు మార్గాలవుతున్నాయి
ఆమె ఒక నడుస్తున్న నిఘంటువు
ఆమే మా వంశపు వారసత్వపు వారధి

**తాటిపాముల రమేశ్ ( తార )**
**7981566031**

# శ్రీకృష్ణుడి వేణునాద పరవశత్వం



## శ్రీ మహాభాగవత కథ-57



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణ, దమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

కాళీయుడు రమణక ద్వీపానికి వెళ్లడానికి సమ్మతించి, ప్రయాణమై వెళ్లిపోయిన తరువాత, పరమ సంతోషాన్ని పొందిన వ్రేపల్లె వాసులు, అప్పటికే చీకటి పడ్డందున, ఆ రాత్రికి యమునా తీరంలోనే వుండిపోయారు. ఇంతలో ఆ అడవిలో అర్ధరాత్రి సమయంలో భయంకరమైన దావాగ్ని చెలరేగి అందరినీ చుట్టు ముట్టగా, కాపాడమని అంతా కృష్ణుడిని వేడుకున్నారు. మహాశక్తి సంపన్నుడైన కృష్ణుడు ఆ కార్చిచ్చును అమృతంలా తాగేశాడు. అనంతరం, అంతా కలిసి గోవులను తోలుకుని ఇండ్లకు పోయారు.

ఇంతలో వేసవి కాలం వచ్చింది. ఎండ వేడి అధికమవుతుంటే వెచ్చటి పడమటి గాలి విసరసాగింది. గ్రీష్మఋతువు వచ్చిఅడవులలో వ్యాపించింది. అయితే వేస వికాల లక్షణాలు బలరామకృష్ణులున్న బృందావనంలో ఏమాత్రం లేవు. అక్కడ, ఎక్కడ చూసినా కోకిలల కూతలు, చిలుకల పలుకులు, నెమళ్ల కేకలు, తుమ్మెదల ఝుంకార ధ్వనులు వీనులకు విందును చేశాయి. ఇలా వసంత ఋతు లక్షణాలు కల బృందావనానికి బలరామకృష్ణులు గోపకులతో కూడి పశువులను తోలుకుని పోయారు. మిక్కిలి ఉత్సాహంగా నానా రకాల ఆటలు ఆడుకున్నారు.

ఇంతలో ప్రలంబాసురుడు అనే రాక్షసుడు గొల్ల వేషంతో వచ్చి, వీరిలో చేరి, రామకృష్ణులను చంపాలనుకున్నాడు. ఇది గ్రహించిన శ్రీకృష్ణుడు ఏమీ తెలియనివాడిలా నటించాడు. వాడిని దగ్గరకు రమ్మని పిలిచాడు. వాడితో స్నేహం చేశాడు. తోటి గోపబాలకులను పిలిచి, అందరం రెండు పక్షాలుగా ఏర్పడి, రాళ్లను గురి చేసి బంతులతో ఆడుకుందామని, ఎవరు గెలుస్తారో చూద్దామని అన్నాడు. కృష్ణుడు, బలరాముడు చెరొక పక్షం నాయకులుగా నిలబడ్డారు. ఆట మధ్యలో బలరాముడికి ప్రలంబాసురుడి గురించి తెలియచేశాడు కృష్ణుడు. ఆటలోని జయాపజయాలను బట్టి, ఆట నిబంధనలకు అనుగుణంగా,ప్రలంబాసురుడి మీద బలరాముడు ఎక్కాడు.

ఆట నిబంధనల ప్రకారం ఆగాల్సిన గుర్తు దగ్గర ఆగకుండా, బలరాముడిని దింపకుండా, వడివడిగా ఆ ప్రదేశాన్ని దాటి వెళ్లిపోయాడు ప్రలంబాసురుడు. బరువుగా వున్న బలరాముడిని మోయలేకపోయాడు. మనుష్యాకృతిని వదిలి రాక్షసాకారం ధరించాడు. బలరాముడు ఆలస్యం చేయకుండా, తనను ఎత్తుకుని పోతున్న ప్రలంబాసురుడిని తన పిడికిలితో వాడి తల పగిలేట్లు పొడిచాడు. వాడి తల పగిలి పర్వతంలా కూలిపోయి, చచ్చిపోయాడు.

ఆ తరువాత, గోప బాలకులు ఆడుకుంటూ వుండగా, ఆవులు మేతకోసం దూరంగా పోయాయి. అక్కడ కార్చిచ్చు చెలరేగింది. ఆవుల అంబా అన్న అరుపులు విని, గోపాలకులు పోయి, వాటిని వెనక్కు తోలుకొచ్చారు. కార్చిచ్చు వేగంగా, వేడిగా పాకడంతో గొల్లలంతా భీతితో కృష్ణుడి చెంతకు చేరారు. రక్షించమని వేడుకున్నారు. వాళ్లందరిని కళ్లు మూసుకోమని చెప్పి కృష్ణుడు ఆ దావాగ్నిని నోటితో మింగేశాడు. ఆ తరువాత కాసేపు అక్కడున్న మర్రిచెట్టు కింద కూర్చుని, శ్రీకృష్ణుడు బలరాముడితో కలిసి గోశాలలో ప్రవేశించాడు.

ఇలా కొంతకాలం గడిచే సరికి వర్షాకాలం వచ్చింది. పడమటి దిక్కున ఇంద్ర ధనుస్సు కనబడింది. మెండైన వానలతో అలరారింది. పైరులన్నీ నవనవలాడుతూ చూడడానికి అందంగా కనిపించాయి. ధాన్య సంపాదన పెరిగింది. ఆ వానాకాలంలో శ్రీకృష్ణుడు బలరాముడితో కూడి, అడవిలో ఆవులను మేపుతూ, తోటి బాలకులతో కలిసి సంతోషంగా చల్ది అన్నాన్ని భుజించాడు. కృష్ణుడు వర్షాకాల లక్ష్మిని ఆరాధించాడు. అలా శ్రీకృష్ణుడు తన విహారాలతో వర్షాకాలాన్ని గడిపాడు.

అంతలోనే శరదృతువు వచ్చింది. అడవులన్నీ ఆకులు, పూలు, కాయలతో గుబురుగా వున్నాయి. నదుల ప్రవాహ ఉధృతి తగ్గిపోయింది. ఆకాశంలో నక్షత్రాలు ప్రకాశించాయి. వరి మొదలైన ధాన్యాలు బాగా పండి నేలకు అతికేలా బరువైన కంకులను కలిగున్నాయి. ప్రకాశిస్తున్న శరత్కాలంలో శ్రీకృష్ణుడు గొల్లవారితో కూడి బృందావనంలో పశువులను మేపసాగాడు. పిల్లనగ్రోవిని ధరించి పరవశత్వం కలిగే విధంగా ఆలపించేవాడు. మన్మథ వికారాన్ని పుట్టించే ఆయన వేణుగానానికి గొల్ల పడుచులంతా అనురాగం అతిశయించగా ఓర్వ కోల్పోయారు. గుంపులు, గుంపులుగా చేరి శ్రీకృష్ణుడి గురించి ముచ్చట్లు ఆడుకున్నారు. తన్మయత్వంలో మునిగిపోయారు.

అలా మాట్లాడుకుంటూ, కృష్ణుడికి ఎదురుగా బృందావనానికి పోయారు. శ్రీకృష్ణుడిని పరవశంతో మనస్సులోనే ఆలింగనం చేసుకోసాగారు. పూర్వజన్మలో యమునా నదీతీరంలో వెదురు చెట్టుగా పుట్టినట్లయితే ఈ జన్మలో కృష్ణుడి అధరామృత పానం లభించేది కదా! అని అనుకున్నారు మనస్సులో. అమృతం లాగా వున్న ఇంపైన వేణునాదం విన్న ఆవు దూడలు తల్లుల నుండి పాలు తాగడం మానేసి నిశ్చేష్టులై చూస్తున్నాయి కదా! అనుకున్నారు గొల్ల పడుచులు. అలాగే ఆవులన్నీ మోరలు పైకెత్తి నెమరు వెయ్యడం మానేశాయి కదా! అనీ, పక్షులు కూడా వేణునాదాన్ని ఆస్వాదిస్తున్నాయి కదా! అనీ, అనుకున్నారు.

వాస్తవానికి శ్రీకృష్ణుడి వేణుగానాన్ని నదులన్నీ వింటున్నాయనీ, అందువల్ల అవి పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తున్నాయనీబీ మేఘాలు చలించి పోతున్నాయనీబీ బోయపడుచులు పరమానందంగా క్రీడిస్తున్నారానీబీ కొండలన్నీ కరిగి జలాలయ్యాయనీబీ చెట్లన్నీ చిగిర్చాయనీబీ భూమ్మీద చరించే మనుష్యులు, ఆకాశంలో సంచరించే దేవతలు, పక్షులు మొదలైన ప్రాణులు దేహస్మృతిని కోల్పోతున్నారనీ గోపికలు ఒకరితో ఒకరు చెప్పుకున్నారు. (అలా ఆ వేణునాదానికి చెట్లు చిగురిస్తున్నాయనీ, ప్రాణులు చలిస్తున్నాయనీ, అన్నింటిలోను స్పందన వున్నదని అర్థం)

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

## పుస్తకాల తోటలో (61)

**డా: అమ్మిన @ 77298 83223**




బడిలో ఎప్పుడూ పాఠాలంటే పిల్లలకు అంత ఆసక్తి లేకపోవచ్చు! అవే పాఠాలను కాస్త కథలు ఆటపాటలు కలిపి చెబితే అదో ఆనందం, అందుకే ఈ ఆధునిక విధానం అవలంబిస్తూ పిల్లల్లోని ఆలోచనలకు అవకాశం కల్పిస్తూ వారిని రచయితలుగా తీర్చిదిద్దుతున్న అధ్యాపకులు ఎందరో నేటి తెలుగు బాలసాహితీ వికాసానికి కృషి చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు, అందులో భాగంగానే భద్రాద్రి జిల్లా దమ్మపేట మండలం నాగుపల్లి జడ్పీహెచ్ విద్యార్థుల్లోని సృజనాత్మకతలను వెలికితీస్తూ చక్కని కథలు రాయించారు ఆ స్కూల్ తెలుగు మేడం సునంద గారు,

ఆ పాఠశాలకు చెందిన 6, 7, 9, తరగతులు చదివే 20 మంది విద్యార్థులు వ్రాసిన మేలైన కథలను ఏర్చి కూర్చి "నాగుపల్లి కథా దివ్వెలు" అనే పేరుతో అందమైన పుస్తకం ప్రచురించారు,

ఇందులోని బుల్లి బుల్లి కథలన్నీ భలే భలే చదివిస్తూ ఆలోచింపజేస్తాయి దివ్య అనే అమ్మాయి తన చవితి తల్లి దుష్ట ఆలోచనతో ఎలాంటి ఇబ్బందిని ఎదుర్కొంది చివరికి తనదైన లౌక్యం ధైర్యంతో తండ్రి మనసు మార్చి తాను అనుకున్న లక్ష్య సాధన వైపు అడుగులు వేసిన తీరు చెబుతూ బాలికలకు ధైర్యాన్ని స్ఫూర్తిని పంచే కథ "దివ్య విజయం" మొదలు అతిగా తినడం వల్ల కలిగే అనర్థాల గురించి చెణుకు వంటి హాస్యం పూసి చెప్పిన "తిండిబోతు కుందేలు" కథ వరకు గల ఈ 20 కథలు మస్తుగా చదివిస్తాయి,

జీవ కారుణ్యం చాటుతూ తోడుగా చేసే జీవనంలోని హాయిని చాటే కథ "ఒంటరి జీవితం" అనాధ అయిన చంద్రిక కు తన పెంపుడు కుక్కపిల్ల తోడుగా ఉన్న తీరు ఈ కథలో మనం చదవవచ్చును,

అనేక విధాలుగా మానవుల అవసరాలు తీరుస్తున్న చెట్లను నరకడం ఎంత పొరపాటో చెబుతూ రైతు నుంచి పిల్లలు మావిడి మొక్కను రక్షించిన తీరు భలేగా చెప్పబడిన కథ "మామిడి చెట్టు", అలాగే కన్న ప్రేమ గురించి కళ్లకు కట్టినట్టు చెప్పిన కథ "తల్లి ప్రేమ" రంగయ్య మంగయ్య అనే అన్నదమ్ములు ఆస్తికోసం కన్నతల్లిని దూరం చేసుకున్న అనారోగ్యం పాలైన పెద్ద కొడుకును ఆదుకోవడానికి వచ్చిన తల్లిని ఆమె పెద్ద మనసును అన్నదమ్ములు ఇద్దరు అర్థం చేసుకుని చేసిన తప్పుకు పశ్చాత్తాప పడ్డారు ఈ కథలో,

అపార్థాల వల్ల చెడే స్నేహాలు క్షమాగుణంతో ఎప్పటికీ కలిసిమెలిసి ఉండేట్టు చేస్తాయి అనే చక్కని నీతిని పంచిన కథ "అసలు నిజం", పల్లెల్లో ఉండే ఆత్మీయతలు స్నేహభావాలు ధనిక పేద వ్యత్యాసాలు లేని సహృదయతలను చెబుతూ అలాంటి కల్మషం లేని స్నేహాలే నేటి పిల్లలకు అత్యవసరం అనే సందేశం అందించిన మరో మంచి కథ "మంచి స్నేహం" సహోదర ప్రేమలోని నిర్మలత్వంతో పాటు స్వార్థం లేని ఆప్యాయతల గురించి కళ్లకు కట్టిన "అక్క ప్రేమ" కథ,

ధనం ఉన్నప్పుడు ఒక విధంగా లేనప్పుడు మరోరకంగా ఉండటం ఎంత మాత్రం తగదనే నీతిని పంచిన కథ "ఎప్పుడూ ఒకే తీరుగా"

మంచి చదువుల ద్వారానే పేదల బ్రతుకులు బాగుపడతాయనే జీవిత సత్యాన్ని చాటిన "చదువుకుంటే" లో సీత అనే అమ్మాయి కష్టపడి ప్రభుత్వ పాఠశాలలో చదివి అనుకున్న లక్ష్యం ఎలా సాధించిందో తెలియాలి అంటే ఆ కథ విధిగా చదవాలి, భూమిని నమ్ముకుని కష్టపడితే ఏనాడు చెడిపోరు అనే నిజాన్ని చెప్పిన రైతు కథ చదివి రామ్ లక్ష్మణులు ఎలా ప్రయోజకులు అయ్యారు తెలుసుకోవచ్చు,

ఇలా ఇందులోని ప్రతి కథ ఒక వెలుగు దివ్వెగా ఉన్నది నీతుల వెన్నెలలు పంచిన ఈ "కథా దివ్వెలు" అందరూ విధిగా చదవాలి.

నాగుపల్లి కథ దివ్వెలు (కథా సంకలనం) సంపాదకులు: – వి. సునంద, పేజీలు:48, వెల:50/–రూ, ప్రతులకు: బి. ఉపేందర్ రావు సెల్: 94947 73969.

## కవితా సంకలనం మిళిత




తెలుగు సాహితీ వనం సాహితీలోకానికి అందించిన ఎన్నో పుస్తకాలలో మిళిత కవితా సంకలనం ఒకటి. ఈ పుస్తకాన్ని తీసుకురావడానికి తెలుగు సాహితీ వనం వ్యవస్థాపక అధ్యక్షులు శాంతికృష్ణ గారు ఎంత కష్టపడ్డారో పుస్తకం చదివిన వాళ్లకు మాత్రమే అర్థం అవుతుంది, దానితో పాటుగా తెలుగు సాహిత్య మనుగడ కోసం శాంతికృష్ణ గారు చేసే సేవ గురించి, రానున్న భవిష్యత్ తరాల వారికి మార్గదర్శకంగా నిలిచే సాహిత్యాన్ని అందించడం కోసం చేస్తున్న కృషి గురించి, నూతన కవులను ప్రోత్సహించాలన్న సంకల్పాన్ని కూడా మనం అర్థం చేసుకోవచ్చు ఈ పుస్తకాన్ని చదవడం ద్వారా.

ప్రతి నెల నిర్వహించేకవితల పోటీలో విజేతలకు ప్రకటించిన బహుమతులను అందచేయడమే కాకుండా, ఆ కవితలనన్నింటిని ఒక్కచోట చేర్చి ఇలా సంకలనం చేసి ప్రతి ఏడాది తెలుగు సాహితీవనంవార్షికోత్సవం రోజు న ఆవిష్కరిస్తున్నారు.

ఈ "మిళిత" కవితాసంకలనం లో "అరుణ నాయుడు తోట" గారు అందించిన ముందు మాట చదివితేనే పుస్తకంలోని సగం సారాంశం అర్థం అవుతుంది. ఈ పుస్తకం గురించి వారు వివరించిన తీరును గమనిస్తే సాహిత్యం పట్ల వారికున్న అభిలాషను మనం అర్థం చేసుకోవచ్చు, ఎందుకంటే అంత క్షున్నంగా వివరించారు ముందుమాటలో పుస్తకంలోని అంశాలను. అంటే ఎంత ఇష్టంతో పుస్తకాన్ని చదివారో మనకు అర్థం అవుతుంది.

శింగరాజు శ్రీనివాస్" సాహిత్య సేవలో ఎంతగా మునిగిపోయారో, మనం కూడా నిత్యం అలానే సాహిత్య సేవ చేస్తూ వాడని పువ్వు లా నిరంతరం ఉండాలి అని వారు రాసిన కవిత వాడనిపువ్వు కవిత చదివాక నాకు అర్థం అయ్యింది. "మార్గదర్శనం" కవిత ద్వారా "కృష్ణవేణి పరాంకుశం" నీకు నీవు మార్గదర్శనం చేసుకుంటే, నిన్ను ఆపడం ఎవరితరం కాదు అని, ఎవరో వచ్చి ఏమో తెస్తారు అని ఆగిపోకుండా, ఎలాంటి పరిస్థితుల్లో అయినా ధైర్యంగా ముందుకు సాగాలి అని చాలా వివరంగా చెప్పారు. ఈ కవిత వల్ల మనిషిలో ఆత్మ సైర్యం మెరుగుపడుతుంది. "కొత్తేముంది" అని "జయ–సుధ కోసూరి" ప్రస్తుతం ఉన్న సమాజ స్థితి గతులను వివరిస్తూ, సమాజంలో సాగాలనే కాంక్షను రేకెత్తిస్తూ, జరిగేవన్నీ మామూలే నీ పని నీవు చేసుకుంటూ ముందుకు సాగాలని చెప్పడం జరిగింది. "సోమిసెట్టి వేణుగోపాల్" "వీలునామా" కవిత ద్వారా మనకు కూడా తన బాధ్యతను "వీలునామాగా" రాసి ఇచ్చేశారు అంటే అదేమి అతిశయోక్తి కాదు. "ముఖచిత్రం కావాలి" కవిత ద్వారా స్త్రీల మీద జరుగుతున్న అన్యాయాల్ని చెపుతూ, వారికి గౌరవాన్ని ఇవ్వాలని మరియు వారికి స్వేచ్ఛను ఇవ్వాలని, వారి అభ్యుతాన్నికి తోడ్పడాలని డా. కె.జి వేణు చెప్పారు.

"గాయత్రి శంకర్ నాగాభట్ల" ఇంట్లో స్త్రీ పడే కష్టాన్ని "తప్పదు మింగేయ్" అంటూ బాధను బయటకు కక్కేశారు. ఎందుకంటే అంద బాధను స్త్రీలు భరిస్తున్నారు కాబట్టి. "రావుల దయాకర్" ఎంతగా బంధాలకు విలువ ఇవ్వకుంటే ఇలాంటి కవిత రాస్తారు చెప్పండి. తన కుటుంబంతో కలిసి సంతోషంగా జీవించాలన్ని కోరికను ఎక్కడ విలాసాలకు పోయి ప్రేమతో ఉండాల్సిన బంధాలను డబ్బుతో దూరం చేసుకోకూడదు అంటూ తన "భయమేస్తుంది" కవితలో చెపుతూ ఎంత డబ్బు వచ్చినా సుఖం కోసం కాకుండా సంతోషం కోసం జీవించమని చాలా చక్కగా చెప్పారు.

"లేదాళ్ల రాజేశ్వరరావు" "అసంతృప్త వాక్యం" అనే వాక్యాన్ని సంతృప్తిగా వివరించారు. "షడ్రుచుల క్రోధి" "శిరీష వింజారపు" ఉగాది వల్ల వచ్చే మార్పుల వర్ణన హోరి చాలా అద్భుతంగా ఉంది. "సుధా మైథిలి" నిశీధిలోని నీడలా సమసిపోయే దీనుల గాథలు అంటూ చాలా చక్కగా అవాంఛిత గర్భాల ద్వారా సమాజంలో ఒంటరిగా మిగిలిపోయిన ఎంతో మంది జీవితాల్ని "జీవితాలు" కవిత వల్ల మనస్సుకు హత్తుకునే విధంగా చాలా సూటిగా చెప్పడం జరిగింది.

"జీవామృతమై" కవిత ద్వారా లింగుట్ల వెంకటేశ్వర్లు తొలకరి జల్లులు గురించి మనోహరంగా వివరిస్తూ తొలకరి జల్లులు వస్తె భూతల్లి ఎంతగా పులకిస్తుందో తెలియజేశారు, ఈ కవిత చదివితే మన మనస్సు కూడా పులకరిస్తుంది ప్రశాంతంగా ఉంటుంది అనడం చాలా చిన్న విషయం అవుతుంది.

"మార్చండి మీ పాఠాలు" కవిత ద్వారా "గంగిరెడ్డి విశ్వనాథ రెడ్డి" పాఠశాలలో మన భావి తరాలకు జరగబోయే అన్యాయాన్ని గ్రహించి నూతన ఆవిర్భావాలను గురించి చెప్పారు. నిజంగా ఈ కవిత మనం చదవాల్సినదే. అంతే కాకుండా మన చరిత్రను మనం తెలుసుకోవాలి అని మార్కుల కోసం కాకుండా ఆత్మ విశ్వాసం పెంపొందించే సాధనంగా విద్య అనేది ఉండాలని తమ యొక్క బాధను, తెలియజేస్తూ నూతన తరాలను మార్గదర్శకాలను చూపించారు.

"మా తెలుగు తల్లి" కవిత ద్వారా"నందగిరి వేంకట రామశేషు తెలుగులో ఉండే సాహిత్య ప్రక్రియలు అన్నింటిని గూర్చి తెలుపుతూ తెలుగు భాషా ఔన్నత్యాన్ని చాటుతూ అందరినీ ఆదరిస్తున్న తీరును స్పష్టం చేశారు,

జీవితం అనేది ఒక నిరంతరంగా సాగే నదిలాంటిది అని అందులో ఎన్ని మలుపులు వచ్చినా కష్టాలు వచ్చినా సుఖాలు వచ్చినా కొంతకాలం మాత్రమేనని అవన్నీ జ్ఞాపకాలుగా మారినప్పుడు జీవితం ఒక "అక్షయపాత్ర" అవుతుంది అని చాలా సునిశితంగా వివరించారు మన కవి "మౌనశ్రీ మల్లిక్".

"అర్జున పర్వమెపుడు" అంటూ "చాగంటి సత్య" కుల పద్మ వ్యూహాన్ని ఛేధించడం జరిగింది. "ఓ విద్యార్థీ" కవిత ద్వారా "దీపారాణి" విద్యార్థులందరూ అంతర్జాలం వదిలి అందులో ఉన్న చెత్తను వదిలి పుస్తకాన్ని చదివి మంచి ఉన్నత స్థాయికి వచ్చి సమాజంలో గురువుకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి అని చదువే రేపటి రోజున మీకు జీవనాధారం అని విద్య యొక్క ప్రాముఖ్యతను ఎంతో గొప్పగా వర్ణించడం జరిగింది.

ఇలా ఇంకా చాలా మంది ప్రముఖులు ఎంతో గొప్పగా తమ కలాలను కదిలించి ఎంతో ఉన్నతంగా సమాజ హితవు కోసం రాసిన కవితలు ఇందులో ఉన్నాయి. వాటి అన్నింటిని గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది.

కొన్ని చెపితే వినాలి, కొన్ని చూసి తెలుసుకోవాలి, ఇంకొన్ని చదివి ఆ భావాలను పదిలపరచుకోవాలి. ఏ మాటకు ఆ మాట చెప్పాలి అంటే ఇన్ని కవితల పోటీలు నిర్వహించటం, పోటీకి వచ్చిన కవితలను వడపోసి వెలికి తీయడానికి ఎంతో శ్రమించి ఉంటారు. ఇది చాలా చిన్న విషయం అనుకోవచ్చు, కానీ విజేతలుగా నిలిచిన వారి కవితలను అన్నింటిని పోగు చేసి, వాటిలో అక్షర దోషాలు లేకుండా జాగ్రత్తపడి, పుస్తక రూపం ఇవ్వాలన్న ఆలోచనకు హృదయ పూర్వక వందనాలు తెలుపుకుంటున్నాను. ఇంత గొప్ప కార్యాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్న తెలుగు సాహితీ వనం వారికి, సమూహ నిర్వాహక కమిటీ యాజమాన్యానికి మరియు కమిటీని సారథిగా ముందుండి నడిపిస్తున్న శాంతికృష్ణ గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ అభినందనలు మరియు మీరు ఈ సాహిత్య సేవలో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేసి ఇలాంటి పుస్తకాలు సమాజానికి అందించి సాహిత్య శిఖరాన్ని అధిరోహించి మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని తెలుగు సాహితీవనం అభిమానుల తరుపున కోరుకుంటున్నాను.

**సంపాదకులు: శాంతికృష్ణ**
**సమీక్షకులు : కిడాలి శివకృష్ణ, 99636 98405**

## 'డమరుధ్వని' విశ్లేషణారూపమే 'ప్రతిధ్వని'




...ందూర్ రాసిన 'శతాబ్ది సూరీడు' పుస్తకంపై 200 పేజీలకు తక్కువ కాకుండా సమీక్ష ఆహ్వానించి, గెలుపొందిన సమీక్షకు 25 వేల రూపాయల నగదు బహుమతితో పాటు, పుస్తక ప్రచురణ బాధ్యతను కూడా తీసుకున్నారు ఆమెను అభిమానించే ఒక ఆచార్యులవారు. ఎవరి ప్రమేయం లేకుండా, ఒక కవి రాసిన పుస్తకంలోని ప్రతి కవితకు, విశ్లేషణా వ్యాసం రాసి, అవి వివిధ పత్రికలలో అచ్చయ్యేటట్టు చేసి, వాటికి ఇప్పుడు పుస్తక రూపం కూడా అందించారు పిల్లా తిరుపతి రావు గారు. ఆ గొప్ప అదృష్టానికి నోచుకున్న ఆ కవి సీరపాణి... ఆయన రాసిన కవిత్వ పుస్తకం 'డమరు ధ్వని'. దానికి పిల్లా తిరుపతిరావు రాసిన విశ్లేషణా వ్యాసాల సంపుటి 'డమరు ధ్వని–ప్రతిధ్వని'.

బుడితి బలరాం నాయుడు పేరును సంస్కృతీకరించుకుని 'సీరపాణి' కలం పేరుతో రచనలు చేస్తున్నారు. తన 23 ఏళ్ల వయస్సులోనే 1972లో అరసం విజయనగరం జిల్లా శాఖకు చాగంటి సోమయాజులు గారితో కలిసి ప్రధాన బాధ్యులుగా పనిచేశారు. ఆ సమయంలోనే 1971 నుండి 76ల మధ్య రాసిన 27 కవితలను డమరుధ్వని పేరుతో 1979లో పుస్తకంగా తీసుకొచ్చారు. మలిముద్రణలో 1997లో వందేమాతంనికి అనువాదంగా రాసిన ఒక కవితను కూడా ఉంచారు. ఈయన కవిత్వంలో దేశభక్తి, పేదల కష్టాలపై సానుభూతి కవితా వస్తువు. ఈయనపై అందరి కవుల లాగే శ్రీ శ్రీ, తిలక్కుల ప్రభావం ఉందని చెప్పవచ్చు. 2012లో వెలుగు రామినాయుడు 'మూడు యాభైల మన గురజాడ' పేరుతో విలువైన వ్యాస సంపుటిని వేస్తున్న క్రమంలో ఈయన రాసిన 'మహాకవి గురజాడ' గేయాన్ని ఆ పుస్తకంలో పొందుపరచడం జరిగింది. ఈ కవిని గురించి మొదటిసారి నేను విన్నది అక్కడే. 2022 నుండి దాదాపు 28 సార్లు వివిధ పత్రికలలో, తన వ్యాసాల ద్వారా ఈ కవిని నాకే కాదు తెలుగు లోకానికి అంతటికీ వినిపించారు పిల్లా తిరుపతిరావు.

తిరుపతిరావు అత్తవారి ఊరి సమీప గ్రామానికి చెందినవారు సీరపాణి. తిరుపతి రావుకు సాహిత్యమన్నా, సాహిత్యం సృష్టించే వారన్నా గొప్ప ఆరాధనా భావం. ఆ ఆరాధన భావంతోనే అధ్యయనం మొదలుపెట్టి, సాహిత్యం పై గౌరవాన్ని పెంచుకొని, వివిధ పుస్తకాలకు సమీక్ష వ్యాసాలు రాస్తూ తన బాధ్యతను నెరవేరుస్తున్నారు. ఈ కవి మీద కూడా అదే ఆరాధనా భావంతో ఆయనను కలసి, ఆయన రాసిన ' డమరు ధ్వని' పై గౌరవం పెంచుకుని, సాహిత్య లోకంలో ఆయనకు రావాల్సినంత గుర్తింపు రాలేదనే చింతతో, ఆ కవితా పుస్తకంలో ఉన్న 28 కవితలకు 28 విశ్లేషణ వ్యాసాలు రాసి, ఇప్పుడు 'డమరుధ్వని– ప్రతిధ్వని' పేరుతో పుస్తకంగా కూడా తీసుకువచ్చారు. కళింగాంధ్ర కథకు మరియు కవిత్వానికి తూర్పుదిక్కేగాని, విమర్శకు వచ్చేసరికి సృజన చేస్తున్న వాళ్లే విమర్శ కూడా చేయాల్సిన పరిస్థితి. తెలుగు నేలపై ప్రాంతాలవారీగా పరిశీలిస్తే రాయలసీమలోనే విమర్శ ఎక్కువగా వస్తుంది. రా.రా, రాచపాళెం, వల్లంపాటి, కిన్నెర శ్రీదేవి, మేడిపల్లి రవికుమార్ మొదలగు వారిని పరిశీలిస్తే, వీరంతా వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేసిన, పనిచేస్తున్న ఆచార్యులు. కళింగాంధ్రలో పెద్ద విశ్వవిద్యాలయం ఉన్నప్పటికీ, అక్కడ పనిచేస్తున్న ప్రొఫెసర్స్ లో కళింగాంధ్రులు ఎంతమంది? అలాగని ఈ ప్రాంతంలో తెలివైన మెదడులు లేవా అంటే, ఆంధ్ర ఐఏఎస్ గా చెప్పబడుతున్న డీఎస్సీలో, ప్రతిసారి రాష్ట్ర మొదటి ర్యాంకులు ఈ చివరి జిల్లాలకే వస్తాయి. అయితే ఈ ప్రాంత చదువరులు, తప్పనిసరిగా, తొందరగా సెటిలై కుటుంబాన్ని పోషించుకోవాలనే ఆర్థిక నేపథ్యాలు ఉండడం చేత, అకడమిక్ గా ఆ స్థాయికి చేరలేని స్థితి. దానివలన ఈ ప్రాంతం విమర్శలో వెనుకబడి ఉందని నా అభిప్రాయం. ఇలాంటి తరుణంలో ఆ లోటును కొంతవరకైనా పూడ్చడానికి నేనున్నానంటూ గత ఆరేడు సంవత్సరాల నుండి మన కవుల, రచయితల రచనలను సమీక్ష చేస్తుండమే కాదు, వాటిని పుస్తకాలుగా కూడా తీసుకొస్తున్నారు పిల్లా తిరుపతిరావు. ఇప్పటికే 'ఆజిరి' వ్యాస సంపుటి ద్వారా తెలుగు సాహిత్య లోకంలో పరిచయమైన ఈయన, ఇప్పుడు ఒక కొత్త ప్రయోగంతో ముందుకు వస్తున్నారు.

సిక్కోలు బుక్ ట్రస్ట్ సమర్పణలో, చందనపల్లి గోపాలరావు గారు వేసిన ముఖచిత్రంతో, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీతలు బాల సుధాకరమౌళి, పల్లిపట్టు నాగరాజుల ముందుమాటలతో, 28 వ్యాసాలతో, 158 పుటల అందమైన పుస్తకంగా, వాళ్ళ చిన్నాన్న కీర్తిశేషులు 'లచ్చన్న' బావుకి అంకితంగా వచ్చింది ఈ పుస్తకం.

ఏ రచయిత అయినా ప్రపంచానికి చక్కగా పరిచయం కావాలంటే, ఆ రచనలపై వచ్చిన విమర్శల (విమర్శ అంటే వ్యతిరేకించడం మాత్రమే కాదు, అందులో ఉన్న మంచి–చెడును చెప్పడం) పైనే ఆధారపడుతుందనేది జగమెరిగిన సత్యం. ఈ మధ్య కాలంలో ప్రముఖ కవి అఫ్సర్, పాల్ రాబ్సన్ తో గద్దర్ ను తులనాత్మకంగా పోల్చుతూ, అమెరికన్ యూనివర్సిటీలలో ఉపన్యాసం ఇవ్వడం ద్వారా అమెరికన్ స్కాలర్స్ కు కూడా మన గద్దర్ గురించి తెలుసుకోవడానికి ఒక ప్రత్యేక ఉత్సుకత కలిగింది. అలాగే 70 ల నాటి అభ్యుదయకవి సీరపాణి గురించి కూడా ఈ పుస్తకం చదివిన తర్వాత అదే ఉత్సుకత తెలుగు పాఠక లోకానికి కలుగుతుందని నా నిశ్చితాభిప్రాయం. డమరుధ్వని లో శీర్షికలన్నీ చాలా క్యాచీగా ఉంటాయి. ఆ కవితలకు, విశ్లేషణా వ్యాసాల శీర్షికలను కూడా తిరుపతి రావు చాలా బాగా పెట్టారు. ఉదాహరణకు డమరుధ్వని కవితకు 'శివతాండవ సదృశమే డమరుధ్వని', సమతా సంగీతం కవితకు 'ముందు తరాల కోసం కవి ఇచ్చే గోదానం సమతా సంగీతం', ఈ లోకం కవితకు 'నవలోకం సాధనకే ఈ లోకం', బ్రతుకు పాట కవితకు 'తిరుగుబాటు బావుటా బ్రతుకు పాట'... ఇలా ప్రతి వ్యాసానికి మంచి శీర్షికను పెట్టి పాఠకుడిని వ్యాసంలోకి తీసుకెళ్తారు ఈ రచయిత.

ప్రతి వ్యాసాన్ని రచయిత మంచి ఉపోద్ఘాతంతో ప్రారంభిస్తారు. ఈయన సహజంగా టీచర్. పాఠం ప్రారంభించే ముందు ఉన్ముఖీకరణ పేరుతో పిల్లల నుంచి పాఠం యొక్క శీర్షికను రాబట్టడం టీచింగ్ మెథడాలజీలో ఒక భాగం. ఆ మెథడాలజీ ఈ వ్యాసాలకు చక్కగా ఉపయోగించుకున్నారు ఈ రచయిత.

ఈ రచయిత కవి యొక్క ఆత్మను ఆవిష్కరించే కవితా వాక్యాలను ఎన్నుకొని వాటిని వివరించడం ద్వారా, కవి యొక్క బలాన్ని వ్యక్తీకరణను పాఠకునికి అందించి, పాఠకునికి కవి మీద గౌరవాన్ని ఇనుమడించేలా చేస్తాడు. ఉదాహరణకు 'ప్రకృతి సందేశం' కవితను విశ్లేషిస్తూ

**ఏమన్నది ఏమన్నది / ప్రకృతి మాత ఏమన్నది/**
**యుగయుగాల నాదు తపః / ఫలమే మానవుడన్నది...**
**ఆంతర్యం అంతులేని / అంభోనిధి ఏమన్నది**
**నాకంటే నరుని గుండె / పరశ్శతం లోతన్నది...**

కవి వ్యక్తీకరణను ఉటంకించి, పాఠకునికి కవి రాసిన పుస్తకాన్ని తొందరగా చదవాలనే ఆలోచనను తెప్పించడం ఈ రచయిత బలం.

కొన్ని వ్యాసాలలో కవి వేసిన పదబంధాలకు ఎంతో లోతైన పౌరాణిక గాథలు ఉన్నాయి. వాటిని వివరించి ఈ పదంలో ఇంత కథ ఉన్నదా! అని పూర్తిగా తెలుసు కునేటట్టు చేస్తారు. ఉదాహరణకు 'ధ్వంస రచన' కవితలో

**'విశ్వ శిల్పి అంచనా వమ్మయి / వికలాంగులైన జగన్నాథులు..'**

పూరీ జగన్నాథుని ఆలయంలో ఉన్న విగ్రహాలకు చేతులు ఉండవు.. ఆ కథను సవివరంగా ఆ వ్యాసంలో వివరించి పాఠకునికి సంశయ నివృత్తి చేస్తారు.

అలాగే 'వీర బంగ్లా' కవితను విశ్లేషించినప్పుడు బంగ్లాదేశ్ ఏర్పడడానికి కారణమైన విషయాలన్నీ వ్యాసంలో వివరిస్తారు.

కవి సమకాలికులైన పతంజలి, అనిశెట్టి సుబ్బారావు, అవంత్స సోమ–సుందర్ మొదలగు కవులు డమరుధ్వని పై ఎలా స్పందించారో! ఆయా వ్యాసాలలో సందర్భానుసారం ప్రస్తావించడం చాలా బాగుంది.

సరళ సుబోధకంగా ఉన్న ఈ వ్యాసాలలో 70, 80 ల ప్రాంతాల పరిస్థితులు మనకు అవగతమవుతాయి.

నిరంతర అధ్యయనం, 80 ల 90 ల జీవితానుభవం ఈ వ్యాస రచయితకు బలాలు. ఈయన భవిష్యత్తులో కళింగాంధ్ర ప్రాంతం నుండి గొప్ప విమ–ర్శకులు అవ్వగలరని మనస్పూర్తిగా కోరుకుంటూ...

పుస్తకం పేరు: డమరుధ్వని – ప్రతిధ్వని రచయిత: పిల్లా తిరుపతిరావు
ప్రతులకు: 70951 84846

**సమీక్షకులు: డాక్టర్ ఆల్తి మోహనరావు, 9963895636.**

## అక్షరాల పూదోట

అక్షరాలన్నీ నక్షత్రాలుగా మెరుస్తూ
పాలపుంతగా ఏర్పడుతాయి
భావమనే కిరణాలను వెదజల్లుతూ
అజ్ఞానాంధకారాన్ని తొలిగిస్తాయి
అక్షరాల పూదోటలో పుష్పాలుగా
విచక్షణాల ముంగిట్లో అలంకారమై
ఒక మనసుకు తలుపులు తెరిపిస్తాయి
కవన తీగలై అల్లుకుపోతూ
అలంకార పదాక్షరాలతో అలరిస్తూ
వాక్యాలు నిలువెల్లా అల్లుకుని చదివిస్తాయి
కథామృతాలు వెల్లువలై ప్రయాణిస్తూ
సంద్రంలో అలలువలే ఊయలూగుతూ
మస్తిష్కాన్ని అలరింజేస్తాయి
సమస్తం అక్షర పొదిలో ఒదిగిపోతూ
రకరకాల సందర్భాలుగా వెలువడుతూ
వ్యాసాలుగా దర్శనమిస్తూ కనిపిస్తాయి
ప్రతి అక్షరం ఒక కిరణం
ప్రతి భావం ఒక జ్ఞానదీపం
ప్రతి పుస్తకం ఒక విజ్ఞాన భాండాగారం
అక్షరాల పూలవనంలో వికసించే
ప్రతి సాహిత్య ప్రక్రియ ఒక జీవిత పాఠం
చక్కటి లక్ష్యాలను లక్షణంగా గెలిపించే
ఒక విలక్షణమైన దారి కవిత్వం
అక్షరమాలతో సులక్షణాన్ని సన్మానించి
భావితరాలకు సందేశమై చేరాలనే
సంకల్పం
కాగితానికి ఇరువైపులా అక్షరాలను పేర్చి
అందులో భావుకత పదిలం చేసి
పాఠకలోకానికి అందించే చిరు ప్రయత్నం
అక్షరాల పూదోటకు వనమాలిగా
సాహిత్యాన్ని కాపాడే అక్షర రక్ష లౌదాం

**– నరెడ్డుల రాజారెడ్డి, 666016636**

## జీతమే జీవితం కాదు !



బతుకు జీవించడానికే కాదు..
ఇతరుల్ని బతికించడానికి కూడా
పరహిత జీవితం ఓ ఆదర్శం
అనాయాస చావు ఓ అదృష్టం !
సుఖ సౌఖ్యాల్ని అనుభవిస్తూ..
దుఃఖ బాధల్ని పోసుకుంటూ..
చీకటి వెలుగుల్ని రుచి చూస్తూ..
స్థితప్రజ్ఞతతో సాగుదాం ముందుకు !
ఆనంద తీరాలతో ఉప్పొంగక..
విషాదంలో మనో ధైర్యం వదలక..
జీవితాన్ని ఆస్వాదించడం వివేకం
జీతం కోసమే జీవించడం అజ్ఞానం !
దుఃఖ అంధకారంలో మునిగి..
సంతోష ఉదయ రేఖల్ని వదిలి..
యుక్తాయుక్త విచక్షణ మరిచి..
మనసు కుదురు చేజారితే..లజీవితమో
భయాన(ర)క కూపమే !
చీకట్లు కలకాలం చుట్టు మూగవు
వెలుగులు సదా నీ వెంట రావు
జీతం కోసమే జీవితమైతే నిరాశ
జీవిత పాఠం నేర్పేదే అసలైన విద్య !
ధరణిలో స్వర్గాన్ని దర్శిస్తూ..
అంతఃసీమలో జ్యోతిని చూస్తూ..
మోక్షాన్ని పొందడమే కదా..
అసలైన ఫల జీవిత పరమార్థం !

**మధుపాళీ 9949700037**

# బయోకాన్-సివికా భాగస్వామ్యం: అమెరికాలో అందుబాటు ఇన్సులిన్

బయోకాన్ బయాలజిక్స్, ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఇన్సులిన్ ఉత్పత్తిదారు, అమెరికాలోని సివికా అనే లాభాపేక్షలేని ఔషధ సంస్థతో తమ భాగస్వామ్యాన్ని విస్తరించుకుంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా, ఇన్సులిన్ గ్లార్జిన్ అనే నూతన ఔషధాన్ని అమెరికాలో ప్రైవేట్ లేబుల్ కింద అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు. ఇది మధుమేహం ఉన్న లక్షలాది అమెరికన్లకు నాణ్యమైన, తక్కువ ఖర్చుతో ఉన్న ఇన్సులిన్ అందుబాటును పెంచుతుంది. బయోకాన్ ఈ ఔషధాన్ని ఉత్పత్తి చేస్తుంది, సివికా అమెరికాలో దీనిని మార్కెట్ చేస్తుంది. కాలిఫోర్నియాలో ఇది 'క్యాల్ ఆర్ఎక్స్' అనే బ్రాండ్ పేరుతో పంపిణీ అవుతుంది. టెక్నాలజీ బదిలీ లేదా మార్కెటింగ్ అనుమతుల మార్పిడి జరగదు. బయోకాన్ తన స్వంత మార్కెటింగ్ అనుమతులను నిలుపుకునే విధంగా ఈ ఒప్పందం రూపుదిద్దుకుంది. ఈ ఒప్పందం ద్వారా బయోకాన్ కొత్త పంపిణీ మార్గాల ద్వారా సేవలందించి ప్రజలకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ ఇప్పటికే అమెరికాలో 'ఇన్సులిన్ గ్లార్జిన్-వైఫ్జీజన్' అనే ప్రత్యామ్నాయ బయోసిమిలర్‌ను స్వయంగా మార్కెట్ చేస్తోంది. ఇప్పుడు అదే ఉత్పత్తిని సివికాకు సరఫరా చేసి మరో మార్గంగా ప్రజల వరకు తీసుకెళ్లనుంది. ప్రపంచవ్యాప్తంగా మధుమేహం ఉన్న రోగులకు సహాయపడాలనే లక్ష్యంతో బయోకాన్ పని చేస్తోంది. ఇప్పటికే మెక్సికో, మలేషియా, మొరాక్కో వంటి దేశాల్లో ప్రధాన ఇన్సులిన్ సరఫరాదారుగా ఉంది. ఈ భాగస్వామ్యం ద్వారా అమెరికాలో మధుమేహం బాధపడుతున్న 3.8 కోట్ల మందిలో ఎక్కువ మందికి తక్కువ ధరకు ఔషధం అందించడమే లక్ష్యం. ఈ భాగస్వామ్యం ద్వారా బయోకాన్ బయాలజిక్స్‌కు వాణిజ్యపరంగా మరియు వ్యూహాత్మకంగా రెండు మార్గాల్లో లాభాలు లభించనున్నాయి. ఒకవైపు కంపెనీ స్వయంగా తన ఇన్సులిన్ గ్లార్జిన్ ఉత్పత్తిని మార్కెట్ చేస్తూ, మరోవైపు సివికాకు తయారు చేసి సరఫరా చేస్తూ, రెండు ఆదాయ మార్గాలు సాధిస్తోంది. ఈ విధానం ద్వారా బయోకాన్ తన వ్యాపార వ్యాప్తిని పెంచడమే కాకుండా, అమెరికాలో తక్కువ ధరల ఇన్సులిన్ అవసరమున్న ప్రజలకు సేవలందించనుంది.

## టాటా నెక్సాన్ - భారత్‌లో టాప్, కొత్త సురక్షిత ఫీచర్లు



టాటా మోటార్స్ సంస్థ తమ నెక్సాన్ మోడల్‌కి అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్ సాంకేతికతను పరిచయం చేసింది. ఫార్వర్డ్ కొలిజన్ వార్నింగ్, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్, లేన్ కీప్ అసిస్టెంట్ వంటి ఫీచర్లు ఇందులో భాగంగా ఉన్నాయి. ఈ సాంకేతికత వాహన ప్రయాణాన్ని మరింత సురక్షితంగా మారుస్తుంది. 2025 సెప్టెంబర్‌లో టాటా నెక్సాన్ భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన కారుగా నిలిచింది. జీఎన్‌క్యాప్, బీఎన్‌క్యాప్ నుండి డబుల్ 5 స్టార్ రేటింగ్ పొందిన ఏకైక ఎస్‌యూవీ ఇది. నెక్సాన్‌కి వినియోగదారుల విశ్వాసం ఎక్కువగా ఉన్నట్లు ఈ విజయంతో స్పష్టమవుతోంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని టాటా మోటార్స్, నెక్సాన్ రెడ్ డార్క్ ఎడిషన్‌ను ప్రవేశపెట్టింది. ఇది పెట్రోల్, డీజిల్, సిఎన్జి మోడళ్లలో ₹12.44 లక్షల ప్రారంభ ధరకు అందుబాటులో ఉంది. ఎల్లప్పుడూ బ్లాక్ కలర్, రెడ్ హైలైట్స్, ప్రత్యేకమైన ఇంటీరియర్ ఫీచర్లతో ఇది వస్తోంది. ఈ ఎడిషన్‌లో గ్రానైట్ బ్లాక్ ఇంటీరియర్, రెడ్ లెదరెట్ సీట్లు, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, రెడ్ స్టిచింగ్, డాష్‌బోర్డ్‌పై రెడ్ హైలైట్స్ ఉన్నాయి. వాహన ప్రయాణాన్ని స్టైల్, సురక్ష, సౌకర్యంతో కూడిన అనుభవంగా మలచడంలో నెక్సాన్ ముందుంటుంది.

## ఆక్సిస్ ఫైనాన్స్ 'శక్తి' తో చిన్న మొత్తపు ప్రాపర్టీ లోన్లు

ఆక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్ 'శక్తి' పేరుతో మైక్రో లోన్ అగైనెస్ట్ ప్రాపర్టీ (లాప్) ఉత్పత్తిని ధనత్రయోదశి సందర్భంగా ప్రారంభించింది. ఈ స్కీం ముఖ్యంగా మైక్రో వ్యాపారాలు, స్వయంఉపాధిదారులు మరియు చిన్న తరహా వాణిజ్య రంగాలకు ఆర్థిక సహాయం అందించడమే లక్ష్యంగా రూపొందించబడింది. ఈ లోన్ను వ్యాపార అవసరాలు, పని మూలధన అవసరాలు లేదా వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించుకోవచ్చు. రూ. 75 లక్షల వరకు లోన్ అందుబాటులో ఉండే ఈ ప్రోడక్ట్‌లో సులభమైన డాక్యుమెంటేషన్, త్వరితగతిన ఆమోదం, విస్తృతమైన కొలేటరల్ ఆమోదం వంటి ప్రత్యేకతలు ఉన్నాయి. 'శక్తి' ద్వారా, ఆక్సిస్ ఫైనాన్స్ సాంప్రదాయ బ్యాంకింగ్‌కు దూరంగా ఉన్న ప్రజలకు సులభమైన రుణాలను అందించేందుకు పూనుకుంటోంది. వ్యాపారవృద్ధి, ఆర్థిక ప్రగతికి ఇది బలమైన మద్దతుగా నిలవనుంది. ఇప్పటికే 'దిశ' హోమ్ లోన్ ద్వారా తక్కువ ఆదాయవర్గాలకు ఇల్లు కొనుగోలు చేసే అవకాశం కల్పించిన ఆక్సిస్ ఫైనాన్స్, ఇప్పుడు 'శక్తి' ద్వారా మైక్రో మార్కెట్లో తన ప్రస్థానాన్ని మరింత విస్తరించాలనే దిశగా ముందుకు సాగుతోంది.

## హైదరాబాద్ ఆకాశంలో వెలుగుల మేళం



హైదరాబాద్, అక్టోబర్ 19, 2025: హైదరాబాద్ రాత్రి ఆకాశం ప్రకాశవంతంగా కళాఖండంలా మారింది. దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన నివాస భవనంగా పేరుగాంచిన ఎస్ఏఎస్ క్రౌన్‌లో, ఎస్ఏఎస్ ఇన్‌ఫ్రా ఈ దీపావళి సందర్భంగా మరోసారి అద్భుతాన్ని సృష్టించింది. 'ఒక క్రౌన్ థింగ్' పేరుతో నిర్వహించిన ఈ వేడుకలో సాస్ క్రౌన్ నుంచి ఎగసిన ఆతశ్బాజీలు నగర స్కైలైన్‌ను అలరించాయి. వెలుగులు, రంగులు, ఉత్సాహంతో నిండిన ఈ ప్రదర్శన ప్రతి ఒక్కరి మదిలో నిలిచిపోయింది. 236 మీటర్ల ఎత్తులో ఆకాశాన్ని తాకిన ఈ ఆతశ్బాజీ ప్రదర్శన, కోకాపేట్ గోల్డెన్ మైల్ రోడ్ మొత్తం ప్రకాశమానంగా మార్చింది. అక్కడి నివాసులు మరియు ప్రేక్షకులు ఈ అద్భుత దృశ్యంతో మంత్రముగ్ధులయ్యారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అయ్యి, వేల సంఖ్యలో వీక్షణలు సాధించాయి. ఎస్ఏఎస్ ఇన్‌ఫ్రా వ్యవస్థాపకులు డా. జె.వి. రావు నాయకత్వంలో, సంస్థ ప్రతి ప్రాజెక్ట్‌లో సృజనాత్మకత, ఆధునికత మరియు నాణ్యతకు నూతన ప్రమాణాలు సృష్టిస్తోంది. ఇప్పటికే అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను పూర్తి చేసిన ఈ సంస్థ, భవిష్యత్తులో మరిన్ని వైభవమైన నిర్మాణాలతో నగర రూపకల్పనలో కీలక పాత్ర పోషించనుంది. ఈ దీపావళి సందర్భంగా ఎస్ఎఎస్ క్రౌన్ కేవలం వెలుగుల పండుగను జరుపుకోలేదు — హైదరాబాద్ పండుగ ఆత్మను ప్రతిబింబించిన వెలుగు స్వరూపమై నిలిచింది.

## బకర్డి లెగసీ విస్కీ ఫెస్టివ్ ఎడిషన్ ప్యాక్స్ విడుదల




బకర్డి ఇండియా సంస్థ వారి లెగసీ ప్రీమియం ఇండియన్ విస్కీకి ప్రత్యేక పండుగ ప్యాక్స్‌ను ప్రకటించింది. దేశంలోని వివిధ రాష్ట్రాల కళలు, సంప్రదాయాలను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ ప్యాకేజింగ్‌లు భారత సాంస్కృతిక వైవిధ్యాన్ని చాటుతాయి. చందేరీ (మధ్యప్రదేశ్), పిచ్వాయి పెయింటింగ్స్ (రాజస్థాన్) లాంటి ప్రాంతీయ కళలు ఈ ప్యాకింగ్ డిజైన్‌లకు ప్రేరణగా నిలిచాయి. వినూత్న డిజైన్‌తో పాటు పండుగల ఉత్సాహాన్ని ప్రతిబింబించేలా ఈ ప్యాక్స్ రూపొందించబడ్డాయి. లెగసీ విస్కీ భారతీయ మరియు స్కాటిష్ మాల్ట్స్‌తో పాటు ప్రత్యేక భారతీయ ధాన్యాల మిశ్రమంగా రూపొందించబడింది. పండుగ వేళ స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి ఆస్వాదించడానికి సరైన ఎంపికగా ఇది నిలుస్తోంది. ఈ లిమిటెడ్ ఎడిషన్ ప్యాక్స్ ఒడిషా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, యూపీ, పంజాబ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో అందుబాటులో ఉంటాయి. ప్రపంచ విస్కీ అవార్డులు మరియు ఆసియా స్పిరిట్స్ మాస్టర్స్‌లో లెగసీకి ప్రఖ్యాతి దక్కింది.

## అమెజాన్ ధనత్రయోదశి, దీపావళి ప్రత్యేక ఆఫర్లు ప్రకటింపు




అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025 సందర్భంగా, ధనత్రయోదశి మరియు దీపావళి ప్రత్యేకమైన 'ఫెస్టివ్ డిలైట్ ఆఫర్స్'ను ప్రకటించింది. ఈ వేడుకలలో భాగంగా మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఆభరణాలు, టీవీలు, ఫర్నిచర్, గ్రాసరీస్, ద్విచక్ర వాహనాలు వంటి విభిన్న విభాగాలపై ఆకర్షణీయమైన డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నాయి. ధనత్రయోదశి సందర్భంగా వినియోగదారులు 5 లక్షలకుపైగా ఆభరణాల డిజైన్లను, 50,000కు పైగా ల్యాబ్-గ్రోన్ డైమండ్ల శైలులను ₹1699 నుంచి కొనుగోలు చేయవచ్చు. ప్రముఖ బ్రాండ్లు - క్యారట్‌లేన్, మలబార్, జోయలుక్కాస్, పీఎన్ గడ్గిల్ వంటి వాటి కలెక్షన్ అందుబాటులో ఉంది. హాల్‌మార్క్ గల బంగారు, వెండి నాణేలు కూడా కొనుగోలుకు సిద్ధంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫర్ల పరంగా, హెచ్‌డిఎఫ్‌సి క్రెడిట్ కార్డు వినియోగదారులకు 10% తక్షణ రాయితీ, అమెజాన్ పే ఐసిఐసిఐ కార్డ్ ప్రైమ్ మెంబర్లకు 5% క్యాష్‌బ్యాక్, గిఫ్ట్ కార్డులపై అదనంగా 2% క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. టానిష్క్, కల్యాణ్, జోయలుక్కాస్ వంటి ప్రముఖ బ్రాండ్ల ఈ-గిఫ్ట్ కార్డులపై ప్రత్యేక రాయితీలు ఉన్నాయి. బంగారు ఆభరణాల అమ్మకాలు గత సంవత్సరంతో పోలిస్తే 96% పెరిగాయి. ముఖ్యంగా 14 కె, 18 కె శుద్ధత గల ఆభరణాలకు డిమాండ్ పెరిగింది. రోజువారి వాడకానికి అనువైన డిజైన్లు వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి. ఈ దీపావళి, అమెజాన్ పేమెంట్ పద్ధతులు మరియు విస్తృత ఉత్పత్తి ఎంపికలతో, సంప్రదాయ కొనుగోళ్లను మరింత సులభం చేసింది. ఈ పండుగ సీజన్‌లో అమెజాన్ వినియోగదారులకు మరింత విలువను అందించేందుకు డిజిటల్ గోల్డ్ కొనుగోలుకు కూడా సౌకర్యం కల్పించింది. అమెజాన్ పే ద్వారా మీరు సురక్షితంగా, సులభంగా డిజిటల్ గోల్డ్‌ను, దీపావళి రోజున శుభప్రారంభం చేయవచ్చు. ఇది సంప్రదాయ సంపద సముపార్జనకు ఆధునిక మార్గం కావడమే కాకుండా, దీపావళి సందర్భంగా పెట్టుబడులు ప్రారంభించాలనుకునే వారికి అనువైన ఎంపికగా నిలుస్తోంది.

## హెచ్‌సీఎల్‌టెక్ - జెడ్‌స్కేలర్ భాగస్వామ్యం

హెచ్‌సీఎల్‌టెక్ మరియు జెడ్‌స్కేలర్ తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించాయి. ఈ భాగస్వామ్యంతో ఉద్దేశం ఇంటర్నెట్ మరియు ప్రైవేట్ యాక్సెస్ సేవలలో సున్నా విశ్వాస భద్రతను బలపర్చడం. హెచ్‌సీఎల్‌టెక్ యొక్క సైబర్‌సెక్యూరిటీ ఫ్యూషన్ సెంటర్ వేదికతో జెడ్‌స్కేలర్ యొక్క జీరో ట్రస్ట్ ఎక్స్ఛేంజ్ వేదికను ఏకీకృతం చేశారు. అలాగే, హెచ్‌సీఎల్‌టెక్ యొక్క ఎయ్ఐ ఫోర్స్, ఎయ్ఐ ఫౌండ్రి వంటి ఎయ్ఐ సామర్థ్యాలు ఇందులో కీలకంగా పనిచేస్తున్నాయి. ఈ భాగస్వామ్యంతో కూడిన కొత్త సేవలలో యూనివర్సల్ మేనేజ్డ్ డిటెక్షన్ అండ్ రెస్పాన్స్ సేవలు కూడా ఉంటాయి, ఇవి జెడ్‌స్కేలర్ యొక్క ఇంటర్నెట్ మరియు ప్రైవేట్ యాక్సెస్ వేదికలతో కలిపి వ్యవస్థలపై ఉన్న ప్రమాదాలను వేగంగా గుర్తించి, ఖచ్చితమైన స్పందన కల్పించగలవు. ఎఐ మరియు ఆటోమేషన్ ఆధారంగా, వ్యాపారాలు తక్కువ ఖర్చుతో అధునాతన భద్రతా సేవలు పొందవచ్చు. దీనివల్ల ఆర్ఓఐ ఆధారిత నెట్‌వర్క్ భద్రతా పరిష్కారాలను పొందవచ్చు. హెచ్‌సీఎల్‌టెక్ గ్లోబల్ సైబర్ రెసిలియెన్స్ స్టడీ ప్రకారం, సున్నా విశ్వాసం మరియు సురక్షిత యాక్సెస్ సేవా అంచురాలు అనే భద్రతా ఆర్కిటెక్చర్లు సంస్థలకు అత్యవసర ప్రాధాన్యతగా మారాయి. ఈ భాగస్వామ్యం ద్వారా, వ్యాపారాలు పాత భద్రతా నమూనాల నుండి బయటపడటమే కాకుండా, మేధస్సుతో కూడిన, మొబైల్-ముఖమైన భద్రతా శ్రేణిని పెద్ద ఎత్తున అమలు చేయగలుగుతాయి.

## విశాల్ మిశ్రా పాగల్పన్ టూర్ 2025-26 : కోటక్ కార్డుదారులకు ముందస్తు ప్రివిలేజ్




విశాల్ మిశ్రా తన అభిమానులకు బహు నిరీక్షితమైన "పాగల్పన్ టూర్ 2025-26"ను ప్రకటించారు. నవంబర్ 2025 నుంచి ఫిబ్రవరి 2026 వరకు దేశవ్యాప్తంగా 7 నగరాలలో జరగనున్న ఈ సంగీతయాత్రలో గురుగ్రామ్, పుణే, హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, కోల్‌కతా, ముంబైలో ప్రత్యక్షంగా ప్రదర్శనలు ఇవ్వనున్నారు. "కైసే హువా", "పెహ్లే భీ మైం", "జాన్ బన్ గయే", "తుమ్ హెూ తో" వంటి హిట్ గీతాలు అభిమానులను భావోద్వేగంగా తాకనున్నాయి. ఈ టూర్‌కు ప్రెజెంటింగ్ భాగస్వామిగా ఉన్న కోటక్ మహీంద్రా బ్యాంక్ తమ క్రెడిట్ కార్డుదారులకు ప్రత్యేక ప్రీసేల్ విండోని అందిస్తోంది. గురుగ్రామ్, పుణే, హైదరాబాద్ కోసం టిక్కెట్లు అక్టోబర్ 23న 'డిస్ట్రిక్ట్'లో లభించనున్నాయి. మిగిలిన నగరాల టిక్కెట్లకు సంబంధించిన తేదీలు త్వరలో వెల్లడికానున్నాయి. సాధారణ విక్రయం అక్టోబర్ 24న మొదలవుతుంది. లాక్ష్యా మీడియా గ్రూప్ ఈ టూర్‌ను ఒక సాంస్కృతిక ఉద్యమంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుంది. విశాల్ మిశ్రా ఈ టూర్ ద్వారా అభిమానులతో మరింత లోతైన అనుబంధాన్ని పెంపొందించాలని ఆశిస్తున్నారు. "పాగల్పన్" ఆల్బమ్ ఆయన వ్యక్తిగత ప్రయాణాన్ని ప్రతిబింబించే పాటల సమాహారంగా, ప్రేక్షకుల వ్యక్తిగత భావోద్వేగాలకు అనుసంధానమయ్యేలా రూపొందించబడింది. మరిన్ని నగరాల్లో కార్యక్రమాలు త్వరలో ప్రకటించనున్నారు.

## ఐడీబీఐ బ్యాంక్ లాభాలు పెరిగిన త్రైమాసికం

ఆపరేటింగ్ పనితీరు -లాభాల వివరాలు: 2025 సెప్టెంబరు త్రైమాసికానికి ఐడీబీఐ బ్యాంక్ నికర లాభం 98 శాతం పెరిగి ₹3,627 కోట్లకు చేరింది. ఇందులో ఎన్ఎస్‌డీఎల్ పెట్టుబడి విక్రయం ద్వారా వచ్చిన ₹1,699 కోట్ల లాభం కూడా కలుపుకుని ఉంది. ఆపరేటింగ్ లాభం 17 శాతం పెరిగి ₹3,523 కోట్లకు చేరింది. అయితే నికర వడ్డీ ఆదాయం ₹3,285 కోట్లుగా నమోదై, గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఉన్న ₹3,875 కోట్లతో పోలిస్తే తగ్గింది. ఆస్తులపై ఆదాయం 158 బేసిస్ పాయింట్లతో పెరిగి 3.55% గా ఉంది. పెట్టుబడులపై ఆదాయం కూడా 29.64%కు పెరిగింది.

వ్యాపార వృద్ధి - కాసా వివరాలు: మొత్తం డిపాజిట్లు రూ. 3 లక్షల కోట్ల మార్క్‌ను దాటి ₹3,03,510 కోట్లకు చేరాయి, ఇది ఏడాది ప్రాతిపదికన 9% వృద్ధిని సూచిస్తుంది. కాసా ₹1,39,036 కోట్లుగా ఉంది, కానీ కాసా నిష్పత్తి 45.81% గా కొద్దిగా తగ్గింది. నికర రుణాలు 15% వృద్ధితో ₹2,30,220 కోట్లకు చేరాయి. వడ్డీ రాబడిపై నికర మార్జిన్ 3.71% గా నమోదైంది. బ్యాంక్ రిటైల్ మరియు కార్పొరేట్ రుణాల్లో 71:29 నిష్పత్తిని కొనసాగిస్తోంది.

ఆస్తుల నాణ్యత - మూలధన స్థితి: బ్యాంక్ స్థిరంగా ఆస్తుల నాణ్యతను మెరుగుపరచింది. స్థూల ఎన్‌పిఎ 2.65%కి తగ్గగా, నికర ఎన్‌పిఎ 0.21%గా ఉంది. ప్రొవిజన్ కవరేజ్ నిష్పత్తి 99.26%గా ఉంది. మొదటి స్థాయి మూలధనం 23.79%కి పెరిగింది. మొత్తం మూలధన నిష్పత్తి (సిఆర్ఎఆర్) 25.39%కు చేరింది. ప్రమాద బరువు ఉన్న ఆస్తులు ₹2,08,546 కోట్లుగా నమోదయ్యాయి. ఇది బ్యాంక్ బలమైన మూలధన స్థితిని సూచిస్తుంది.

ముఖ్యమైన అభివృద్ధులు - గౌరవాలు: ఐడీబీఐ బ్యాంక్ "స్మృతి పథ్" అనే ఇంటర్నల్ ఆర్కైవ్ గ్యాలరీని ప్రారంభించింది. బ్యాంక్ రెండు ప్రతిష్ఠాత్మక పురస్కారాలను గెలుచుకుంది %-% లాభాల పరంగా ఉత్తమ ప్రదర్శన మరియు రిస్క్ మేనేజ్‌మెంట్‌లో ఉత్తమ ప్రదర్శన. చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం ఎన్ఎస్ఐసితో ఒప్పందం కుదుర్చుకుంది. అంతర్జాతీయ బ్యాంకింగ్ సెమినార్ లో భారత్ పావిలియన్‌లో పాల్గొని తన ట్రేడ్ ఫైనాన్స్, ట్రెజరీ సేవలను ప్రదర్శించింది.

## ఈ పండుగ కాలంలో "ఈరోజే సవారీ, 2026 నుంచి చెల్లింపు!"




పండుగ సీజన్‌ను మరింత ప్రత్యేకంగా మార్చుతూ, క్లాసిక్ లెజెండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తమ వినియోగదారులకు "ఈరోజే బైక్, చెల్లింపులు 2026 నుంచి" అనే ఆఫర్‌ను ప్రకటించింది. ఇప్పుడు కొనుగోలు దారులు తక్కువ డౌన్ పేమెంట్‌తో తమ ఇష్టమైన జావా, యెజ్డి, లేదా బిఎస్ఎ బైక్‌ను తీసుకెళ్లవచ్చు. మొదటి రెండు నెలలు కేవలం వడ్డీ చెల్లింపులు మాత్రమే చేయాలి, ఈఎంఐలు 2026 జనవరి నుంచి ప్రారంభమవుతాయి. ఈ ఆఫర్ ద్వారా మొత్తం రుణ వ్యవధి 38 నెలలు ఉంటుంది (ఈఎంఐ హాలీడే సహా), ఇది 36 నెలల రుణకాలంతో ఉంటుంది.

ఈ ఆఫర్‌ను ఎల్ - టీ ఫైనాన్స్ సమర్థవంతంగా అమలు చేస్తోంది. రుణాలపై వడ్డీ రేట్లు 6.99% నుంచి ప్రారంభమవుతాయి. కస్టమర్ ప్రొఫైల్ ఆధారంగా తక్కువ డౌన్ పేమెంట్ అవసరం, మరియు 10 నిమిషాల్లో రుణ ఆమోదం పొందవచ్చు. దేశవ్యాప్తంగా ఉన్న 450కి పైగా డీలర్‌షిప్‌ల వద్ద నవంబర్ 30, 2025 వరకు ఈ పండుగ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. కేవలం ప్రాథమిక బ్యాంకింగ్ పత్రాలు అవసరం.

ఇప్పటికే మార్కెట్లో 2025 యెజ్డి రోడ్‌స్టర్, యెజ్డి అడ్వెంచర్, మరియు జావా 42 ఎఫ్‌జే వంటి మోడల్స్‌కు మంచి ఆదరణ లభిస్తోంది. ఈ ఆఫర్ ద్వారా వారు ఆర్థిక ఒత్తిడి లేకుండా తమ కలల బైక్‌ను సొంతం చేసుకునే అవకాశం పొందుతున్నారు. క్లాసిక్ లెజెండ్స్ ప్రతినిధులు ఈ ఆఫర్ పట్ల విశ్వాసాన్ని వ్యక్తం చేశారు ు ఇది కేవలం ఆర్థిక సౌలభ్యం కాదు, మోటార్‌సైకిల్‌ను ప్రేమించే ప్రతి వ్యక్తికి సంతృప్తిని కలిగించే అనుభూతి అని వారు తెలిపారు.

జావా యెజ్డి బిఎస్ఎ ఓనర్‌షిప్ అస్యూరెన్స్ ప్రోగ్రా ద్వారా వినియోగదారులకు మరింత భరోసా కల్పిస్తున్నారు. ఇందులో 4 సంవత్సరాలు / 50,000 కిలోమీటర్ల వారంటీ, 6 సంవత్సరాల వరకు పొడిగించదగిన వారంటీ, 2 ఏళ్ల ఎప్పుడైనా వారంటీ, 1 సంవత్సరపు రోడ్‌సైడ్ అసిస్టెన్స్ (8 సంవత్సరాల వరకు పొడిగించవచ్చు) మరియు 5 సంవత్సరాల ఎఎంసి ప్యాకేజీ వంటి ప్రయోజనాలు ఉన్నాయి. ఇవన్నీ కలిపి, వినియోగదారులకు పూర్తి స్థాయి సేవా అనుభవం అందించడమే లక్ష్యం.

## హెూంలేన్ కొత్తగా కోకాపేట్లో 7వ స్టూడియో ప్రారంభం



భారతదేశపు అగ్రగామి ఇంటీరియర్ డిజైన్ కంపెనీ హెూంలేన్, హైదరాబాద్‌లో తన 7వ స్టూడియోను కోకాపేట్లో ప్రారంభించింది. ఇది కంపెనీకి మరో కీలక మెట్టు కాగా, 2026 ఆర్థిక సంవత్సరం చివరికల్లా నగరంలో 10 స్టూడియోలు ప్రారంభించడమే లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్‌లోనే కాకుండా, వారంగల్, నిజామాబాద్, కరీంనగర్ వంటి ప్రాంతాల్లో కూడా హెూంలేన్ స్టూడియోలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి. దేశవ్యాప్తంగా 64 స్టూడియోలు కలిగి ఉన్న హెూంలేన్, 2026 నాటికి 100ం స్టూడియోలు ఏర్పాటు చేయాలని యోచిస్తోంది.

ప్రత్యేకతలతో కొత్త స్టూడియో:
కోకాపేట్లోని స్టూడియో ప్రత్యేకంగా ఉన్నత నాణ్యత, స్టైల్, ఫంక్షనాలిటీతో కూడిన ఇంటీరియర్ డిజైన్‌ను కోరే ఇంటి యజమానుల కోసం రూపొందించబడింది. హెూంలేన్ లక్స్ క్యాటలాగ్ ద్వారా కస్టమర్లకు పూర్తి ఎండ్-టు-ఎండ్ సేవలు అందుబాటులో ఉంటాయి. ఇందులో కిచెన్లు, వార్డ్‌రోబ్‌లు, లైటింగ్, కస్టమ్ ఫర్నిచర్ వంటి అన్ని అంశాలను డిజైనర్లు మరియు ప్రాజెక్ట్ మేనేజర్లు చూస్తారు. ప్రతి అంశం ప్రొఫెషనల్‌గా పర్యవేక్షించబడుతుంది, తద్వారా వినియోగదారుడు పూర్తి నమ్మకంతో జీవనం ప్రారంభించవచ్చు.

తాజా టెక్నాలజీతో వినూత్న అనుభవం:
స్పేస్‌క్రాఫ్ట్ అనే అడ్వాన్స్‌డ్ 3డి టూల్ ద్వారా వినియోగదారులు తమ ఇంటి ఇంటీరియర్‌ను రియలిస్టిక్ 3డి మోడల్స్ ద్వారా ముందుగానే చూసి, డిజైన్, ధర, మరియు తయారీ ప్రక్రియలను ఒకే ప్లాట్‌ఫామ్‌లో అనుసంధానించుకోవచ్చు. డిజైన్ ఆమోదం తర్వాత అది నేరుగా ఫ్యాక్టరీకి వెళుతుంది, తద్వారా సమయం తప్పదు, మరియు ఖర్చులలో పారదర్శకత ఉంటుంది. అలాగే, ఒక ప్రత్యేకమైన మొబైల్ యాప్ ద్వారా ప్రాజెక్ట్ పురోగతిని ట్రాక్ చేయడం సులభం.

ఉత్తమ గ్యారంటీలతో నిర్భయత కలిగించే సేవలు: హెూంలేన్ 45 రోజుల డెలివరీ హామీతో పాటు, ఎంపికైన ప్రాజెక్టులకు 10 సంవత్సరాల వారంటీ కూడా అందిస్తోంది. పలు ప్రీమియం మెటీరియల్స్ (వినీర్స్, క్వార్ట్జ్, మోడ్రన్ లైటింగ్) ఎంపికలు, పారదర్శక ధరలు, మరియు ఫ్లెక్సిబుల్ చెల్లింపు ఎంపికలతో, వినియోగదారులకు అవాంఛిత ఆశ్చర్యాలు లేకుండా ఇంటీరియర్ ప్రయాణాన్ని మన్నించేలా చేస్తోంది. ఇకపై హైదరాబాద్ నగరవాసులకు హెూంలేన్ అనేది నమ్మకమైన ఇంటీరియర్ పార్ట్‌నర్‌గా నిలవనుంది.

## ఉజ్జీవన్ బ్యాంక్ లాభం, రుణాల వృద్ధిలో దూసుకెళుతోంది

ఉజ్జీవన్ చిన్న ఆర్థిక బ్యాంక్ 2025 సెప్టెంబర్ త్రైమాసికానికి ₹122 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది, ఇది గత త్రైమాసికంతో పోలిస్తే 18.2% పెరిగింద .

బ్యాంక్ ఏటా 47.6% వృద్ధితో ₹7,932 కోట్ల రుణాల విడుదలలిలి నమోదు చేసింది, ఇది ఇప్పటివరకు అత్యధికం. మొత్తం రుణ పుస్తకం ₹34,588 కోట్లకు చేరింది. భద్రమైన రుణాల వాటా 47%చేరగా, డిపాజిట్లు ₹39,211 కోట్లు ఉన్నాయన్నాయి. ఇందులో కాసా ₹10,783 కోట్లు, వృద్ధి 22.1%. నికర వడ్డీ ఆదాయం 7.7% పెరిగి ₹922 కోట్లకు చేరింది.

ఆస్తుల నాణ్యత కూడా మెరుగుదల చాటింది. జిఎన్‌పిఎ 2.45%, ఎన్ఎన్పిఎ 0.67%కి తగ్గాయి. కలెక్షన్ ఎఫిషియెన్సీ 99.5%గా నమోదై, మైక్రో ఫైనాన్స్ బుక్ స్థిరతను సూచిస్తోంది. ప్రొవిజన్ కవరేజ్ రేషియో 73%గా ఉంది. బ్యాంక్ కాసా పెంపు, కొత్త ఉత్పత్తుల ప్రారంభం ద్వారా ముమ్ముందు మరింత కాసా వృద్ధిని ఆశిస్తోంది. క్యాపిటల్ అడిక్వసీ 21.4%, టియర్ I క్యాపిటల్ 19.9%గా ఉంది. బ్యాంక్ ఆర్థిక సంవత్సరం 26లో రుణాల వృద్ధి 20% ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది, క్రెడిట్ ఖర్చులు 2.3%-2.4% మధ్య ఉండేలా యోచనలో ఉంది.

## హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్‌లో శుభారంభమైన ఎస్ యు టిపిజిఎల్ 2025



హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ వేదికగా ఎస్ యు టిపిజిఎల్ 2025 లీగ్‌కు ఈరోజు (అక్టోబర్ 19, 2025) ఘనంగా శుభారంభం జరిగింది. శ్రీనిధి యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఐదవ ఎడిషన్‌లో 16 జట్లు, 192 గోల్ఫర్లు పాల్గొంటున్నారు. లీగ్ కమిషనర్ శ్రీ సంజయ్ కామ్టం మాట్లాడుతూ, ఈ లీగ్ శాశ్వతమైన మైత్రి, పారదర్శకత, సమానతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. టీమ్ ఓనర్లకు, స్పాన్సర్లకు, మరియు సంఘం కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. లీగ్‌లో గ్రూప్ ఎలో ఆటమ్ ఛార్జర్స్, టీ టీ ఆఫ్, డెక్కన్ నవాబ్స్, లండన్ రాయల్స్ తదితర జట్లు, గ్రూప్ బిలో గన్నర్స్ వికారా, స్ట్రాజ్, శ్రీనిధి థండర్ బోల్ట్స్, విశ్వ సముద్ర గోల్డెన్ ఈగల్స్ తదితర జట్లు పోటీలో పాల్గొంటున్నాయి. ముఖ్యమైన స్పాన్సర్లలో శ్రీనిధి యూనివర్సిటీ టైటిల్ స్పాన్సర్‌గా ఎన్ఎండీసీ లీగ్ రౌండ్ స్పాన్సర్‌గా ఉన్నారు. "స్పిరిట్ ఆఫ్ టిపిజిఎల్ ప్లేయర్స్" కార్యక్రమంలో 16 గోల్ఫర్లను చిట్ డ్రా ద్వారా లీగ్ జట్లకు కేటాయించడం ద్వారా గేమ్‌లో ఐక్యత, అనుబంధాన్ని చాటారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా హెచ్‌జిఎ కెప్టెన్ మరియు టిపిజిఎల్ చైర్మన్ శ్రీ జెస్సీ బిర్గీ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సీజన్ ఉత్సాహభరిత పోటీలకు దారి తీస్తుందని ఆశాభావంతో గోల్ఫ్ ప్రియులు ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు.

## ₹250 కోట్లతో అర్థా వెంచర్ ఫండ్ 2 ప్రారంభం



అర్థా ఇండియా వెంచర్స్ వారి రెండవ మైక్రో వీసీ ఫండ్ అయిన అర్థా వెంచర్ ఫండ్ 2 ను ₹500 కోట్ల లక్ష్యంతో ప్రారంభించగా, మొదటి దశలోనే ₹250 కోట్ల పెట్టుబడిని సమీకరించింది. ఈ ఫండ్ ప్రీమియం వినియోగం, ఫిన్‌టెక్ మౌలిక సదుపాయాలు, అప్లైడ్ ఏఐ, డీప్‌టెక్ రంగాలలోని 36 స్టార్టప్‌లలో మౌలిక దశ పెట్టుబడులు పెట్టనుంది. సంస్థ లక్ష్యంగా పెట్టుకున్న కంపెనీల్లో 15%-20% వాటాను కలిగి ఉండాలని భావిస్తోంది. ఇప్పటికే ఇంతకుముందు విజయవంతమైన ఫండింగ్, బయటకు వచ్చిన వ్యవస్థాపకుల మద్దతుతో అర్థా ఫండ్ 2 ప్రారంభ దశలోనే 90% భారతీయ పెట్టుబడిదారులను ఆకర్షించింది. 2019లో ప్రారంభమైన మొదటి ఫండ్ దేశంలో #1 స్థానంలో నిలిచింది. 2025ను స్టార్టప్ రంగానికి అరుదైన అవకాశం అని భావిస్తున్న ఈ సంస్థ, సంప్రదాయ కుటుంబ కార్యాలయ నిబద్ధతతో దీర్ఘకాలిక దృక్పథంతో నాణ్యమైన స్టార్టప్‌లను మద్దతు ఇవ్వనుంది.

## లిటిల్ ఫ్లవర్ 1975 విద్యార్థుల స్వర్ణోత్సవ పునఃకలయిక



1975లో పట్టభద్రులైన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్, అబిడ్స్ విద్యార్థులు అక్టోబర్ 19, 2025న 50 ఏళ్ల తర్వాత పాత స్నేహితులను, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగ పునఃకలయిక జరుపుకున్నారు. భారత్‌తో పాటు యుకె, యుఎస్ఎ, కెనడా, యూరప్ నుంచి వచ్చిన నలభై మంది విద్యార్థులు తమ పాఠశాల యూనిఫాం ధరించి, పాత తరగతి గదిలో తమ స్థలాల్లో కూర్చొని, క్యాంటీన్ స్నాక్స్ ఆస్వాదిస్తూ బాల్యాన్ని తిరిగి అనుభవించారు. 50 ఏళ్ల క్రితం బోధించిన ఉపాధ్యాయులు శ్రీమతి మేరీ జోసెఫిన్, శ్రీ ఎస్. నర్సిమ్లులను సత్కరించారు. పాఠశాల ఆవరణలో చెట్టు నాటి, వారు చిన్నప్పట్లో ఆడినట్టు కబడ్డీ ఆడి బాల్యాన్ని మళ్ళీ జీవించారు.

## ఎస్‌బీఐ ₹7,500 కోట్ల బాసెల్ 3 బాండ్ల విక్రయం



దేశంలో అతిపెద్ద బ్యాంకుగా నిలిచిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 2025 అక్టోబర్ 17న బాసెల్ 3 ప్రమాణాలకు అనుగుణమైన టైర్-2 బాండ్ల ద్వారా ₹7,500 కోట్లను 6.93% వార్షిక వడ్డీ రేటుతో సమీకరించింది. 10 సంవత్సరాల కాలపరిమితితో, 5 సంవత్సరాల తర్వాత ప్రతి వార్షికోత్సవ తేదీలపై కాల్ ఆప్షన్ కలిగిన ఈ బాండ్లు ఐసిఆర్ఎ మరియు కేర్ రేటింగ్ సంస్థల నుండి ఎఎఎ స్థిర దృష్టికోణంతో రేటింగ్ పొందాయి. ₹5,000 కోట్ల ప్రాథమిక అంచనికి ముగ్గురు రెట్లుగా 101 బిడ్లు రావడం ద్వారా పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బ్యాంకులు వంటి అనేక సంస్థల విశ్వాసాన్ని సాక్షాత్కరించింది. చైర్మన్ శ్రీ సి.ఎస్. సెట్టి ఈ విశాల బిడ్డింగ్ విశ్వాసాన్ని స్ఫూర్తిదాయకంగా అభివర్ణించారు. ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బీఐ ₹25,000 కోట్లు ఈక్విటీ (క్యూఐపి) రూపంలో, డాలర్లు 500 మిలియన్ విదేశీ మారకం ద్వారా సమీకరించి, తన పెట్టుబడి స్థాయిని బలపరిచింది.

## ఆక్సిస్ బ్యాంక్ డిజిటల్ బ్యాంకింగ్ పాయింట్ ప్రారంభం




ఆక్సిస్ బ్యాంక్ మరియు హిటాచీ పేమెంట్ సర్వీసెస్ కలిసి భారత్‌లో తొలిసారిగా "ఎక్స్‌ప్రెస్ బ్యాంకింగ్" అనే డిజిటల్ బ్యాంకింగ్ పాయింట్‌ను ప్రారంభించాయి. ఈ సరికొత్త ఆవిష్కరణతో చిన్న స్థలంలో పూర్తి బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయి. ఖాతా ప్రారంభం, తక్షణ కార్డులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, లోన్లు, బిల్లుల చెల్లింపులు వంటి సేవలను 24/7 అందించేందుకు ఇది సిద్ధంగా ఉంటుంది. కార్డు ప్రింటర్, పాస్‌బుక్ ప్రింటర్, చెక్ డిపాజిటర్, ఎన్ఎఫ్‌సి సదుపాయాలు వంటి ఆధునిక సాంకేతికతను ఇందులో పొందుపరిచారు. నగరాలు, గ్రామాలు, కార్పొరేట్ పార్కులు, యూనివర్శిటీలలో వేగంగా ఏర్పాటు చేయగలిగే ఈ డిజిటల్ కియోస్క్ వినియోగదారులకు సురక్షిత, వేగవంతమైన, మరియు సమగ్ర బ్యాంకింగ్ అనుభూతిని అందించనుంది. ఇది అన్ని వర్గాల కస్టమర్ల కోసం చౌరవగా రూపుదిద్దుకున్న కొత్త తరహా బ్యాంకింగ్ పరిష్కారం.

## సీయాట్ లిమిటెడ్ క్యూ2 ఆదాయం 14.2% వృద్ధి

సీయాట్ లిమిటెడ్ 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన ద్వితీయ త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ఆదాయంగా ₹3,772.7 కోట్లను నమోదుచేసింది, ఇది గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోల్చితే 14.2% వృద్ధి. ఈ కాలానికి ఇబిఐటిడిఎ మార్జిన్ 13.5%గా, నికర లాభం ₹185.7 కోట్లు కాగా, స్టాండలోన్ ఆదాయం ₹3,701.1 కోట్లు మరియు లాభం ₹202.2 కోట్లు. మేనేజింగ్ డైరెక్టర్ అర్ణబ్ బెనర్జీ వ్యాఖ్యానిస్తూ, జీఎస్టీ తగ్గింపు, కంసో విలీనంతో గ్లోబల్ ప్రీమియమ్ వ్యూహాన్ని ముందుకు నడిపించడంపై విశ్వాసం వ్యక్తం చేశారు. సిఎఫ్ఓ కుమార్ సుబ్బయ్య తెలిపినట్టు, కంసో ఆస్తుల కొనుగోలు, డివిడెండ్ చెల్లింపుల వల్ల అప్పు పెరిగినా, సంస్థ ఆర్థిక స్థితి బలంగా ఉందని తెలిపారు.

## రూపే జెసిబి కార్డుదారులకు అంతర్జాతీయ కొనుగోళ్లపై క్యాష్‌బ్యాక్

రూపే మరియు జెసిబి ఇంటర్నేషనల్ భాగస్వామ్యంతో, రూపే జెసిబి డెబిట్ మరియు క్రెడిట్ కార్డుదారులకు ఇండోనేశియా, మలేషియా, సింగపూర్, జపాన్ మరియు ఫిలిప్పీన్స్‌లో వుండే దుకాణాల్లో అమ్మకపు స్థానం కొనుగోళ్లపై 25% క్యాష్‌బ్యాక్ అందుబాటులో ఉంది. డిసెంబర్ 31, 2025 వరకు ఈ ఆఫర్ అమలులో ఉండే ఈ అవకాశంలో భాగంగా, కనీసం రెండు లావాదేవీలు చేసిన వినియోగదారులు అర్హత పొందుతారు. ఒక్కో లావాదేవీపై గరిష్ఠ క్యాష్‌బ్యాక్ ₹1,500 కాగా, మొత్తం ₹15,000 వరకు పొందవచ్చు. ఫెస్టివ్ మరియు హాలిడే సీజన్‌లో ప్రయాణించే భారతీయులకు ఈ ఆఫర్ విశేషమైన ఆదా, సౌకర్యాన్ని అందించనుంది.

## సామ్‌సంగ్‌కు వరుసగా ఆరోసారి ప్రపంచంలో 5వ స్థానం

సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్, ఇంటర్‌బ్రాండ్ గ్లోబల్ బ్రాండ్ ర్యాంకింగ్స్‌లో వరుసగా ఆరో సంవత్సరానికి ప్రపంచంలోని 5వ అత్యుత్తమ బ్రాండ్‌గా నిలిచింది. 2025లో కంపెనీ బ్రాండ్ విలువ $90.5 బిలియన్‌గా నమోదైంది. మేధోమత (ఎఐ) రంగంలో తమ నాయకత్వం, వినియోగదారుల అనుభవాలను మెరుగుపరిచే ఉత్పత్తుల సమగ్రీకరణ, ఎఐ ఆధారిత సెమీకండక్టర్‌లపై పెట్టుబడులు, వినియోగదారులకే ప్రాధాన్యత ఇచ్చే బ్రాండ్ వ్యూహం వంటివి ఈ స్థానం పొందడానికి కారణమయ్యాయి. మొబైల్, టీవీలు, హెూమ్ అప్లయన్స్‌లు, నెట్‌వర్క్‌లు మరియు సెమీకండక్టర్లలో కంపెనీ అభివృద్ధి, ఉత్పత్తులలో ఎఐ వినియోగం మరియు గ్లోబల్ భాగస్వామ్యాలతో, సామ్‌సంగ్ "ఇన్నోవేషన్ ఫర్ ఆల్" లక్ష్యాన్ని ముందుకు నడిపిస్తోంది.

## హెచ్‌డీఎఫ్‌సీ, మారియట్ బొన్వాయ్‌తో పండుగ పాయింట్ల బహుమతులు




ఈ పండుగ కాలంలో మారియట్ బొన్వాయ్ మరియు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కలిసి వినియోగదారులకు ప్రత్యేక రివార్డ్స్ అందిస్తున్నాయి. కొత్త మారియట్ బొన్వాయ్ హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డు దారులకు రూ. 1,500 వరకు గిఫ్ట్ వౌచర్, ఉచిత హెూటల్ నైట్ అవార్డ్ మరియు 10 ఎలైట్ నైట్ క్రెడిట్స్ లభిస్తాయి. అక్టోబర్ 1 నుంచి నవంబర్ 30, 2025 మధ్య రూ. 1 లక్ష ఖర్చు చేసినవారికి 5,000 పాయింట్లు, రూ. 2.5 లక్షల ఖర్చుపై అదనంగా 10,000 పాయింట్లు లభిస్తాయి. ఈ పాయింట్లు ప్రపంచవ్యాప్తంగా మారియట్ హెూటళ్లలో గదుల బుకింగ్స్, డైనింగ్ మరియు అనుభవాల కోసం రీడీమ్ చేయవచ్చు. పండుగ ఖర్చులను విలువైన అనుభవాలుగా మార్చేలా ఈ కార్డు వినియోగదారులకు ప్రత్యేకమైన ప్రయోజనాలను అందిస్తోంది. ఈ పండుగ సందర్భంగా మారియట్ బొన్వాయ్ హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డు వినియోగదారులు ఫ్లిప్‌కార్ట్ వంటి ప్లాట్‌ఫారమ్‌లపై చేసిన కొనుగోళ్లతో కూడిన పాయింట్లను కూడా వెంటనే రివార్డ్స్‌గా పొందవచ్చు. ఈ కార్డు ద్వారా కూడిన పాయింట్లు, హెూటల్ స్టే అప్గ్రేడ్లు, ఫ్రీ డైనింగ్, స్పా అనుభవాలు వంటి లగ్జరీ సేవలకు మారుస్తూ, ప్రతి ఖర్చును మరింత ఫలప్రదంగా మార్చుకోవచ్చు. మారియట్ బొన్వాయ్ యొక్క గ్లోబల్ నెట్‌వర్క్‌లోని హెూటళ్లలో ఈ పాయింట్లను ఉపయోగించి, వినియోగదారులు పండుగ వేళల్లో ప్రత్యేకమైన ప్రయాణాలను మరియు స్మరణీయ అనుభవాలను ఆస్వాదించవచ్చు.



"నిజమైన శాస్త్రవేత్తను తయారు చేసేది వాస్తవాలు కాదు, సైన్స్ స్ఫూర్తి."
-జగదీష్ చంద్రబోస్



"నేను కష్టపడి పనిచేయాల్సి వచ్చింది. నేను చేసినంత కష్టపడి పనిచేసే ఎవరైనా అదే ఫలితాలను సాధించగలరు."-
హర్ గోవింద్ ఖోరానా



"వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి మనం సైన్స్, టెక్నాలజీ మరియు ఆవిష్కరణలలో ఎక్కువ పెట్టుబడి పెట్టాలి."-
వెంకట్రామన్ రామకృష్ణన్

# ఇండియా కూటమిలో చీలికలు?

● 10 స్థానాల్లో విపక్ష పార్టీల ఢీ- ఆర్జేడీ, కాంగ్రెస్, సీపీఐ, అమీతుమీ! ● బీహార్ ఎన్నికల సంగ్రామంలో అనూహ్య మలుపు




పట్నా : బిహార్ ఎన్నికల సంగ్రామం అనూహ్య మలుపు తీసుకుంది. విపక్ష ఇండియా (మహా ఘట్బంధన్) కూటమిలో చీలిక ఏర్పడింది. రాష్ట్రంలోని 243 అసెంబ్లీ సీట్లను పంచుకునే అంశంలో కూటమిలోని పార్టీలు ఏకాభిప్రాయాన్ని సాధించలేకపోయాయి. పర్యవసానంగా 10 సీట్లలో విపక్ష పార్టీల కూటమి ఐక్యతను పక్కనపెట్టి, తమకు ఇష్టమైన అభ్యర్థులను రంగంలోకి దింపాయి. నాలుగు చోట్ల లాలూ ప్రసాద్ యాదవ్ రాజకీయ పార్టీ ఆర్జేడీని మిత్రపక్షం కాంగ్రెస్ ఢీకొంటోంది. మరో నాలుగు చోట్ల మిత్రపక్షం సీపీఐకి పోటీగా కాంగ్రెస్ అభ్యర్థులను బరిలోకి దింపింది. ఇంకో రెండు చోట్ల ఆర్జేడీతో మిత్రపక్షం వీఐపీ తలపడుతోంది. తొలివిడత పోలింగ్ జరగనున్న 121 స్థానాల్లో నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం (అక్టోబరు 20)తో ముగియనుంది. రాబోయే 24 గంటల్లో ఏం జరగబోతోంది ? విపక్ష కూటమిలోని పార్టీలు 10 సీట్లలో పరస్పర పోటీకి రెడీ అవుతాయా ? సయోధ్య కుదుర్చుకొని కూటమి తరఫున ఉమ్మడి అభ్యర్థులను నిర్ణయిస్తాయా ? రాజకీయంగా సున్నితమైన ఈ సీట్లలో ఏం జరగబోతోంది ? ఈ కథనంలో తెలుసుకుందాం.

**అంతర్గత పోరు : 10 స్థానాల్లో 'విపక్ష' అభ్యర్థుల ఢీ**

1.కహల్గావ్లో కలహం : బిహార్లోని కహల్గావ్ అసెంబ్లీ స్థానంలో రజనీష్ యాదవ్ను ఆర్జేడీ బరిలోకి దింపింది. కాంగ్రెస్ నుంచి ప్రవీణ్ కుశ్వాహ నామినేషన్ వేశారు.

2. లాల్గంజ్లో జంగ్ : లాల్గంజ్ అసెంబ్లీ సీటులో మున్నా శుక్లా కుమార్తె శివానీ శుక్లాకు ఆర్జేడీ టికెట్ ఇచ్చింది. ఆమెపై కాంగ్రెస్కు చెందిన ఆదిత్య కుమార్ రాజా నామినేషన్ వేశారు.

3. వైశాలిలో సమరం : వైశాలి స్థానంలో అజయ్ కుష్వాహాకు ఆర్జేడీ టికెట్ ఇచ్చింది. కాంగ్రెస్ నుంచి సంజీవ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు.

4. వార్సలిగంజ్లో హోరాహోరీ : నవాడా జిల్లాలోని వార్సలిగంజ్ స్థానంలో కాంగ్రెస్ నేత మంతన్ సింగ్ నామినేషన్ వేశారు. ఆర్జేడీ నుంచి అనితా దేవి బరిలోకి దిగారు.

5. బచ్వారాలో వార్ : బెగుసరాయ్లోని బచ్వారా స్థానంలో సీపీఐ నేత అవధేష్ రాయ్ నామినేషన్ వేశారు. కాంగ్రెస్ నుంచి బిహార్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివ ప్రకాష్ అలియాస్ గరీబ్ దాస్ బరిలోకి దిగారు.

6. రాజ పకడ్ : వైశాలి జిల్లాలోని రాజ పకడ్రా అసెంబ్లీ సీటులో కాంగ్రెస్, సీపీఐ తలపడుతున్నాయి. సీపీఐ నేత మోహిత్ పాశ్వాన్ నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ను ప్రతిమా దాస్ దక్కించుకున్నారు. ప్రతిమా దాస్ ప్రస్తుతం అక్కడి నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు.

7. రోసెరా : సమస్తిపూర్లోని రోసెరా రిజర్వుడ్ అసెంబ్లీ సీటులో సీపీఐ అభ్యర్థి లక్ష్మణ్ పాశ్వాన్ నామినేషన్ వేశారు. కాంగ్రెస్ నేత బీకే రవి సైతం బరిలోకి దిగారు.

8. బిహార్ షరీఫ్ : బిహార్ షరీఫ్ అసెంబ్లీ స్థానంలోనూ కాంగ్రెస్, సీపీఐ తలపడుతున్నాయి. ఇక్కడి నుంచి సీపీఐ నేత శివకుమార్ యాదవ్ నామినేషన్ వేశారు. కాంగ్రెస్కు చెందిన ఉమర్ ఖాన్ సైతం బరిలోకి దిగారు.

9. గౌడ బౌరం : వీఐపీ పార్టీ అధినేత ముఖేష్ సాహ్నీ తన తమ్ముడు సంతోష్ సాహ్నిని దర్భంగ జిల్లా గౌడ బౌరం స్థానంలో బరిలోకి దింపారు. ఆర్జేడీ ఇక్కడి నుంచి అఫ్జల్ అలీని పోటీ చేయిస్తోంది. అఫ్జల్ అలీ తన నామినేషన్ను విత్డ్రా చేసుకున్నట్లు ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని ఆయన ఖండించారు.

10. తారాపూర్ : తారాపూర్ అసెంబ్లీ స్థానంలో ఆర్జేడీ నుంచి అరుణ్ షా పోటీ చేస్తున్నారు. వీఐపీ పార్టీ నుంచి సకలదేవ్ బింద్ బరిలోకి దిగారు. ఇక్కడి నుంచి అధికార ఎన్డీఏ కూటమి తరఫున డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి పోటీ చేస్తున్నారు.

**మాటల్లోనే ఐక్యత, బరిలో చీలిక :** విపక్ష ఇండియా కూటమిలో ఏర్పడిన చీలికను చూపుతున్న ఈ 10 అసెంబ్లీ స్థానాలు రాజకీయంగా సున్నితమైనవి. రాబోయే 24 గంటల్లోగా వీటి విషయంలో ఆర్జేడీ, కాంగ్రెస్, వీఐపీ, సీపీఐలు ఏం చేస్తాయి? అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆయా చోట్ల ఉమ్మడి అభ్యర్థులను నిర్ణయించి, 2024 లోక్సభ ఎన్నికల తరహాలో ఐక్యతను చాటుకుంటాయా? పరస్పర పోటీకి, ఫ్రెండ్లీ కాంపిటీషన్ అనే ముసుగును తొడిగి వదిలేస్తాయా ? అనేది వేచిచూడాలి. తాము ఐక్యంగానే ఉన్నామని కాంగ్రెస్, ఆర్జేడీ చెబుతున్నప్పటికీ, తాజా పరిణామాలు ఇండియా కూటమిలో ఏర్పడిన చీలికను అద్దం పడుతున్నాయి.

**అధికారిక ప్రకటనలు లేకుండానే నామినేషన్లు :** ఓ వైపు అధికార ఎన్డీఏ కూటమి సీట్ల సర్దుబాటులో సక్సెస్ అయింది. ఆరు పార్టీలతో కూడిన విపక్ష ఇండియా కూటమిలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి ఉంది. ఇప్పటివరకు సీట్ల పంపకాలపై ఇండియా కూటమి నుంచి అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు.ఎటువంటి ప్రకటన లేకుండానే, తొలి విడత పోలింగ్ జరిగే 121 స్థానాల్లో 125 మంది అభ్యర్థులను విపక్ష కూటమి పార్టీలు బరిలోకి దింపడం గమనార్హం. ఇండియా కూటమిలోని పార్టీలవారీగా చూస్తే, 72 సీట్లలో ఆర్జేడీ, 24 సీట్లలో కాంగ్రెస్, సీపీఐఎంఎల్ 14 సీట్లలో, వీఐపీ 6 సీట్లలో, ఐఐపీ 2 సీట్లలో అభ్యర్థులను నిలబెట్టాయి.

**రాహుల్, తేజస్వి సమావేశం రద్దు- 130 సీట్లలో ఆర్జేడీ పోటీ :** ఇండియా కూటమికి పెద్దదిక్కు ఆర్జేడీ పార్టీ. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆర్జేడీ అత్యధికంగా 75 అసెంబ్లీ సీట్లను గెలుచుకుంది. ఇంత కీలకమైన ఆర్జేడీ అభ్యర్థుల జాబితాను రిలీజ్ చేయకుండా, నేరుగా వారితో నామినేషన్లు వేయించింది. కూటమిలోని పార్టీల నడుమ లోపించిన సమన్వయానికి ఈ అంశం నిలువెత్తు నిదర్శనం. బిహార్లోని మొత్తం 243 సీట్లలో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. రెండో విడత పోలింగ్ జరగనున్న మిగతా స్థానాల్లోనూ వీలైనన్ని ఎక్కువ చోట్ల అభ్యర్థులను ఆర్జేడీ బరిలోకి దింపనుంది. రాష్ట్రంలోని దాదాపు 130 సీట్లలో అభ్యర్థులకు ఆర్జేడీ ఇప్పటికే సింబల్స్ను పంపిణీ చేసినట్లు తెలుస్తోంది.

**2029 ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రిపరేషన్?**

ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మధ్య గ్యాప్ పెరిగినందు వల్లే ఇలాంటి పరిణామాలు జరుగుతున్నాయని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఇటీవలే కోర్టుకు హాజరయ్యేందుకు లాలూ ప్రసాద్, తేజస్వి యాదవ్ ఢిల్లీకి వెళ్లారు. ఈసందర్భంగా వారిద్దరు రాహుల్ గాంధీని కలవాలని భావించగా, కలవలేకపోయారని చర్చ జరుగుతోంది. నేతలకు లాలూప్రసాద్ యాదవ్ పంపిణీ చేసిన ఆర్జేడీ పార్టీ సింబల్స్ను వెనక్కి తీసుకునే అంశంపై రాహుల్తో చర్చించాలని తేజస్వి భావించినట్లు తెలిసింది. దీనిపై చర్చ జరగకపోవడంతో సింబల్స్ పంపిణీ విషయంలో ఆర్జేడీ తన ఇష్టం ప్రకారం ప్రొసీడ్ అవుతోందని అంటున్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఇప్పటికీ బలహీనంగానే ఉందని, బిహార్లో నిజమైన బలం తమ పార్టీకే ఉందని ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ విశ్వసిస్తున్నారు. కాంగ్రెస్కు మరీ ఎక్కువగా సీట్లు కేటాయించడం సరికాదని ఆయన వాదిస్తున్నారు. కానీ కాంగ్రెస్ వాదన మరోలా ఉంది. రాహుల్ గాంధీ యాత్ర వల్ల బిహార్లో తాము బలోపేతం అయ్యామని హస్తం పార్టీ అంటోంది. తద్వారా 2029 లోక్సభ ఎన్నికల కోసం ఇప్పటినుంచే గ్రౌండ్ను కాంగ్రెస్ ప్రిపేర్ చేసుకుంటోందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

ఆర్జేడీ 130 : కాంగ్రెస్ 70 : వీఐపీ 35 : వామపక్షాలు 35

నామినేషన్ల ప్రక్రియ చివరి రోజుకు ఒక రోజు ముందు కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. తొలి విడత, రెండో విడత ఎన్నికల్లో పోటీ చేసే 49 మంది అభ్యర్థుల పేర్లు ఇందులో ఉన్నాయి. నామినేషన్లు దాఖలు చేసిన 20 మంది అభ్యర్థుల పేర్లతో ఒక జాబితాను సీపీఐ (ఎంఎల్) విడుదల చేసింది. ముఖేష్ సాహ్నికి చెందిన వీఐపీ పార్టీ ఆరుగురు అభ్యర్థులను నిలబెట్టింది. మొత్తంగా చూస్తే.. రాష్ట్రంలోని 243 అసెంబ్లీ సీట్లకుగానూ 130 నుంచి 135 చోట్ల ఆర్జేడీ, కాంగ్రెస్ 70 సీట్లలో, వీఐపీ 35 సీట్లలో, వామపక్షాలు 35 చోట్ల పోటీ చేయాలని భావిస్తున్నాయి.

**కూటమి చీలిక వల్లే 10 సీట్లలో బహిరంగ ఘర్షణ**

'సీట్ల పంపకాలపై ఇండియా కూటమిలో నెలల తరబడి చర్చ జరిగింది. కానీ ఏకాభిప్రాయం కుదరలేదు. ఇది చీలికకు నిదర్శనం. కాంగ్రెస్కు పెద్దసంఖ్యలో సీట్లు ఇవ్వడాన్ని ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ వ్యతిరేకిస్తున్నారు. ఈ వివాదం ఇప్పుడు 10 సీట్లలో బహిరంగ ఘర్షణగా మారింది' అని సీనియర్ జర్నలిస్ట్ రవి ఉపాధ్యాయ తెలిపారు.

**'ఆర్జేడీ, కాంగ్రెస్, వీఐపీ, సీపీఐ విశ్వాస బంధం బలహీనపడింది'**

'విపక్ష ఇండియా కూటమిలోని ఆర్జేడీ, కాంగ్రెస్, వీఐపీ, సీపీఐ పార్టీల మధ్య విశ్వాస బంధం బలహీనపడింది. అందుకే 10 స్థానాల్లో ఆ పార్టీలు పరస్పరం తలపడేందుకు అభ్యర్థులను బరిలోకి దింపాయి. ఇది చిన్న విషయమేం కాదు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అయిన అక్టోబరు 20కల్లా ఈ పార్టీలు ఒక ఒప్పందానికి రాకపోతే ఇండియా కూటమి చీలిపోయినట్టే. ఈ అంశం అధికార ఎన్డీఏ కూటమికి కలిసొస్తుంది' అని సీనియర్ జర్నలిస్ట్ సునీల్ పాండే పేర్కొన్నారు.

## దొనెట్స్క్ అప్పగిస్తేనే ఉక్రెయిన్తో శాంతి

ట్రంప్నకు తేల్చిచెప్పిన పుతిన్




మాస్కో : ఉక్రెయిన్ లోని అత్యంత కీలకమైన ప్రాంతాన్ని తమకు అప్పగించాల్సిందేనని మాస్కో పట్టుబడుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధినేత పుతిన్ మధ్య గత వారం జరిగిన సుదీర్ఘ ఫోన్కాల్ సంభాషణలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చినట్లు శ్వేతసౌధం అధికారులను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్ట్ కథనంలో పేర్కొంది. దొనెట్స్క్ ప్రాంతాన్ని మాస్కో సేనలు స్వాధీనం చేసుకోవడానికి దాదాపు 11 ఏళ్ల నుంచి వివిధ రకాలుగా ప్రయత్నిస్తూనే ఉన్నాయి. తాజాగా దీనిని తమకు అప్పగించి తీరాల్సిందేనని పుతిన్ పట్టుపడుతుండటంతో.. యుద్ధం కొనసాగుతోంది.ఇటీవల ఫోన్ కాల్లో పుతిన్ ఓ ప్రతిపాదనను ట్రంప్ ఎదుట ఉంచినట్లు తెలుస్తోంది. ఇప్పటి తమ సేనల ఆధీనంలో ఉన్న జపోరిజియా, ఖేర్సన్ ఉక్రెయిన్కు అప్పజెప్పేందుకు సానుకూలతను వ్యక్తం చేశారు. దీనికి ప్రతిగా ఉక్రెయిన్ దొనెట్స్క్ ప్రాంతాన్ని సంపూర్ణంగా తమకు అప్పగించాలని కోరినట్లు వాషింగ్టన్ పోస్ట్ కథనంలో వెల్లడించింది. వాస్తవానికి అలాస్కాలో జరిగిన ట్రంప్-పుతిన్ భేటీతో పోలిస్తే తాజా ఫోన్కాల్లో రష్యా కొంత మెత్తబడినట్లు తెలుస్తోంది.అయితే అదే రోజు ఉక్రెయిన్ అధినేత జెలెన్స్కీతో కూడా ట్రంప్ భేటీ అయ్యారు. నాడు అమెరికా అధినేత విడుదల చేసిన ప్రకటనలో మాత్రం పుతిన్ డిమాండ్లను ప్రస్తావించలేదు. పుతిన్ డిమాండ్లపై ఉక్రెయిన్ లేదా ఐరోపా సానుకూలంగా లేనట్లు తెలుస్తోంది. ఎటువంటి ప్రయోజనం లేకుండానే.. శరీరంలోని ఓ భాగాన్ని ఇచ్చేసినట్లు ఉండని నిపుణులు అభిప్రాయపడ్డారు. వాషింగ్టన్ పోస్టు కథనంపై క్రెమ్లిన్ నుంచి ఇంకా ఎటువంటి స్పందనలేదు. ఇప్పటికే ఉక్రెయిన్లోని ఐదో వంతు భూభాగాన్ని రష్యా ఆక్రమించిన విషయం తెలిసిందే.భారత్ ఆశించిన మరోవైపు ఉక్రెయిన్కు సరికొత్త ఆయుధాలు ఇచ్చే విషయంలో అమెరికా ఆచితూచి వ్యవహరిస్తోంది. తోమహాక్ క్రూజ్ క్షిపణుల లక్ష్యంగా అగ్రరాజ్య పర్యటనకు వచ్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి నిరాశ ఎదురైంది. ట్రంప్తో శుక్రవారం వాషింగ్టన్లో జరిపిన చర్చల్లో తోమహాక్ క్షిపణుల సరఫరాపై అమెరికా నుంచి ఎలాంటి హామీ లభించలేదు. రష్యా, ఉక్రెయిన్లు వెంటనే యుద్ధం ఆపాలన్న ప్రకటనతోనే ట్రంప్ సరిపుచ్చారు. దాదాపు 2,500 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం గల తోమహాక్లను తమకు అమెరికా సరఫరా చేస్తే రష్యా సైనిక లక్ష్యాలపై దాడి చేసి.. ఆ దేశాన్ని శాంతి ఒప్పందంపై సంతకం చేసేలా ఒత్తిడి తెస్తామని ఉక్రెయిన్ గత కొంతకాలంగా చెబుతోంది.

# బీహార్ పాలిటిక్స్లో వారసుల జోరు

● కీలకంగా మారిన వారసత్వ రాజకీయాలు ● అన్ని పార్టీలది అదే పంథా!

పట్నా : ఏ రాష్ట్రం చూసినా ఏమున్నది గర్వ కారణం !! ఎన్నికలు వచ్చాయంటే చాలు రాజకీయ నాయకులు తమ వారసులు లేదా కుటుంబ సభ్యులను పోటీలో నిలుపుతారు. వారసత్వ రాజకీయాలకు తెరలేపుతారు. త్వరలో అసెంబ్లీ పోల్స్ జరగనున్న బిహార్లో కుటుంబ రాజకీయాల ప్రభావం కాస్త ఎక్కువే. అందుకు ఏ రాజకీయ పార్టీ అతీతం కాదని చెప్పాలి. కండబలం, ధనబలం కలిగిన నేతల వారసులకు అసెంబ్లీ టికెట్లను అన్నీ రాజకీయ పార్టీలు ఇచ్చాయి. బిహార్లోని ప్రధాన పార్టీలకు కుటుంబ రాజకీయాలే ముఖ్య ఆధారంగా నిలుస్తోంది. ప్రముఖ రాజకీయ కుటుంబాల వారసులు ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఆ క్రమంలో బిహార్ ఎన్నికల బరిలోకి దిగుతున్న రాజకీయ వారసులు ఎవరు? ఈ విషయం గురించి ప్రధాన రాజకీయ పార్టీలు ఏం అంటున్నాయి? తదితర విషయాలు తెలుసుకుందాం.

**రాఘోపూర్ నుంచి తేజస్వీ, తారాపూర్ నుంచి సామ్రాట్ చౌదరి**

రాఘోపూర్ నుంచి ఆర్జేడీ తరఫున తేజస్వి యాదవ్ (రాష్ట్రీయ జనతాదళ్ చీఫ్ లాలూ ప్రసాద్ చిన్న కుమారుడు, రాజకీయ వారసుడు), తారాపూర్ నుంచి బీజేపీకి చెందిన సామ్రాట్ చౌదరి (మాజీ మంత్రి శకుని చౌదరి కుమారుడు), రఘునాథ్ పుర్ నుంచి ఆర్జేడీకి చెందిన ఒసామా షాహబ్ (గ్యాంగ్ స్టర్ నుంచి రాజకీయ నాయకుడిగా మారిన దివంగత మహ్మద్ షాబుద్దీన్ కుమారుడు) బరిలోకి దిగారు. ససారం నుంచి రాష్ట్రీయ లోక్ మోర్చాకు చెందిన స్నేహలత (ఆర్ఎల్ఎం అధినేత ఉపేంద్ర కుష్వాహ భార్య), ఝంఝార్ పుర్ నుంచి బీజేపీ తరఫున నీతీశ్ మిశ్రా (మాజీ సీఎం జగన్నాథ్ మిశ్రా కుమారుడు), ఇమామ్ గంజ్ నుంచి హెచ్ఏఎం తరఫున దీపా మాంఝీ (కేంద్రమంత్రి జితన్ రామ మాంఝీ కోడలు) పోటీలో ఉన్నారు.జన్ సురాజ్ పార్టీ తరఫున మోర్వా నుంచి జాగృతి ఠాకూర్ (లెజెండరీ సోషలిస్ట్ నాయకుడు కర్పూరి ఠాకూర్ మనవరాలు) పోటీలో ఉన్నారు.జేడీయూ తరఫున గైఘాట్ నుంచి కోమల్ సింగ్ (ఎల్జేపీ ఎంపీ వీణా దేవి కుమార్తె) ఎన్నికల బరిలో దిగారు.

జేడీయూ తరఫున నబీనగర్ నుంచి చేతన్ ఆనంద్ (ఎంపీ లవ్లీ ఆనంద్ కుమారుడు) తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.బీజేపీ తరఫున బంకిపుర్ నుంచి నితిన్ నబిన్ (బీజేపీ దివంగత నేత నబిన్ కిషోర్ సిన్హా కుమారుడు) బరిలో దిగారు.కమలం పార్టీ తరఫున దిఘా నుంచి సంజీవ్ చౌరాసియా (బీజేపీ సీనియర్ నేత గంగా ప్రసాద్ చౌరాసియా కుమారుడు) పోటీలో ఉన్నారు.ఆర్జేడీ తరఫున షాపుర్ నుంచి రాహుల్ తివారీ (ఆర్జేడీ సీనియర్ నాయకుడు శివానంద్ తివారీ కుమారుడు) తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.బీజేపీ తరఫున షాపుర్ నుంచి రాకేశ్ ఓజా (బీజేపీ సీనియర్ నేత విశేశ్వర్ ఓజా కుమారుడు), మొకామా నుంచి వీణా దేవి (ఆర్జేడీ నేత సూరజ్ భాన్ సింగ్ భార్య), లాల్ గంజ్ నుంచి శివాని శుక్లా (ఆర్జేడీ నేత మున్నా శుక్లా కుమార్తె) పోటీ చేస్తున్నారు.

'అన్ని పార్టీలు సైద్ధాంతిక, రాజ్యాంగ విలువలను పట్టించుకోవట్లేదు'

రాజకీయ నేతల వారసులు, కుటుంబ సభ్యులు పాలిటిక్స్లోని ప్రవేశించే విధానాన్ని చూస్తే, ఇప్పుడు అన్ని పార్టీలు సైద్ధాంతిక నిబద్ధతలు, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సూత్రాల గురించి పెద్దగా పట్టించుకోలేదని తెలుస్తోందని పట్నాలోని ఏఎన్ సిన్హా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సోషల్ స్టడీస్కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ వికాశ్ అభిప్రాయపడ్డారు. "తమవారు రాజకీయాల్లో స్థిరపడి ఉంటారు కాబట్టి వారసులు ఈజీగా పాలిటిక్స్లోకి వచ్చేస్తున్నారు. వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలు తమ గొంతుకను వినిపించాలి. గత 77 ఏళ్లుగా బిహార్లో విద్యకు ఎప్పుడూ ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల కూడా ఇది జరుగుతోంది" అని వికాస్ పేర్కొన్నారు.

"రాజకీయ నేతల వారసులు రాజకీయాల్లోకి ప్రవేశించే విషయంలో బిహార్లోని ఏ పార్టీ కూడా ఈ విషయంలో నైతిక ఆధిపత్యాన్ని ప్రకటించలేదు. బిహార్లో గ్రామీణ జనాభా విద్యా స్థాయి చాలా తక్కువగా ఉంది. తాజా కుల సర్వే ప్రకారం, బిహార్ జనాభాలో 14.71 శాతం మంది మాత్రమే పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. వారికి రాజకీయంగా అవగాహన లేదు. అందుకే రాజకీయ పార్టీలు తక్కువ విద్యావంతులైన ఓటర్లను సద్వినియోగం చేసుకుని వారసత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నాయి." అని వికాస్ అభిప్రాయపడ్డారు.




**ఆర్జేడీ ఏమందంటే?**

ప్రస్తుత కాలంలో ఏదైనా రాజకీయ పార్టీకి చెందిన సాధారణ కార్యకర్త ఎన్నికల్లో పోటీ చేయడం గురించి ఆలోచించలేడనేది వాస్తవమని ఆర్జేడీ అధికార ప్రతినిధి మృత్యుంజయ్ తివారీ తెలిపారు. అదే సమయంలో, ఎన్నికల్లో గ్లామర్ అంతర్భాగంగా మారడంతో సాధారణ పార్టీ కార్యకర్తలకు పార్టీలు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల ఖర్చు పెరిగిపోవడంతో సాధారణ కార్యకర్తకు పోటీ అనేది అసమానంగా మారిపోయిందన్నారు.

**'వారికే బీజేపీ టికెట్లు ఇస్తుంది'**

మరోవైపు, బీజేపీ సంస్థాగతంగా పనిచేసిన నాయకులు, కార్యకర్తలు, ప్రజాసేవ చేయడానికి నిబద్ధత కలిగినవారికి మాత్రమే ప్రాధాన్యం ఇస్తుందని ఆ పార్టీ బిహార్ అధికార ప్రతినిధి నీరజ్ కుమార్ తెలిపారు. అందుకు పార్టీలో సంస్థాగతంగా పనిచేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉదాహరణగా తీసుకోవచ్చన్నారు. మోదీ ఎటువంటి బ్యాగ్రౌండ్లోకి రాజకీయాల్లోకి వచ్చారని గుర్తు చేసుకున్నారు.

## మళ్లీ ప్రమాదకర స్థాయిలో ఢిల్లీ వాయు కాలుష్యం



న్యూఢిల్లీ : దీపావళికి ముందు దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం రోజు రోజుకు తీవ్రమవుతోంది. స్థానికంగా వాయు నాణ్యత సూచీ దిగజారడంతో అనేక ప్రాంతాల్లో ఇది 400ల మార్కు దాటింది. ఇది అత్యంత తీవ్రమైన కాలుష్య కేటగిరిలోకి వస్తుంది. పండగ వేళ రాజధానిలో వాయు నాణ్యత భారీగా పడిపోవడంతో కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ఆందోళన వ్యక్తం చేసింది. అక్షరధామ్ ప్రాంతంలో వాయు నాణ్యత 426గా నమోదు అయ్యింది. ఈ సీజన్లో నగరంలో ఇదే అత్యధిక కాలుష్య స్థాయి అని సీపీసీబీ వెల్లడించింది. ఆనంద్ విహార్ ప్రాంతం 418 ఏక్యూఐతో తర్వాతి స్థానంలో ఉంది. పెరుగుతున్న కాలుష్య స్థాయులను అరికట్టడానికి ఇండియా గేట్ వద్ద వాటర్ స్ప్రింక్లర్లను మోహరించినట్లు కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఈ ప్రాంతంలో వాయు నాణ్యత 269గా నమోదైనట్లు తెలిపారు. రాజధానిలోని 38 వాయు పర్యవేక్షణ కేంద్రాలలో తొమ్మిది ఇప్పటికే అత్యంత పేలవమైన కేటగిరిలోకి వచ్చినట్లు తెలిపారు. ఆనంద్ విహార్లో (389), వజీర్పూర్ (351), జహంగీర్పురి (310), ద్వారక (310) ఏక్యూఐలతో అత్యంత ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయి. దిల్లీలో ఎంపీల నివాస సముదాయంలో భారీ అగ్నిప్రమాదం :శీతాకాలం సమీపిస్తుండడం, నగరంలో వాహన ఉద్గారాలు పెరగడం వల్ల కాలుష్యం పెరుగుదల తీవ్రమైనట్లు కాలుష్య నియంత్రణ అధికారులు పేర్కొన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో కాలుష్య స్థాయులు తీవ్రమైన జోన్లోకి ప్రవేశిస్తున్నందున నియంత్రణ చర్యలను ముమ్మరం చేస్తున్నామన్నారు. మరోవైపు దీపావళి పండగ నేపథ్యంలో పెద్ద మొత్తంలో టపాసులు కాల్చడం, పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనం వల్ల దేశరాజధానిలో వాయు నాణ్యత మరింత క్షీణించే అవకాశం ఉన్నట్లు ఎయిర్ క్వాలిటీ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ అంచనా వేసింది. ఇది మరింత క్షీణించకుండా నిరోధించేందుకు జీఆర్ఏపీ-1 నిబంధనలను వెంటనే అమలు చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించింది.

# ట్రంప్నకు వ్యతిరేకంగా నిరసనలు

● నోకింగ్ ప్రొటెస్ట్ పేరుతో ప్రదర్శనలు
● నిరసన చేపడుతున్న ప్రజలను వెక్కిరిస్తూ ట్రంప్ వ్యాఖ్యలు
● ఏఐ వీడియోలతో సామాజిక మాధ్యమంలో పోస్టులు పెట్టిన అధ్యక్షుడు ● విమానం నుంచి ప్రదర్శన కారులపై బురదను జారవిడుస్తున్న దృశ్యాలు ● ట్రంప్ వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లుతున్న అమెరికా వీధులు



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠిన విధానాలకు వ్యతిరేకంగా దేశ ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. లక్షల మంది రోడ్లపైకి వచ్చి నినాదాలు చేశారు . ఈ నిరసనలపై అమెరికా అధ్యక్షుడు తనదైన శైలిలో స్పందించారు. తనకు వ్యతిరేకంగా నిరసన చేపడుతున్న ప్రజలను వెక్కిరిస్తూ.. పలు ఏఐ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో ట్రంప్ తలపై కిరీటంతో రాజులాగా ఓ యుద్ధ విమానంలో వెళ్తున్నట్లు రూపొందించారు. అమెరికా వీధుల్లో ఆయనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న ఆందోళనకారులపై విమానం నుంచి బురదను జారవిడుస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.ఆందోళనకారుల్లో ట్రంప్ను తరచుగా విమర్శించే డెమోక్రటిక్ కార్యకర్త హ్యారీ సిస్సన్ ఉన్నట్లు రూపొందించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ షేర్ చేసిన మరో ఏఐ వీడియోలో ట్రంప్ కిరీటం, రాజ దుస్తులు ధరిస్తున్నట్లు ఉంది. అనంతరం ట్రంప్ ముందు నాన్సీ పెలోసి, ఇతర డెమోక్రటిక్ పార్టీ నేతలు మోకరిల్లుతున్నట్లు కనిపించింది.

**అమెరికా వీధుల్లో నో కింగ్స్ నిరసనలు**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠిన విధానాలకు వ్యతిరేకంగా 'నో కింగ్స్' పేరుతో న్యూయార్క్, వాషింగ్టన్ డీసీ, షికాగో, లాస్ఏంజెలెస్ సహా మొత్తం 50 నగరాల్లో ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. కెనడాతో పాటు బెర్లిన్, రోమ్, పారిస్, స్వీడన్లలోని యూఎస్ రాయబార కార్యాలయాల వెలుపల కూడా ట్రంప్నకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. అధికారం చేపట్టినప్పటి నుంచి ట్రంప్.. వలసల నియంత్రణ చర్యలు, విశ్వవిద్యాలయాలకు నిధులు తగ్గించడం, అనేక రాష్ట్రాల్లో నేషనల్ గార్డ్ దళాలు మోహరించడం వంటి అనేక నిర్ణయాలు తీసుకున్నారు.

# మహాగట్బంధన్తో పొత్తు లేదు

● బిహార్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ
● ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) ప్రకటన




పట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాగట్బంధన్ సీట్ల సర్దుబాటు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ క్రమంలో తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తున్నట్లు ఝార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) ప్రకటించింది. ఎన్డీఏ, మహాగట్బంధన్ కూటమిల్లో చాలా వైరుధ్యాలు ఉన్నాయని జేఎంఎం జనరల్ సెక్రటరీ సుప్రియో భట్టాచార్య తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్, ఆర్జేడీ కూటమితో పొత్తుపై సమీక్షిస్తామని శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పేర్కొన్నారు. "ఎన్డీఏ, మహాగట్బంధన్లో వైరుధ్యాలు ఉన్నాయి. చాలా స్థానాల్లో అంతర్గత పోరు ఉంది. రాష్ట్రంలో కూడా కూటమిని సమీక్షిస్తాం. ఎందుకంటే ప్రతిసారీ ద్రోహం జరుగుతుంది. వారు జేఎంఎం కార్యకర్తలను మోసం చేశాం. మేం ఎన్నికల్లో గెలిచి, జేఎంఎం అనుమతి లేకుండి బిహార్లో తదుపరి ప్రభుత్వం ఏర్పడకుండా చూస్తాం. 2019, 2024 ఝార?ండ్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్, ఆర్జేడీలకు మద్దతు ఇచ్చాం. అయినప్పటికీ ఆ పార్టీల నుంచి సరైన స్పందన రాలేదు. మిత్రపక్షం ఏమీ లేదు, శత్రువు శత్రువే. బిహార్లో స్వతంత్రంగా పోటీ చేయాలని పార్టీ నిర్ణయించింది. బిహార్లో ఆరు స్థానాల్లో తమ పార్టీ తరఫున అభ్యర్థులను నిలబెడుతున్నాం. పోటీ చేసే స్థానాల సంఖ్య 10కి పెరగవచ్చు" అని సుప్రియో భట్టాచార్య వెల్లడించారు. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉంది జేఎంఎం. బిహార్లో 12 స్థానాలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. అయినప్పటికీ సీట్ల సర్దుబాటు అంశం తేలకపోవడం వల్ల ఈ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు సిద్ధమైంది.బిహార్లో పాగా వేయాలని కసితో ఉంది 'మహాగట్బంధన్'. బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాటు ఇంకా పూర్తికాలేదు. గురువారం రాత్రి పొద్దుపోయాక 48 మంది అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. అయితే కూటమి ఉమ్మడి అభ్యర్థుల జాబితా మాత్రం ఇంకా పూర్తి కాలేదు. ఈ క్రమంలో జెఎంఎం ఒంటరిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించింది. మరోవైపు ఎన్డీఏ కూటమిలో ప్రధాన భాగస్వామ్యపక్షాలైన బీజేపీ, జేడీ(యూ) చెరో 101 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. ఎల్జేపీకి 29, హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం), రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం)లకు చెరో 6 సీట్లను ఇచ్చారు. జేడీయూ ప్రకటించిన 101 స్థానాల్లో ఓబీసీలు, ఆర్థికంగా వెనుకబడినవారికి 59 సీట్లు కేటాయించింది. మంత్రుల్లో దాదాపు అందరికీ టికెట్లు లభించాయి. ఓడిపోయిన ముగ్గురు ఎంపీలకూ టికెట్లు ఇచ్చారు. మహిళలకు 13 చోట్లే అవకాశం లభించింది. బిహార్ అసెంబ్లీకి గడువు 2025 నవంబర్ 22తో ముగియనుంది. దీంతో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిర్ణయించింది. నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ప్రస్తుతం బిహార్లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. తొలివిడతలో భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందుకు సంబంధించి నామినేషన్ స్వీకరణ తేదీ అక్టోబర్ 17కే ముగిసింది. 2020లో మూడు విడతల్లో పోలింగ్ జరగ్గా, 2015లో మాత్రం ఐదు విడతల్లో పోలింగ్ జరిగింది.

# జేఈఈ మెయిన్-2026

పరీక్షల షెడ్యూల్ విడుదల




న్యూఢిల్లీ : జేఈఈ మెయిన్ ) పరీక్షకు సన్నద్ధమవుతోన్న లక్షలాది మంది విద్యార్థులకు ఎన్టీఏ కీలక అప్డేట్ ఇచ్చింది. రెండు సెషన్లలో నిర్వహించే ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్ష కు సంబంధించి ఆదివారం షెడ్యూల్ను విడుదల చేసింది. జనవరి 21 నుంచి 30 మధ్య తేదీల్లో జేఈఈ మెయిన్ (సెషన్ 1), ఏప్రిల్ 1 నుంచి 10వ తేదీల మధ్య సెషన్ -2 పరీక్షలు నిర్వహించనున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. అయితే, ఈ పరీక్షలు జరిగే కచ్చితమైన తేదీలను తర్వాత ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. జేఈఈ మెయిన్ సెషన్ -1 పరీక్షకు ఈ నెల నుంచే ఆన్లైన్ దరఖాస్తులు వెబ్సైట్లో అందుబాటులోకి వస్తాయని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పేర్కొంది. సెషన్-2 పరీక్షకు జనవరి ఆఖరి వారం నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. దేశ వ్యాప్తంగా జరిగే ఈ పరీక్షకు భారీ సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యేలా ఎగ్జామ్ సిటీల సంఖ్యను పెంచేందుకు కృషిచేస్తున్నామని.. దివ్యాంగ అభ్యర్థుల అవసరాలను తీర్చడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు పేర్కొంది.

**ఈ డాక్యుమెంట్స్ అప్డేట్గా ఉన్నాయా?**

జేఈఈ (మెయిన్) 2026 పరీక్షను సజావుగా నిర్వహించడంలో భాగంగా అర్హత కలిగిన అభ్యర్థులంతా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకొనే ముందే అవసరమైన డాక్యుమెంట్లను అప్డేట్ చేసుకోవాలని ఎన్టీఏ ఇటీవల కోరిన విషయం తెలిసిందే. తద్వారా దరఖాస్తుల ప్రక్రియ, తదుపరి దశల్లో ఎదురయ్యే ఇబ్బందులు తప్పుతాయని, దరఖాస్తుల తిరస్కరణ, తదితర సమస్యలు తలెత్తకుండా ఉంటాయని పేర్కొంది.

ఆధార్: ఆధార్ కార్డులో పేరు, పుట్టిన తేదీ (పదో తరగతి సర్టిఫికెట్ ప్రకారం) సరిగా ఉండేలా అప్డేట్ చేసుకోండి. అలాగే, తాజా ఫొటోగ్రాఫ్, ఇంటి అడ్రస్, తండ్రి పేరు మీ కార్డులో అప్డేట్ అయి ఉండాలి.దివ్యాంగ అభ్యర్థులైతే. యూడీఐడీ కార్డు చెల్లుబాటవుతుంది. అయితే, రెన్యువల్ చేయించుకొని అప్డేట్గా ఉండటం తప్పనిసరి.కేటగిరీ సర్టిఫికెట్: కేటగిరీ సర్టిఫికెట్ (ఈడబ్ల్యూఎస్/ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ-ఎన్సీఎల్)ను చెల్లుబాటయ్యేలా అప్డేట్ చేసుకోండి.అలాగే, అభ్యర్థులు ఎప్పటికప్పుడు అధికారిక వెబ్సైట్లను చెక్ చేసుకోవాలని ఎన్టీఏ డైరెక్టర్ .

# భారత సరిహద్దు వరకు పరిగెత్తిస్తాం

## పాక్కు అఫ్గాన్ వార్నింగ్

పాక్టికా ప్రావిన్స్: కాల్పుల విరమణ ఒప్పందానికి ముందు పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ల మధ్య తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అఫ్గాన్ అంతర్గత వ్యవహారాలశాఖ డిప్యూటీ మంత్రి మహమ్మద్ నబి ఒమారి పాక్కు గట్టి హెచ్చరికలు చేశారు. ప్రత్యర్థి ఎలాంటి ఆక్రమణకు పాల్పడినా.. తమ దళాలు వారిని భారత సరిహద్దు వరకూ పరిగెత్తిస్తాయని వ్యాఖ్యానించారు.ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఒమారి ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం పాక్టికా ప్రావిన్స్పై పాక్ వైమానిక దాడులకు పాల్పడి.. పౌరుల ప్రాణాలు తీయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆ దేశంలోని సైనిక నాయకత్వాన్ని విమర్శించారు. ఆ దేశ సైనిక పాలన ఇతరుల ఇష్టాలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇటీవల ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్నకు సానుభూతిపరుడిలా మాట్లాడిన వీడియోల గురించి ప్రస్తావించారు.

**పాక్- అఫ్గాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం!**

కొన్ని రోజులుగా అఫ్గాన్- పాక్ సరిహద్దుల్లో ఘర్షణ వాతావరణం నెలకొంది. తొలుత అనుకున్న 48 గంటల కాల్పుల విరమణ పూర్తయిన వెంటనే అఫ్గాన్పై పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో ముగ్గురు యువ క్రికెటర్లతో సహా 10 మంది ప్రాణాలు కోల్పోయారు. దీన్ని అఫ్గాన్ తీవ్రంగా ఖండించింది.





"మనం శాస్త్రీయ దేశాన్ని నిర్మించాలంటే మన ప్రజలలో సైన్స్ స్ఫూర్తిని మరియు శాస్త్రీయ పద్ధతిని పెంపొందించాలి."

- అసిమా ఛటర్జీ



"ఆవిష్కరణ యొక్క ఆనందం ఖచ్చితంగా మనిషి మనస్సు అనుభవించగల అత్యంత సజీవమైనది."

- జి.ఎన్. రామచంద్రన్



"ఒక పక్షి తనకు సమాధానం ఉందని పాడదు, దానికి పాట ఉందని పాడుతుంది."

- సలీం అలీ

# గోదావరి జిల్లాలు బీజేపీ అడ్డా

## ఎపి బీజేపీ చీఫ్ పివిఎన్ మాధవ్



కాకినాడః గోదావరి జిల్లాల్లో బిజెపి కి 27శాతం ఓటింగ్ వచ్చి అనేక గెలుపులు నమోదు చేసిన చరిత్ర ఈ ప్రాంతంలో బిజెపి కి ఉందని ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ అన్నారు. కాకినాడ లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న అభినందన సభలో మాధవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లో ప్రతిపక్షాలు ఊహించని ఫలితాలు బిజెపి గతం లో నమోదు చేసింది.అదే ఫలితాలు కొనసాగించిందని మాధవ్ వివరించారు. భారతీయ జనతాపార్టీ లో పదవులు అలంకారం కాదు ఇది ఒక భాధ్యత అన్నారు.రాష్ట్రప్రధాన కార్యదర్శి పదవి పూర్తి స్థాయిలో పర్యటన,సంస్థాపరమైన పని లో పూర్తిగా నిమగ్నమై ఉండాలి. పని భారం కూడా అధికంగా నే ఉంటుంది అటువంటి భాధ్యతలు సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న కు ఇవ్వడం జరిగింది.బిజెపి లో సుదీర్ఘ కాలం పని చేయడమే కోరుకుంటే పదవులు రావు. లక్ష్మి ప్రసన్న గతంలో పార్టీ కి చేసిన సేవలు గుర్తు చేస్తు బ్రాహ్మణ సమాజం రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.ఇటీవల కాలం లో బ్రాహ్మణ సమాజం రాజకీయాలకు దూరంగా ఉంటోంది.బిజెపి లోకి రావాలని ఈ వేదిక ద్వారా పిలుపు ఇచ్చారు. బిజెపి జాతీయ వాద దృక్పథంతో ముందుకు వెళుతోంది అన్నారు.సోమువీర్రాజు సుధీర్ఘ కాలం పనిచేశారు రాష్ట్ర అధ్యక్షుడు గా పనిచేసి న విషయాన్ని గుర్తు చేశారు. పాకా సత్యనారాయణ రాజ్యసభ సభ్యుడు అయ్యారంటే సుదీర్ఘ కాలం పార్టీ లో పని చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎం పి లు దగ్గుబాటి పురంధేశ్వరి,పాకా వెంకట సత్యనారాయణ, ఎమ్మెల్యే డాక్టర్ పార్ధసారథి, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి,వేటుకూరి సూర్య నారాయణ రాజు, నిర్మలా కిషోర్,బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.భారతీయ జనతాపార్టీ లికాకినాడలి లిగోదావరి జిల్లా లు బిజెపి కి అడ్డా...ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్లి కాకినాడ ... గోదావరి జిల్లాల్లో బిజెపి కి 27శాతం ఓటింగ్ వచ్చి అనేక గెలుపులు నమోదు చేసిన చరిత్ర ఈ ప్రాంతంలో బిజెపి కి ఉందని ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ అన్నారు. కాకినాడ లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న అభినందన సభలో మాధవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లో ప్రతిపక్షాలు ఊహించని ఫలితాలు బిజెపి గతం లో నమోదు చేసింది.అదే ఫలితాలు కొనసాగించిందని మాధవ్ వివరించారు. భారతీయ జనతాపార్టీ లో పదవులు




అలంకారం కాదు ఇది ఒక భాధ్యత అన్నారు.రాష్ట్రప్రధాన కార్యదర్శి పదవి పూర్తి స్థాయిలో పర్యటన,సంస్థాపరమైన పని లో పూర్తిగా నిమగ్నమై ఉండాలి. పని భారం కూడా అధికంగా నే ఉంటుంది అటువంటి భాధ్యతలు సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న కు ఇవ్వడం జరిగింది.బిజెపి లో సుదీర్ఘ కాలం పని చేయడమే కోరుకుంటే పదవులు రావు. లక్ష్మి ప్రసన్న గతంలో పార్టీ కి చేసిన సేవలు గుర్తు చేస్తు బ్రాహ్మణ సమాజం రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.ఇటీవల కాలం లో బ్రాహ్మణ సమాజం రాజకీయాలకు దూరంగా ఉంటోంది.బిజెపి లోకి రావాలని ఈ వేదిక ద్వారా పిలుపు ఇచ్చారు. బిజెపి జాతీయ వాద దృక్పథంతో ముందుకు వెళుతోంది అన్నారు.సోమువీర్రాజు సుధీర్ఘ కాలం పనిచేశారు రాష్ట్ర అధ్యక్షుడు గా పనిచేసి న విషయాన్ని గుర్తు చేశారు. పాకా సత్యనారాయణ రాజ్యసభ సభ్యుడు అయ్యారంటే సుదీర్ఘ కాలం పార్టీ లో పని చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎం పి లు దగ్గుబాటి పురంధేశ్వరి,పాకా వెంకట సత్యనారాయణ, ఎమ్మెల్యే డాక్టర్ పార్ధసారథి, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి,వేటుకూరి సూర్య నారాయణ రాజు, నిర్మలా కిషోర్,బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనంకు అవకాశం

## ఈ ప్రభావంతో ఏపిలో ఓ మోస్తారు వర్షాలకు ఛాన్స్



అమరావతిః దక్షిణ అండమాన్ సముద్రం మరియు దానిని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతోంది. దీని ప్రభావంతో, 2025 అక్టోబర్ 21వ తేదీ నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఇది తదుపరి 48 గంటల్లో పశ్చిమ- వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ మధ్య బంగాళాఖాతం మరియు దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ మరియు యానాం మీదుగా దిగువ ట్రోపో ఆవరణములో తూర్పు మరియు ఈశాన్య గాలులు వీస్తున్నాయి. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం లలో నేడు రేపు తేలికపాటి డి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది .ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది .దక్షిణ కోస్తా లో నేడు రేపు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది.భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది .ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవిం అవకాశముంది .రాయలసీమలో నేడు రేపు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది.భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

## షబ్బీర్ మృతి పట్ల సీఎం విచారం

# హిందూ ముస్లింల ఐక్యతకు కృషి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జమియత్ ఉలేమా ఏ హింద్ ఉమ్మడి ఏపీ అధ్యక్షులు మౌలానా హాఫీజ్ పీర్ షబ్బీర్ అహ్మద్ మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. హిందూ-ముస్లిం ఐక్యతకు ఆయన శక్తివంచన లేకుండా కృషి చేశారని...మానవతావాదిగా ఆయన చేసిన సేవలు నిరుపమానం అని ముఖ్యమంత్రి కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు. మౌలానా షబ్బీర్ అహ్మద్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్టు సీఎం పేర్కొన్నారు.

# అమరావతికి ఓఆర్ఆర్ సొబగులు



- 12 ప్యాకేజీలుగా అంచనాలు
- 190 కిలోమీటర్ల నిడివిలో నిర్మాణం
- హైదరాబాద్ ఓఆర్ఆర్ కంటే ఎక్కువ పొడవు
- రూ.24,791 కోట్లతో ప్రణాళిక

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర రాజధాని అమరావతి చుట్టూ 190 కిలోమీటర్ల నిడివితో ఔటర్ రింగ్ రోడ్ నిర్మించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) నివేదిక (డీపీఆర్) సిద్ధం చేసి ఢిల్లీ ప్రధాన కార్యాలయానికి పంపింది. ప్రాజెక్ట్ మొత్తం వ్యయాన్ని రూ.24,791 కోట్లుగా అంచనా వేసింది. హైదరాబాద్ ఓఆర్ఆర్ పొడవు 158 కిలోమీటర్లు కాగా, అమరావతి ఓఆర్ఆర్ దాని కంటే 32 కిలో మీటర్లు అధికం, ఇది రాజధాని ప్రాంత అభివృద్ధిలో కీలకంగా మారనుంది.

**12 ప్యాకేజీలుగా అమలు :** ఈ నిర్మాణాన్ని 12 ప్యాకేజీలుగా చేపట్టనున్నారు. ప్రతి ప్యాకేజీకి వేర్వేరు దశల్లో టెండర్లు పిలవనున్నారు. ఈ రింగ్‌రోడ్ మొత్తం ఆరు వరుసల ప్రధాన మార్గంతో, రెండు వైపులా సర్వీస్ రోడ్లతో కలిపి నిర్మించనున్నారు. ప్రతి వైపు రెండు వరుసల సర్వీస్ రోడ్లు ఉండటం మొత్తం పది వరుసల రహదారి నిర్మాణం అవుతుంది.

**140 మీటర్ల వెడల్పుతో భూసేకరణ:** ఓఆర్ఆర్ కోసం 140 మీటర్ల వెడల్పుతో భూసేకరణ చేపట్టనున్నారు. మొత్తం 190 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ జరుగుతోంది. ఈ భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1,000 కోట్లు కేటాయించనున్నది.

**కృష్ణానదిపై రెండు భారీ వంతెనలు :** ప్రాజెక్ట్‌లో భాగంగా కృష్ణా నదిపై రెండు ఆరు వరుసల వంతెనలు నిర్మించనున్నారు. మొదటి వంతెన మున్నలూరు వద్ద 3.15 కిలోమీటర్ల మేర, రెండవ వంతెన మున్నంగి వద్ద 4.8 కిలోమీటర్ల మేర ఉంటుంది. ఈ వంతెనల నిర్మాణం పూర్తయితే గుంటూరు, విజయవాడ, తెనాలి ప్రాంతాల మధ్య రవాణా మరింత సులువు అవుతుంది.

**గంగినేనిపాలెం వద్ద :** రెండు టన్నెల్స్: ఔటర్ రింగ్ రోడ్ మార్గం గంగినేనిపాలెం అటవీ ప్రాంతం గుండా వెళ్లనుంది. అక్కడి కొండ ప్రాంతం కారణంగా రెండు టన్నెల్స్ నిర్మించాలని నిర్ణయించారు. వాటిలో ఒకటి 1.64 కిలోమీటర్లు, మరొకటి 2.68 కిలోమీటర్ల పొడవుతో నిర్మించనున్నారు. ఈ టన్నెల్స్ ద్వారా రహదారి నేరుగా కొనసాగుతుందని, పర్యావరణానికి ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రణాళిక సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు.రాజధానిని అనుసంధానించే స్పర్ రోడ్లు : రాజధాని అమరావతి ప్రాంతాన్ని ఓఆర్ఆర్‌తో అనుసంధానం చేయడానికి రెండు స్పర్ రోడ్లు నిర్మించనున్నారు.

**మొదటి స్పర్ రోడ్:** తెనాలికి సమీపంలోనుంచి ప్రారంభమై కాజా టోల్ ప్లాజా వద్ద విజయవాడ బైపాస్ వరకు కొనసాగుతుంది. మొత్తం పొడవు 17.5 కిలోమీటర్లు. ఇది ఆరు వరుసలతో నిర్మించనున్నారు.రెండవ స్పర్ రోడ్: నారాకోడూరు సమీపం నుంచి గుంటూరు శివారులోని బుడంపాడు వరకు ఉంటుంది. మొత్తం 5.20 కిలోమీటర్ల పొడవు. ఇది నాలుగు వరుసల రహదారిగా రూపొందించనున్నారు. ఎన్‌హెచ్‌ఏఐ పరిశీలనలో ప్రాజెక్ట్: డీపీఆర్‌లోని అన్ని ప్రతిపాదనలను ఎన్‌హెచ్‌ఏఐ ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. అమరావతి ఓఆర్ఆర్ ప్రాజెక్ట్ ద్వారా భవిష్యత్తులో రాజధాని పరిసర ప్రాంతాలకు ఉత్తమ రహదారి కనెక్టివిటీ లభించనుంది. ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి అయితే రాజధాని రవాణా వ్యవస్థకు కొత్త రూపురేఖలు ఏర్పడతాయి. అదేవిధంగా, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఇది ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది.రాష్ట్ర ప్రభుత్వంపై రూ.3,117 కోట్ల భారం : మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.24,791 కోట్లు కాగా, అందులో రాష్ట్ర ప్రభుత్వంపై సుమారు రూ.3,117 కోట్ల భారం పడనుంది. భూసేకరణ, సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలకు రాష్ట్రం సహకరిస్తుంది. ప్రాజెక్ట్ ఆమోదం పొందిన వెంటనే దశలవా రీగా 12 ప్యాకేజీలుగా నిర్మాణం కొనసాగనుంది.

# డిజిటల్ పంటల సర్వేకు వెసులుబాటు

- ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం
- ఈపంట" నమోదులో బీడు భూములు, సర్వేకి వీలుకాని భూకమతాలకు మినహాయింపు : డా . మనజీర్ జిలానీ సమూన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈపంట నమోదును మరింత వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కొన్ని సవరణలు చేసిందని వ్యవసాయ శాఖ సంచాలకులు డా. మనజీర్ జిలానీ సమూన్ తెలిపారు. ఈ సర్వే నుండి ఆక్వా సాగు, సర్వే చేయడానికి వీలుబడని, సాధ్యం కాని కాలువలు , రోడ్లు , భవనాల భూకమతాలను, బీడు భూములను , వ్యవసాయేతర భూకమతలను సర్వే నుండి మినహాయించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ 2.92 కోట్ల భూకమతాలను రైతు సేవా కేంద్రం వారీగా డౌన్ లోడ్ చేయటం జరిగిందని తెలిపారు. జూలై 15 న ప్రవేశపెట్టిన ఈ పంట యాప్ ద్వారా ఇప్పటివరకు 1.59 కోట్ల భూ కమతాలను నమోదు చేసిందన్నారు. .మిగిలిన 1.33 కోట్ల భూ కమతాలలో ఎక్కువ భాగం సర్వే కి వీలు పడని,సాధ్యం కాని కమతాలగా ఉండి,స్వల్ప పరిమాణంలోనే వ్యవసాయ సాగు కమతాలు ఉన్నాయని తెలిపారు. ఈ నెల 16 న కేంద్ర ప్రభుత్వ అగ్రిస్టాక్ అధికారి రాజీవ్ చావ్లాతో రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనకు అనుగుణముగా సాగులో లేని వ్యవసాయేతర భూకమతాలను నిరోధిస్తూ బ్లాక్ చేసుకునే అవకాశం ఇచ్చారని తెలిపారు.ఈ పంట లో నమోదు కార్యక్రమము నకు గడువు ఈనెల 30 తేదీ లోపు తప్పనిసరిగా ముగించాలని తెలిపారు. సవరించిన మార్గదర్శకాలను క్షేత్ర స్థాయిలోని వ్యవసాయ అధికారులకు. రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలియచేసి గడువులోపు పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# దీపావళిని సురక్షితంగా జరుపుకోండి

## బాణాసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి

కడప: దీపావళి పండుగ సందర్భంగా కాల్చే బాణాసంచా విషయం లో జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా కంటి విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎల్ వీ పీ ఈ ఐ వైద్యులు డాక్టర్ కావ్య మాధురి బెజ్జంకి సూచించారు. దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా కాల్చే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆదివారం కడపలోని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల రాజశేఖర్ రెడ్డి చౌదరి క్యాంపస్ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అత్యవసర సేవల ఇంచార్జి డాక్టర్ కావ్య మాధురి బెజ్జంకి మాట్లాడుతూ ముఖ్యంగా భద్రతతో కూడిన దీపావళిని సురక్షితంగా జరుపుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ పండుగలో అత్యంత ఆనందంతోపాటు ప్రమాదం కూడ పొంచి ఉందని గమనించాలి అన్నారు.ఒకవేళ ప్రమాదవశాత్తు కంటికి గాయం అయితేతీసుకోవలసిన జాగ్రత్తలపై ఆమె సూచించారు. కంటికి గాయమైతే సున్నితంగా శుభ్రం చేసి, కంటిలో ఏదైనా నలకలు ఉంటే, వాటిని శుభ్రమైన నీరు లేదా సెలైన్ తో శుభ్రం చేయాలి తప్ప కంట్లో నలకలు తొలగించటానికి ఇంట్లో ఏదైనా ఇతర పదార్థాలను ఉపయోగించరాదు అన్నారు. గాయపడిన కన్ను మూసి ఉంచాలి మరియు గాయపడిన వ్యక్తిని వెంటనే కంటి సంరక్షణా నిపుణులు వద్దకు తీసుకువెళ్ళాలి అన్నారు. గాయపడిన కాంతిని రుద్దటం నలపటం చేయకూడని ఇది గాయాని మరింత తీవ్రం చేస్తుంది అన్నారు. నేత్ర వైద్యుల పర్యవేక్షణ లేకుండా ఇంటి వైద్యం చేయటం మానుకోవాలని, దీనివలన ఒకోసారి చూపు కోల్పోవలసి వస్తుంది అన్నారు. కంటికి గాయం అయిన వ్యక్తి చేత డ్రైవింగ్ చేయించకూడదు అన్నారు. దీపావళి టపాకాయలను అధీకృత తయారీదారులు నుండి మాత్రమే కొనుగోలు చేయాలని, వాటిని పిల్లలకు అందకుండా, గ్యాస్ సిలెండర్, ఆయిల్ డబ్బాలు లేదా మండే స్వభావమున్న పదార్థాలకు దూరంగా ఉంచాలన్నారు. పిల్లలు టపాకాయలు కాలుస్తున్నపుడు పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలని, బాణాసంచాను బహిరంగ ప్రదేశంలో మాత్రమే దూరంగా ఉండి కాల్చాలి అన్నారు. కళ్ళకు కళ్ళజోడు ధరించటం మరియు లూజుగా ఉండే సిల్క్ వస్త్రాలు ధరించకపోవటం మంచిదన్నారు. టపాకాయలు కాల్చే ప్రదేశంలో రెండు బకెట్లలో చల్లని నీరు ఉంచుంచటం



చేయాలని, టపాసులు చేతితో పట్టుకుని కాల్చరాదు. పేలని టపాకాయ మీదకు వంగి ఊద వద్దు. కొవ్వొత్తులు, దీపపు ప్రమిదలు వగైరాకు బానాసంచాను దూరంగా ఉంచాలన్నారు.

దీపావళిని సురక్షితంగా మరియు ఆనందదాయకంగా జరుపుకోవలని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల అందరికి శుభాకాంక్షలు తెలియచేస్తుందన్నారు. ప్రజలు ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొంటే కడప ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్లు0856 2350600, 95158 89641 లలో సంప్రదించాల్సిందిగా కోరారు.

# నిందితుడికి మంత్రి ఆశ్రయం ఇవ్వడమా?

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: సిమెంటు కంపెనీలకు బెదిరింపుల వ్యవహారంలో నిందితుడిగా ఉన్న మాజీ ఓఎస్డీ సుమంత్.. మంత్రి కొండా సురేఖ ఇంట్లో ఎందుకు ఉన్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. నింది తుడికి ఆశ్రయం ఇవ్వడం సరైందేనా? నిలదీశారు. "మంత్రి ఇంటికి వెళ్లేందుకు పోలీసులకు ఎవరు ఆదేశాలు ఇచ్చారు? నిందితుడిని కొండా సురేఖ కారులో తీసుకెళ్తే చర్యలు తీసుకోరా? ఈ అంశంలో అసలేం జరిగింది.. ఎక్కడ సెటిల్మెంట్ జరిగింది? మంత్రి కుమార్తె ఏకంగా సీఎంపైనే ఆరోపణలు చేస్తే వివరణ ఎందుకు ఇవ్వలేదు?" అని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు.

# మహిళలకు రూ.2500 ఇవ్వండి



- అదొక్కటి చేస్తే ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లే
- సన్న బియ్యం ఇస్తా అని చెప్పలేదు కానీ ఇస్తున్నాం

సీఎం రేవంత్‌కు తెలిపిన : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఎంపీ వీహెచ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మహిళలకు రూ.2500 ఇవ్వండి సీఎం గారు.. అదొక్కటి చేస్తే ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లే' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీనియర్ నేత వి.హనుమంతరావు కోరారు. మహిళలు కూడా అడుగుతున్నారని, జర అదొక్కటి చేయండి అని విజ్ఞప్తి చేశారు. సన్న బియ్యం ఇస్తా అని చెప్పలేదు కానీ ఇస్తున్నామన్నారు. దేశంలో కులగణన చేసిన ఏకైక సీఎం రేవంత్ రెడ్డి ఒక్కడే అని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం కొట్లడదాం అని వీహెచ్ చెప్పుకొచ్చారు. చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ కార్యక్రమానికి సీఎం రేవంత్ హాజరైన సందర్భంగా వీహెచ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ 'అవార్డు గ్రహీత సల్మాన్ ఖుర్షీద్ ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లలో కీలక పాత్ర పోషించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం సీఎం రేవంత్ ప్రయత్నం చేస్తున్నారు. జీవో 9 షెడ్యూల్లో చేర్చాలి అంటే.. పార్లమెంట్లో ఆమోదం ఉండాలి. అది చేయాల్సిన బీజేపీ ఇప్పుడు డ్రామాలు చేస్తుంది. బీఆర్ఎస్, బీజేపీలు డ్రామాలు చేస్తున్నాయి. రేషన్ కార్డులు, సన్న బియ్యం అందరికీ ఇస్తున్నారు. యంగ్ ఇండియా స్కూల్స్ లో కూడా అన్ని వర్గాలను ఒకే దగ్గర చదివేలా చేస్తుంది ప్రభుత్వం' అని చెప్పారు.

# హైదరాబాద్‌లో మెట్రో స్టేషన్ వద్ద బుల్లెట్ కలకలం




తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్లోని మెట్రో స్టేషన్లో ఓ ప్రయాణికుడి వద్ద బుల్లెట్ లభించడం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. బిహార్కు చెందిన మహమ్మద్ అనే యువకుడు మూసాపేట ప్రగతినగర్లో ఉంటూ ఫ్యాబ్రికేషన్ వర్క్ చేస్తున్నాడు. శనివారం రాత్రి ఓ బ్యాగ్తో మూసాపేట మెట్రో స్టేషన్కు వచ్చాడు. సాధారణ స్కానింగ్లో భాగంగా భద్రతా సిబ్బంది తనిఖీలు చేశారు. మహమ్మద్ వద్ద అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు బీప్ శబ్దం రావడంతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. అతడిని మరింత క్షుణ్ణంగా తనిఖీ చేయగా 9 ఎంఎం బుల్లెట్ లభించింది. దీనిపై కూకట్పల్లి పోలీసులకు మెట్రోస్టేషన్ సిబ్బంది ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోండి

## కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరిక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్షా మార్గదర్శకత్వంలో కేంద్ర సంస్థలు మావోయిస్టు నిర్మూలనకే పరిమితం కావడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. అవినీతి, నేరం, ఉగ్రవాద సం బంధాల నెట్వర్కు సైతం వెలికితీస్తున్నాయని చెప్పారు.

మావోయిస్టులకు మద్ద తిస్తున్న నేతలు సాయుధ వర్గాలతో సంబంధాలను తెంచుకోవాలని కోరారు. ఈ మేరకు 'ఎక్స్'లో బండి సంజయ్ సంచలన పోస్ట్ పెట్టారు. "రాజకీయ రంగస్థలంలో ప్రజాస్వామ్యం గురించి వల్లెవేస్తూ.. మావోయిస్టులకు మద్దతిస్తున్న నేతలారా.. ఇదే మా హెచ్చరిక. సాయుధ వర్గాలతో సంబంధాలను తెంచుకోండి. లేనిపక్షంలో మీ గుట్టు బయటపడుతుంది. దేశభద్రతకు ముప్పుగా పరిణమించే వాళ్లు ఎవరైనా సరే తప్పించుకోలేరు. కేంద్ర సంస్థలు కఠిన చర్యలు తీసుకోబోతున్నాయి. అంతర్గత భద్రత విషయంలో రాజీలేదు. తప్పువైపు నిలబడే వారెవరైనా సరే.. పడిపోక తప్పదు" అని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్ర బంద్‌తో చరిత్ర సృష్టించాం



- బంద్‌ను చూసైనా ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించాలి
- దీపావళి తర్వాత బీసీ జేఏసీ ఉద్యమ కార్యచరణను ప్రకటిస్తాం
- రాష్ట్ర బంద్‌కు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన అఖిలపక్ష పార్టీలకు, సామాజిక ఉద్యమ శక్తులకు ధన్యవాదాలు
- ఓయూలో జరిగిన మీడియా సమావేశంలో : జాజుల శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ నిన్న 18వ తేదీన ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ కనీవినీ ఎరుగనిగితో విజయవంతం అయిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీలు ఇచ్చిన మొట్టమొదటి దిగ్విజయంగా కొనసాగి చరిత్ర సృష్టించిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు .ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజ్ వద్ద బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వివిధ బీసీ సంఘాల నేతలతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన రాష్ట్ర బంద్ ఒక ట్రైలర్ మాత్రమేనని, బీసీ రిజర్వేషన్ల కు రాజ్యాంగబద్ధత కల్పించే వరకు తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు నిన్నటి రాష్ట్ర బంద్ చూసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ ప్రక్రియకను మొదలుపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు . దీపావళి పండుగ తర్వాత బీసీ జేఏసీ సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు బీసీ బంద్ కు అడగగానే మద్దతు ఇచ్చిన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, టీజేఎస్, సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, సేవాలాల్ సేన, ఆదివాసి సంఘం, ఆమ్ ఆద్మీ , అరుణోదయ, మావోయిస్టు పార్టీ, శివసేన, ఓయూ విద్యార్థి జేఏసీ, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ, బీసీ ఉద్యోగ సంఘాలు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ, తెలంగాణ జాగృతి, బీసీ న్యాయవాదులు జేఏసీ, మన ఆలోచన సాధన సమితి, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం, ఏపీ బీసీ సంక్షేమ సంఘం, బీసీ కుల సంఘాల జేఏసీ, తదితర పార్టీలకు, సామాజిక ఉద్యమ శక్తులకు, ప్రజా సంఘాలకు, మీడియా అధిపతులకు అలాగే ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు, వర్తక వాణిజ్య వ్యాపారులకు, పోలీసులకు శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . బీసీ బంద్ లో ప్రత్యక్షంగా పాల్గొని క్రియాశీలకంగా పనిచేసిన 33 జిల్లాల బీసీ ఉద్యమ శ్రేణులకు, బీసీ కుల సంఘాల నేతలకు అభినందనలు,ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో సామాజిక న్యాయం కోసం, హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు . ఈ సమావేశంలో ఓయూ బీసీ విద్యార్థి సంఘం ఇంచార్జ్ బొల్లెపల్లి స్వామి గౌడ్, రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు కేపీ మురళీకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కానకాల శ్యాం కురుమ, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దిటి మల్లయ్య బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ గౌడ్ బీసీ నేతలు గూడూరు భాస్కర్ మేరు, లింగం గౌడ్, నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కవిత దంపతులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఈ నెల 25 నుంచి 'జాగృతి జనం బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. నాలుగు నెలలపాటు సాగనున్న ఈ కార్యక్రమం విజయవంతం కావాలని తిరుమల శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. భర్త అనిల్తో కలిసి ఆది వారం తిరుమలకు వచ్చిన కవిత.. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు తితిదే అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో కవిత దంపతులకు పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
సోమవారం
20 అక్టోబర్ 2025




# జీవితాలకు వెలుగునిచ్చే దీపావళి

"తమసోమా జ్యోతిర్గమయ,
అసతోమా సద్గమయ,
మృత్యోర్మా అమృతంగమయ'

**ఆశ్వయుజ మాసం అంటేనే విజయమాసం. ఈ మాసం ప్రారంభమే.. దసరా శరన్నవరాత్రులతో ప్రారంభమవుతుంది. బాగా గమనిస్తే.. అధర్మంమీద ధర్మం విజయం సాధించిన మాసం. ఈ మాసం ప్రారంభంలో జగజ్జనని దుర్గమాత వీరవిహారంతో నర్తించి మహిషాసుర సంహారం చేసి విజయ శంఖారావం మోగిస్తే.. మాసాంతంలో చతుర్దశి నాడు శ్రీకృష్ణుడు నరకాసుర సంహారం చేసి విజయదుందుభి మోగిస్తాడు. ఇలా లోకకంటకులుగా మారిన ఇద్దరు రాక్షసుల సంహారంతో సర్వలోకాలూ విజయ గర్వంతో ఆనంద దీపాలు వెలిగించిన రోజు దీపావళి పండుగ రోజు. పెద్ద చిన్న పేద ధనిక తారతమ్యం లేకుండా అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ దీపావళి పండుగ .**

దివాలీ అను పదము దీపావళి అనే పదము నుండి తయారైనది. దీపావళి ఈ పదము దీప ం ఆవళి (వరుస ) ఇలా తయారైనది. దీనికి అర్థము, దీపముల వరుస. దీపావళికి అన్నిచోట్లలో దీపాలను వెలిగిస్తారు. రావణ సంహారం తర్వాత శ్రీరాముడు సీతాసమేతుడై ఈ దీపావళి రోజే అయోధ్యకు తిరిగి వచ్చాడు. శ్రీరాముడు సీతా సమేతంగా రావడంతో అయోధ్యానగర ప్రజలు అందరూ దీపాల వరుసలతో సీతారాములకు స్వాగతం పలికి ఆనందోత్సాహంతో, సంతోషంతో సంబురాలు చేశారు.. బాణాసంచాలు కాల్చారు. అలాగే.. పంచపాండవులు అజ్ఞాతవాసం ముగించుకుని దీపావళి పండుగ రోజే హస్తినకు చేరుకున్నారు.

అంతే కాకుండా వామనుడు బలిచక్రవర్తిని పాతాళానికి పంపినది కూడా ఈ దీపావళి రోజునే. అయితే బలిచక్రవర్తి ఈ దీపావళి పండుగ రోజున భూమి మీదకు వచ్చి ప్రజలను తనివితీరా చూసుకుంటారని కేరళ రాష్ట్ర ప్రజల విశ్వాసం. అందుకే కేరళ రాష్ట్రీయులు ఈ దీపావళి పండుగను బలి అమావాస్యగా జరుపుకుంటారు. మరో విశేషమేమిటంటే.. షట్చక్రవర్తుల్లో ఒకరైన విక్రమార్కుడు ఈ దీపావళి పండుగ రోజే పట్టాభిషిక్తుడయ్యాడు. అలాగే తొలి తెలుగు రాజైన శాలివాహనుడు కూడా ఈ దీపావళి పండుగ రోజే విక్రమార్కుడిని ఓడించి ఆంధ్ర సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఇలా ఇన్ని కారణాలు ఉండటం వల్ల దీపావళి పండుగ అంటేనే ఒక ఎమోషన్, క్రేజ్.

దీపావళిని మనం అనేక సంప్రదాయ కారణాల వల్ల జరుపుకుంటాము, కాని పురాణాల ప్రకారం దీన్ని "నరక చతుర్దశి" అని అంటారు. నరాకాసురుడు అనే ఒక క్రూరమైన రాక్షసుడిని కృష్ణుడు ఈ రోజునే సంహరించాడు. అందువల్లనే ప్రతి సంవత్సరం ఈ రోజున ఈ పండుగను ఇంత ఘనంగా జరుపుకుంటారు. చెడు అంటే అది రాక్షసుల రూపంలోనే ఉండాలని లేదు. నిరాశా నిస్పృహలు, వ్యాకుల పడటం, నిరుత్సాహ పడటం మీరు చూడని రాక్షసుల కంటే మీ జీవితానికి ఎక్కువ నష్టాన్ని కలిగిస్తాయి. దీపావళి పండుగ మీ జీవితంలోని అన్ని ప్రతికూల విషయాలను సంహరించాలనే విషయాన్ని గుర్తుచేస్తుంది.

ఈ పండుగ ఎన్నో విధాలుగా మనకు ముఖ్యమైంది. ఈ రోజున ఎవరికైనా డబ్బులు అవసరమైతే లక్ష్మి దేవి వస్తుందని అని అంటారు. ఎవరికైనా ఆరోగ్యం కావాలంటే శక్తి వస్తుంది. ఎవరికైనా జ్ఞానం కావాలంటే సరస్వతి వస్తుంది. ఇవన్నీ మీ శ్రేయస్సుకు సోపానాలని కథల రూపంలో చెప్పటమే.

భారతీయ సంప్రదాయంలో సంవత్సరంలో ప్రతీ రోజు ఏదో ఒక పండుగ జరుపునే వారు %-% సంవత్సరంలోని 365 రోజులు కూడా పండుగే %-% ఎందుకంటే పండుగ అనేది మీ జీవితాన్ని ఉత్సాహమైన, ఆనందభరితమైన స్థితికి తీసుకువచ్చే ఒక సాధనం. ఈ రోజుల్లో జనాలు కేవలం ఎనిమిది లేక పది పండుగలు మాత్రమే సంవత్సరం మొత్తంలో జరుపుకుంటున్నారు ఎందుకంటే మనం ఇప్పుడు ఆఫీసుకు వెళ్ళాలి లేదా రోజువారీగా ఏదో ఒక పని చేయాలి. దురదృష్టవశాత్తూ పండుగాలంటే మీకు ఆఫీసు నుంచి సెలవు దొరుకుతుంది, మీరు ఏ మధ్యానానికో నిద్ర లేస్తారు. ఆ తర్వాత మీరు కడుపు పట్టనంత తిని, సినిమాకి వెళ్ళటమో లేక ఇంట్లోనే టీవి చూడటమో చేస్తారు. ఇంతకుముందు ఇలా ఉండేది కాదు. ఒక పండుగ అంటే ఊరంతా కలిసి ఒక ఉత్సవంగా చేసుకునేవారు. ఈ సంప్రదాయాన్ని తిరిగి జనాలలో తీసుకురావటానికి ఈశా నాలుగు ముఖ్యమైన పండుగలు జరుగుపుకుంటుంది : పొంగల్ లేదా మకర సంక్రాంతి, మహాశివరాత్రి, దసరా ఇంకా గురు పౌర్ణమి. ఇప్పుడు మనం ఇలా చేయకపోతే మన తరువాత తరం వచ్చేసరికి వాళ్ళకి పండుగ అంటే ఏమిటో తెలియదు. వాళ్ళు కేవలం తినటం,నిద్రపోవటం, వేరే మనిషి గురించి పట్టించుకోనే స్వభావం లేకుండానే వాళ్ళు పెరుగుతారు. భారతీయ సంస్కృతిలో మనల్ని ఉత్తేజంగా, ఉత్సాహంగా ఉంచటానికే ఎన్నో విధాలుగా ఈ అంశాలను జోడించారు. మన జీవితాన్ని ఒక పండుగలా జీవించాలన్నదే దీని వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం. మీరు జీవితంలో ప్రతీ దాన్ని ఒక పండుగలా జరుపుకుంటే మీరు మీ జీవితంలోని అన్ని విషయలల్లో పూర్తిగా నిమగ్నం అవుతారు. ఇప్పుడు చాలా మంది మనుషులతో వచ్చిన సమస్య ఏమిటంటే ఏదైనా ముఖ్యమైనదని వాళ్ళు అనుకుంటే మరీ ఎక్కువ సీరియస్ గా అయిపోతారు. ఏదైనా ముఖ్యమైనది కాదని అనుకుంటే వాళ్ళు దాని పట్ల నిర్లక్ష్యంగా ఉంటారు %-% దానిపై అవసరమైన ధ్యాస ఉంచరు. భారతదేశంలో ఎవరైనా "అతను సీరియస్ గా ఉన్నాడు" అని అంటే దానర్థం అతని తదుపరి అడుగు ఎక్కడికో మీకు తెలుసు. చాలా మంది ఇలాంటి సీరియస్ పరిస్థితిలో ఉన్నారు. వాళ్ళకు ముఖ్యమైన విషయం అనిపించినదాన్ని మాత్రమే పట్టించుకుంటారు. మిగతా జరుగుతున్న విషయాల గురించి వాళ్ళకు అసలు ఏమీ తెలీదు, ఎందుకంటే వాళ్ళు సీరియస్ అని అనిపించని విషయం గురించి కొంచెం కూడా సంలగ్నత, అంకిత భావం చూపించరు. ఇదే వచ్చిన సమస్యంతా కూడా. ఒక మార్గం ఇంకా జీవిత రహస్యం ఏమిటంటే, ప్రతీదాన్నీ మరీ ఎక్కువ సీరియస్గా చూడకుండా, అయినా కూడా పూర్తిగా నిమగ్నమై ఉండటమే %-% ఇది ఒక ఆట లాంటిది. అందువల్లనే జీవితంలోని ముఖ్యమైన విషయాలను ఒక పండుగలా జరుపుకునేది, మీకు ఈ విషయం అర్థం అవ్వటానికే.

దీపావళి ముఖ్య ఉద్దేశం, మీ జీవితంలో ఆ పండుగ వాతావరణం తీసుకురావటమే %-% అందుకే ఈ టపాసులు కూడా, మీలో కూడా కొంచం ఉత్తేజాన్ని కలిగించటానికే! ఈ ఒక్కరోజు ఆనందించి ఇక దాని గురించి మర్చిపోవటం దాని ఉద్దేశం కాదు. మీరు ఒక తడిచిన తారాజువ్వ అయితే మీకు రోజూ బయటనుంచి నిప్పు కావాలి. లేకపోతే ఇలా మీలో ప్రతీ రోజూ జరగాలి. మనం అలా కూర్చుంటే మన ప్రాణ శక్తి, గుండె, మనస్సు, శరీరం ఒక తారాజువ్వలా ఎగిసిపడాలి.



## దీపావళి రోజు కొనల్సినవి ఇవే



మన దేశంలో అత్యంత ఇష్టంగా జరుపుకునే పండగలో దీపావళి ఒకటి. చిన్నా పెద్దా అని తేడా లేకుండా అందరం ఆనందంగా గడుపుతూ ఎంజాయ్ చేస్తాం.. ఇంత చేసినా మనం దీపావళి రోజు అసలు కొనాల్సిన వస్తువులు ఏంటి అనేది మాత్రం మనలో చాలా మందికి తెలియదు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**నల్ల పసుపు:**దీపావళి రోజున నల్ల పసుపునకు కూడా ఎంతో ప్రాముఖ్యం ఉన్నది. పూజ సమయంలో లక్ష్మీదేవి ముందు నల్ల పసుపు ఉంచి, పూజ అనంతరం దానిని సురక్షితమైన స్థలంలో లేదా డబ్బు వద్ద ఉంచితే ఇంట్లో ఆర్థిక సంతోషం ఉంటుంది.

**భీమసేని కర్పూరం :** భీమసేని కర్పూరం సాధారణ కర్పూరం కన్నా గాఢమైన వాసన కలిగి ఉంటుంది. దీపావళి రోజు దీన్ని వెలిగించడం ద్వారా ఇంట్లోని ప్రతికూల శక్తి తొలగిపోయి సానుకూల శక్తి పెరుగుతుందని నమ్మకం. ఈ కర్పూరాన్ని పూజలో ఉపయోగించడం వల్ల లక్ష్మీదేవి ప్రసన్నమవుతుందని, సంపద, శ్రేయస్సు ఇంట్లో నిలుస్తాయని భావిస్తారు.

**ఉప్పు :** దీపావళి రోజున ఎనిమిది కిలోల ఉప్పు కొనడం కూడా శుభప్రదంగా భావిస్తారు. ఉప్పు ప్రతికూల శక్తిని గ్రహించే శక్తి కలిగి ఉండటంతో దీపావళి రోజున కొన్న ఉప్పును ఇంటి ముఖ్య ద్వారం వద్ద ఉంచడం ద్వారా ఇంట్లో సానుకూల వాతావరణం కొనసాగుతుందని విశ్వసిస్తారు. ఈ దీపావళి పండుగకు ఈ మూడు వస్తువులను కొనుగోలు చేసి, వాటిని సరిగ్గా వినియోగించడం ద్వారా లక్ష్మీదేవి అనుగ్రహం, సంపద, శ్రేయస్సు సంపాదించవచ్చునట.

## పూజకు శుభ సమయం



దృక్ పంచాంగం ప్రకారం.. ఆశ్వయుజ మాసం 2025 అమావాస్య తిథి అక్టోబర్ 20వ తేదీ సాయంత్రం 3.44 గంటలకు ప్రారంభమవుతుంది. అక్టోబర్ 21వ తేదీ సాయంత్రం 5.54 గంటలకు ముగుస్తుంది. కాబట్టి అక్టోబర్ 20వ తేదీన సోమవారం రోజు దీపావళి పండుగ జరుపుకోవాల్సి ఉంటుంది. ఈరోజునే లక్ష్మీ పూజ ఆచరిస్తారు. ఇక లక్ష్మీ పూజ ఆచరించడానికి సాయంత్రం 7.08 గంటల నుంచి 8.18 గంటల వరకు శుభ ముహూర్తం ఉంది. అలాగే.. ప్రదోష కాలం సాయంత్రం 5.46 గంటల నుంచి రాత్రి 8.18 గంటల వరకు.. అదే వృషభ కాలం రాత్రి 7.08 నుంచి 9.03 గంటల వరకు ఉంటుంది.

## వాయు కాలుష్యాన్ని ఎలా ఎదుర్కోవాలంటే..



దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో గాలి కాలుష్యం అనేది ఒక తీవ్రమైన సమస్యగా మారింది. గాలి నాణ్యత పేలవమైన స్థాయిలో ఉంది. అయితే దీపావళి బాణసంచాతో ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. బలహీనమైన ఊపిరితిత్తులు ఉన్నవారికి, అలర్జీ సమస్య ఉన్నవారు ఈ గాలిని పీల్చడం ప్రమాదకరం. నిపుణులు ప్రదేశాలకు వెళ్లడాన్ని పరిమితం చేయాలని , సురక్షితంగా శ్వాస తీసుకోవడానికి మాస్కు లేదా ప్యూరిఫైయర్లను ఉపయోగించాలని కోరుతున్నారు.

దీపావళి బాణసంచా కాల్చడం ప్రారంభం కావడానికి ముందే.. అనేక ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉంది. రోడ్లమీద ప్రయాణించే వాహనాలు, పరిశ్రమల నుంచి వెలువడే విష వాయులు, విషపూరిత పొగ ఇళ్ళు , రోడ్లను కప్పేస్తున్నాయి. ఇప్పటికే పెళుసుగా ఉండే ఊపిరితిత్తులు ఉన్నవారికి, సిఓపిడి లేదా ఇతర శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారికి.. వాయు కాలుష్యం అసౌకర్యంగా ఉంటుంది. ప్రమాదాన్ని కూడా కలిగిస్తుంది. దీపావళి పండుగ పటాకులు కాల్చే సమయం దగ్గర పడుతున్నందున.. సరైన జాగ్రత్తలు తీసుకోవడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

దీపాల పండుగ ఆనందం, ఐక్యతను తెస్తుంది. కానీ దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారికి (క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్)బాణా సంచా కాల్చడం వలన వెలువడే పొగ, కాలుష్యం తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయి. బాణసంచా కాల్చడం వలన వచ్చే కణికలు, విష వాయువుల వలన శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులను మరింత తీవ్రతరం చేస్తుంది. దగ్గును ప్రేరేపిస్తుంది. తగిన జాగ్రత్తలు తీసుకోక పోతే ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి కూడా తలెత్తుతుంది.

**దీపావళికి ముందే ఏ జాగ్రత్తలు తీసుకోవాలంటే..**

**వైద్యుడిని సంప్రదించండి:** మీ చికిత్స ప్రణాళికను సమీక్షించండి, మందులు, ఇన్హేలర్లు ఇంట్లో నిల్వ ఉన్నాయని నిర్ధారించుకోండి. రెస్క్యూ ఇన్హేలర్ను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోండి.

**వాతావరణాన్ని సిద్ధం చేసుకోండి:** మీ ప్రధాన నివాస ప్రాంతంలో హెచ్ ఈపిఏ ఫిల్టర్ ఉన్న ఎయిర్ ప్యూరిఫైయర్ను ఉపయోగించండి. ఇండోర్ కాలుష్యాన్ని తగ్గించడానికి కిటికీలు , తలుపులను మూసివేయండి.

**టీకాలు వేయించుకోండి:** శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గించడానికి ఫ్లూ , న్యుమోనియా టీకాలను తీసుకోండి.

**ముందుగా ప్లాన్ చేసుకోండి:** కాలుష్య స్థాయిలు సాపేక్షంగా తక్కువగా ఉన్నప్పుడు రోజు ముందుగా బహిరంగ కార్యకలాపాలను పూర్తి చేయండి.

**ఇండోర్ గాలి నాణ్యతను మెరుగుపరచండి:** కాలుష్య భారాన్ని సహజంగా తగ్గించడానికి పీస్ లిల్లీ, స్నేక్ ప్లాంట్ వంటి గాలిని శుద్ధి చేసే ఇండోర్ మొక్కలను ఉంచండి.

వీలైనంత వరకు ఇంటి లోపలే ఉండండి. ముఖ్యంగా బాణసంచా కాల్చే సమయంలో.. తరువాత. కిటికీలు మూసి ఉంచండి.

తప్పనిసరిగా బయటకు అడుగు పెట్టవలసి వస్తే.. హానికరమైన గానిలి పీల్చడాన్ని తగ్గించడానికి ధృవీకరించబడిన N 95 లేదా N 99 మాస్క్ ధరించండి.

వెచ్చని ద్రవాలు పుష్కలంగా త్రాగండి , వాపును పెంచే నూనె పదార్థాలను లేదా వేయించిన ఆహారాలను నివారించండి.

దగ్గు, గురక లేదా ఊపిరి ఆడకపోవడం వంటి సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండండి. సూచించిన మందులను వెంటనే వాడండి. లక్షణాలు తీవ్రమైతే వైద్య సలహా తీసుకోండి.

దీపావళి తర్వాత ఇంటిలోకి సురక్షితంగా గాలి ప్రసరించేందుకు ప్రత్యామ్నాయం

వాయు కాలుష్య స్థాయిలు తగ్గడం ప్రారంభించిన తర్వాత తాజా గాలి లోపలికి వచ్చేలా పరిమిత సమయం పాటు కిటికీలు తెరవండి.

ప్రతిరోజూ గాలి నాణ్యతను తనిఖీ చేయండి. బహిరంగ కార్యకలాపాలను తెలివిగా ప్లాన్ చేసుకోవడానికి గాలి నాణ్యత సూచిక యాప్లను ఉపయోగించండి. AQI తక్కువగా ఉన్న రోజుల్లో ఉదయం వాకింగ్ కు దూరంగా ఉండండి.

సమతుల్య ఆహారం తీసుకోండి, హైడ్రేటెడ్గా ఉండండి. వైద్యుడు సూచించిన విధంగా శ్వాస వ్యాయామాలు చేయండి.

సూర్య
హైదరాబాద్
సోమవారం
20 అక్టోబర్ 2025



suryachitramagazine@gmail.com



# బాలయ్యతో త్రివిక్రమ్

పరిశ్రమలో కొన్ని కాంబినేషన్స్‌కు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. రాజమౌళి- ప్రభాస్, రాజమౌళి- ఎన్టీఆర్, సుకుమార్- అల్లు అర్జున్ ఇలాంటి డైరెక్టర్ - హీరో కాంబినేషన్ లు టాలీవుడ్ లో బాగానే సక్సెస్ అయ్యాయి. ఈ క్రమంలోనే మరికొన్ని కాంబినేషన్ లు మిస్ అవుతాయి కూడా. ఎన్నిసార్లు కలిసి సినిమా చేయాలనుకున్నా.. అది కొన్ని కారణాల వల్ల కుదరదు. అచ్చం అలాగే మాటల మాంత్రికుడు త్రివిక్రమ్- నందమూరి బాలకృష్ణ కాంబో సెట్ అయినట్లే అయ్యి, మళ్లీ బ్రేక్ పడింది. 100కు పైగా సినిమాలు తీసిన బాలయ్యతో త్రివిక్రమ్ మాత్రం సినిమా తీసే అవకాశం రాలేదు. అప్పట్లో ఓ సారి వచ్చినా, అది వచ్చినట్లే వచ్చి చేజారిపోయింది. ఇంతకీ ఆ కథేంటంటే అనే వివరాల్లోకి వెళితే, 2000ల్లో డైరెక్టర్ త్రివిక్రమ్ మంచి సినిమాలు తీశారు. బ్లాక్ బస్టర్లకు రైటర్‌గానూ పనిచేశారు. ఆయన రచయితగా పరిశ్రమలోకి అడుగుపెట్టారు. మొదట సినిమాలకు డైలాగ్స్ రాసి తన పెన్ను పవర్ చూపించారు. అయితే డైరెక్టర్ కాకముందు త్రివిక్రమ్ దర్శకుడు విజయ్ భాస్కర్ వద్ద రచయితగా పనిచేశారు. నువ్వు నాకు నచ్చావ్, మన్మధుడు, మల్లీ





శ్వరి సినిమాలకు ఆయన అందించిన డైలాగులు, పంచ్‌లు పీక్స్ అసలు. ఈ సినిమాలు ఇప్పటికీ టీవీల్లో వస్తే ప్రేక్షకులు మిస్ అవ్వరు. ఈ సినిమాలు అప్పట్లోనే క్లాసిక్స్‌గా హిట్ అయ్యాయి. ఇక 2002లో నువ్వే నువ్వే సినిమాతో త్రివిక్రమ్ దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత మహేష్ బాబుతో అతడు, ఖలేజా, పవన్ కల్యాణ్ జల్సా సినిమాలు తెరకెక్కించారు. మరోవైపు విజయ్ భాస్కర్ కూడా తనతన ప్రాజెక్ట్ లతో బిజీగా అయిపోయారు. బాలయ్యతో సినిమా చేసే అవకాశం వచ్చింది. కానీ ఈ కారణం వల్ల ఈ ఇద్దరూ బాలయ్యను డైరెక్ట్ చేయలేకపోయారు. ఈ విషయాన్ని తానే రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. ఆయన బి.గోపాల్ తెరకెక్కించిన లారీ డ్రైవర్ సినిమాకు అసిస్టెంట్ దర్శకు డిగా పనిచేశారట. ఆయన పనితనం, నిబద్ధత బాలయ్యకు తెగ నచ్చేశాయట. అందుకే ఆయనకతో సినిమా చేస్తానని అప్పుడే మాట ఇచ్చారని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ఓ సారి ఫోన్ చేసి మరీ సినిమా కోసం అడిగారట. అప్పటికే త్రివిక్రమ్ కూడా ఆయన టీమ్‌లో రైటర్‌గా చేరారు. దీంతో సినిమా పట్టాలెక్కించాలని సన్నాహాలు చేశారు. కానీ ఈ కాంబో సెట్ అవ్వలేదు. ఎందుకంటే.. విజయ్ భాస్కర్ అప్పుడు మల్లీశ్వరి సినిమా చేస్తుండడంతో బాలయ్య సినిమా పోస్ట్ పోన్ చేయాల్సి వచ్చింది. ఇక ఆ తర్వాత బాలయ్యను డైరెక్ట్ చేసే ఛాన్స్ మాత్రం ఇద్దరికీ రాలేదు. ఈ ఇద్దరితో పాటు మరోవైపు బాలయ్య కూడా తమ తమ సినిమాలతో బిజీగా ఉండ డంతో కుదరలేదు. కానీ, త్రివిక్రమ్- బాలయ్య కాంబోలో రైటర్‌గా అయినా సినిమా పడి ఉంటే అదిరిపోయేదని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. త్రివిక్రమ్ డైలాగ్‌లో పంచ్, బాలయ్య డైలాగ్ డెలివరీ పవర్ అన్నీ ఒక సినిమాలో ఉండి ఉంటే మాస్, క్లాస్ థియేటర్లు బద్దలయ్యేవని కామెంట్లు చేస్తున్నారు.

# రెబల్స్‌ని ఆపడం కష్టమే



రెబల్ స్టార్ ప్రభాస్ సందీప్ వంగ కాంబినేషన్‌లో స్పిరిట్ సినిమా అనౌన్స్ చేసి రెండేళ్ల పైన అయ్యింది. అయినా కూడా సినిమా సెట్స్ మీదకు వెళ్లలేదని రెబల్ ఫ్యాన్స్ ఫీల్ అవుతున్నారు. ఐతే అలాంటి వారి కోసమే ఒక అదిరిపోయే అప్డేట్ వచ్చింది. రెబల్ స్టార్ ఫ్యాన్స్ అంతా ఖుషి అయ్యేలా సందీప్ వంగ సినిమాను నవంబర్ ఫస్ట్ వీక్ నుంచి మొదలు పెడుతున్నారట. స్పిరిట్ సినిమా ప్రతి యాస్పెక్ట్‌లో రెబల్ స్టార్ ఫ్యాన్స్ ని దృష్టిలో పెట్టుకునే సందీప్ వంగ ప్లానింగ్ చేస్తున్నాడట. ఇప్పటికే సినిమాకు మ్యూజిక్ సిట్టింగ్స్ పూర్తయ్యాయి. ప్రభాస్ వరుస సినిమాలతో బిజీ.. ఇక సెట్స్ మీదకు వెళ్లడమే ఆలస్యం ఆరు నెలల్లో సినిమా పూర్తి చేసి పెట్టేలా ప్లాన్ చేస్తున్నాడు సందీప్ వంగ. అతని సినిమాలు ప్రీ ప్రొడక్షన్ ఎక్కువ టైం తీసుకుంటాడు కానీ ఒక్కసారి సెట్స్ మీదకు వెళ్తే చకచకా పని కానిచ్చేస్తాడు. అందులోనూ ఇప్పుడు ప్రభాస్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. అతని డేట్స్ ఇస్తే చాలు అన్న విధంగా పరిస్థితి ఉంది. అందుకే సందీప్ ఇన్నాళ్లు వెయిట్ చేశాడు. ఐతే స్పిరిట్ మోడ్ లోకి వస్తే చాలు ప్రభాస్‌ని తనకు కావాల్సిన విధంగా మార్చుకునేందుకు సందీప్ పర్ఫెక్ట్ ప్లాన్ సిద్ధం చేశాడు. ప్రభాస్ ఆల్రెడీ చేతినిండా సినిమాలతో ఉన్నాడు. ఐతే వాటికి ప్రత్యేకంగా స్పిరిట్ ఉండేలా చేస్తున్నా డట. సినిమాలో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ గా కనిపిస్తాడని తెలుస్తుంది. విలన్‌గా సౌత్ కొరియన్ యాక్టర్‌ని తీసుకుంటున్నారని కూడా వార్తలు వచ్చాయి. ప్రభాస్‌తో త్రిప్తి డిమ్రి హీరోయిన్ గా.. అంతేకాదు ప్రభాస్ తో ఒకప్పటి హీరో తరుణ్, శ్రీకాంత్‌లు కూడా నటిస్తారని తెలుస్తుంది. సో ప్రభాస్ స్పిరిట్ కోసం సందీప్ గ్రౌండ్ వర్క్ అంతా పూర్తి చేశాడు. ఇక నవంబర్ నుంచి సినిమా సెట్స్ మీదకు వెళ్లడమే తరువాయి అని తెలుస్తుంది. ఈ సినిమాలో ప్రభాస్‌తో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా లాక్ అయ్యింది. యానిమల్‌తో సూపర్ పాపులర్ అయిన త్రిప్తి ప్రభాస్ సినిమాతో మరింత క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తుంది. సందీప్ వంగ సినిమా లవర్స్ అంతా కూడా అతని డైరెక్షన్‌లో ప్రభాస్‌ని ఎలా చూపి స్తాడా అన్న ఎగ్జైట్ మెంట్ ఉంది. ఐతే ఈ సినిమాలో సరికొత్త ప్రభాస్‌ని చూస్తామంటూ హింట్స్ వస్తున్నాయి. సో ఈ నవంబర్‌లో మొదలవుతున్న స్పిరిట్ 2026 సెకండ్ హాఫ్ రిలీజ్ సెట్ చేస్తారా లేదా అన్నది చూడాలి.

# దిల్ రాజు కమ్ బ్యాక్ ప్లాన్

టాలీవుడ్ బడా నిర్మాత దిల్ రాజు గురించి అందరికీ తెలిసిందే. డిస్ట్రిబ్యూటర్ గా కెరీర్ స్టార్ట్ చేసిన ఆయన.. ఆ తర్వాత నిర్మాతగా మారారు. ఎన్నో సినిమాలను రూపొందించిన ఆయన.. తెలుగులో అగ్రనిర్మాతల్లో ఒకరిగా నిలిచారు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై అనేక చిత్రాలు నిర్మించి బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నారు. కానీ ఇటీవల దిల్ రాజు నిర్మించిన సినిమాల్లో గేమ్ ఛేంజర్, ఫ్యామిలీ స్టార్, తమ్ముడు నిరాశపరిచిన విషయం తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ గా మిగిలి నష్టాలు తెచ్చిపెట్టాయి. సంక్రాంతికి వస్తున్నాం మూవీతో హిట్ దక్కినా.. దిల్ రాజుపై విమర్శలు మాత్రం వచ్చాయి. ఇప్పుడు ఆయన కమ్ బ్యాక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. ప్రస్తుతం దిల్ రాజు.. భారీ ప్లాన్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. మళ్లీ బాక్సాఫీస్ వద్ద ఓ రేంజ్ లో హిట్స్ అందుకుని సత్తా చాటేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో ఓ మూవీ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల పవన్ ఓజీ మూవీని దిల్ రాజు.. డిస్ట్రిబ్యూట్ చేసి లాభాలు అందుకున్నారు. ఇప్పుడు పవన్ తో చేయనున్న మూవీకి అనిల్ రావిపూడిని రంగంలోకి దింపనున్నారని తెలుస్తోంది. అయితే పవర్ స్టార్ సినిమాతోపాటు దిల్ రాజు ఇప్పుడు ప్రభాస్ తో మరో భారీ ప్రాజెక్ట్ కోసం సన్నాహాలు చేస్తున్నారు. వీరిద్దరూ గతంలో మిస్టర్ పర్ఫెక్ట్, మున్నా వంటి సినిమాలు చేయగా.. ఇప్పుడు మరో ప్రాజెక్టు కోసం చేతులు కలపనున్నారట. వచ్చే ఏడాది ఆ ప్రాజెక్టు మొదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. టాలీవుడ్ లో రెండు సినిమాలతోపాటు బాలీవుడ్ లో రెండు భారీ ప్రాజెక్టులకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అందులో ఒకటి సంక్రాంతికి వస్తున్నాం హిందీ రీమేక్ కాగా.. మరొకటి సల్మాన్ ఖాన్ తెరకెక్కనున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ అని టాక్. సల్మాన్ చేయనున్న మూవీకి వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించనున్నారని, అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుందని సమాచా రం. వీటితోపాటు కోలీవుడ్‌లో దిల్‌రాజు మరో సినిమా చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. గతంలో దళపతి విజయ్ హీరోగా వారిసు నిర్మించిన ఆయన.. ఇప్పుడు అజిత్ తో వర్క్ చేయాలని యోచిస్తున్నారట. ప్రస్తుతం ఆయన లైనప్ లో వేణు ఎల్దండి దర్శకత్వం వహిస్తున్న ఎల్లమ్మ మూవీ కూడా ఉంది. అలా టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ చిత్ర పరిశ్రమల్లో వివిధ సినిమాలు



చేస్తారని సమాచారం. మళ్లీ వరుసగా భారీ హిట్స్ దక్కించుకోవాలనే ప్రయ త్నంలో ఉన్నారని వినికిడి. సరైన కథలు, సరైన కాంబినేషన్లు ఎంచుకుంటే మళ్లీ ఫామ్ లో రానున్నారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు.

# నేనేమీ పర్ఫెక్ట్ కాదు



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత వివిధ రీజన్స్‌తో ఈ మధ్య ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు. మయోసైటిస్ కారణంగా సిని మాల నుంచి కాస్త బ్రేక్ తీసు కున్న సమంత, దాన్నుంచి కోలుకుని ఇప్పుడు మళ్లీ స్క్రీన్‌పై సందడి చేయడానికి రెడీ అయ్యారు. కెరీర్లో బిజీ అయ్యేందుకు ప్రయత్నిస్తూ, అందులో భాగంగానే సినిమాలు, బ్రాండ్ ఎండార్స్ మెంట్స్‌తో బిజీ అవుతున్నారు. ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నా రీసెంట్‌గా ఎన్డీ టీవీ వరల్డ్ సమ్మిట్‌లో పాల్గొన్న సమంత ఆ కార్యక్రమంలో తన కెరీర్‌తో పాటూ పర్సనల్ విషయాల గురించి కూడా ప్రస్తావించారు. తన లైఫ్‌లో జరిగిన ప్రతీదీ ప్రజల సమక్షంలోనే జరిగిందని చెప్పిన సమంత, హెల్త్ విషయంలో ఎంతో ఇబ్బంది పడ్డానని, అయినప్పటికీ ఆ టైమ్‌లో తనపై ఎన్నో విమర్శలొచ్చాయని, సోషల్ మీడియాలో అలా ఉండబట్టే ఇలా జరిగిందని తీర్పులు కూడా ఇచ్చేశారని, తన లైఫ్‌లో జరిగే వాటికి తనక్కూడా ఆన్సర్ తెలియదని, కానీ వాటి గురించే మాట్లాడాల్సి వస్తుందని, తానేమీ పర్ఫెక్ట్ కాదని, తాను కూడా జీవితంలో తప్పులు చేసి ఉండొచ్చని, ఎదురుదెబ్బలు తిన్నా నని, కానీ ఇప్పుడు బెటర్ అయ్యానని చెప్పుకొచ్చారు సమంత. అందుకే పుష్పలో ఐటెం సాంగ్ చేశా ఎంత స్టార్ హీరోయిన్ అయినప్పటికీ సమంత ఇమేజ్‌కు ఓ తరహా పాత్రలే వచ్చేవి. అందుకే ఇమేజ్ మేకింగ్ కంటే సెల్ఫ్ ఛాలెంజ్ ముఖ్యమని భావించిన సమంత తన కెరీర్‌ను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లే పాత్రలు చేయాలని కోరుకుని అందులో భాగంగానే పుష్పలో ఐటెంసాంగ్ చేసి నట్టు చెప్పు కొచ్చారు. ఐటెంసాంగ్ చేయాలనే డెసిషన్ తన పర్సనల్ అని, తన బౌండరీస్ ఏంటో తెలుసు కోవడానికే తాను ఆ సాంగ్‌ను చేశానని ఆమె పేర్కొన్నారు. పట్టించుకోవడం మానేశా తాను సెక్సీగా ఉంటానని తనకే అని పించలేదని, అందుకే డైరెక్టర్లు కూడా తనకు బోల్డ్ క్యారెక్టర్లు ఇవ్వలేదని చెప్పిన సమంత, పుష్పలో ఐటెం సాంగ్ రూపంలో తనకు ఛాన్స్ రావడంతో దాన్ని ఛాలెంజ్‌గా తీసుకుని తన లిమిట్స్ ఏంటో తెలుసుకోవాలనుకున్నానని, ఎవరూ ఊహించని విధంగా ఊ అంటావా సాంగ్‌కు నేషనల్ లెవెల్‌లో గుర్తింపు వచ్చిందని సమంత చెప్పారు. గత కొన్నాళ్లుగా తాను అన్నింటినీ పట్టించుకోవడం మానేశానని చెప్తున్న సమంత, క్రమశిక్షణ, ప్రశాంతతకు ప్రాధా న్యత ఇస్తున్నట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరికీ ఆశయాలు ఉండాలని, ఆ ఆశయాలకు ఓ ఉద్దేశం కూడా తోడవ్వాలని సమంత సూచించారు.

# నీలిరంగు చీరలోన...



'సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో 'సీత'గా సుస్థిర స్థానం సంపాదించుకుంది మృణాల్ ఠాగూర్. తొలి సినిమాతోనే అద్భుతమైన నటన, సంప్రదాయ మైన అందంతో అందరినీ ఆకట్టుకుని, టాలీవుడ్?లో గోల్డెన్ లెగ్?గా మారిపోయింది. అప్పటి నుంచి తెలుగులో వరుస అవ కాశాలు అందుకుంటూ కెరీర్?లో దూసుకుపోతోంది. సోషల్ మీడి యాలో ఎప్పుడూ యాక్టివ్?గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా దీపావళి గ్లోతో మెరిసిపోతున్న ఫొటోలను షేర్ చేసింది. రాయల్ బ్లూ కలర్ శారీలో, దానికి మ్యాచింగ్?గా డిజైనర్ బ్లౌజ్ ధరించి ఎంతో హుందాగా, అందంగా కనిపిస్తోంది. "దివా లీ గ్లామ్ మోడ్ యాక్టివేటెడ్" అనే క్యా ప్షన్?తో పండగ శోభను ముందే తీసు కొచ్చింది. ఆమె లుక్?కి, స్టైల్?కి ఫ్యాన్స్ ముగ్ధులవుతున్నారు. మృణాల్ ఠాగూర్ కెరీర్ హిందీలో మొదట టెలివిజన్ సీరియల్స్?తో ప్రారంభమైంది. 'కుంకుమ్ భాగ్య' వంటి పాపులర్ సీరియల్స్?తో హిందీ ప్రేక్షకులకు దగ్గరైంది. ఆ తర్వాత మరాఠీ, హిందీ సినిమాల్లో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అయితే, 'సీతారామం' ఆమె కెరీర్?ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఆ తర్వాత వచ్చిన 'హాయ్ నాన్న'తో మరో క్లాసిక్ హిట్?ను తన ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం మృణాల్ చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది. హిందీలో 'పూజా మేరీ జాన్', 'సన్ ఆఫ్ సర్దార్2' వంటి చిత్రాలతో పాటు, టాలీవుడ్?లోనూ క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తోంది. విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ నటిగా తనను తాను నిరూ పించుకోవడానికి ప్రయత్ని స్తోంది. ఒకవైపు గ్లామరస్ పాత్రలతో, మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో మృ ణాల్ ఠాగూర్ తనకంటూ ఓ ప్రత్యేకమైన ఇమేజ్?ను క్రియేట్ చేసుకుంటోంది.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**


దీపావళి
శుభాకాంక్షలు
ప్రజలకు,
ప్రజాప్రతినిధులకు,
అధికారులకు,
అనధికారులకు,
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
విజయదశమి
శుభాకాంక్షలు.
పట్టణ రేషన్ డీలర్ల సంఘం,
మహబూబ్‌నగర్


జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు,
కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు,
శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు
ఎమ్మెల్యే, మహబూబ్‌నగర్
దీపావళి
శుభాకాంక్షలు
ఆనంద్ కుమార్ గౌడ్
మాజి మున్సిపల్ చైర్మన్, మహబూబ్‌నగర్, గౌడ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు


మనసున్న మా"రాజు",
రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్‌ఛార్జ్
శ్రీ చమర్తి జగన్‌మోహన్ రాజు గారికి
హార్థిక జన్మదిన
శుభాకాంక్షలు
నిండు నూరేళ్ళు సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలు
మన్ననలు పొందుతూ జనం మెచ్చిన నేతగా
ఎదగాలని మనసారా కోరుకుంటున్నాం.
ఇట్లు
రాజంపేట నియోజకవర్గ టిడిపి నాయకులు,
కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, మిత్రులు


పుల్కల్ మండల ప్రజలందరికీ
దీపావళి
శుభాకాంక్షలు
దుర్గ రెడ్డి
పుల్కల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు


SRI SAI RAM FABRICS
SUITING SHIRTING READYMADE
MEN'S EXCLUSIVE
KIDS
దీపావళి
శుభాకాంక్షలు
సంగారెడ్డి
పట్టణ ప్రజలకు
దీపావళి
శుభాకాంక్షలు
నరేశ్ కామినేని
మేనేజింగ్ డైరెక్టర్


సంగారెడ్డి
పట్టణ ప్రజలకు
దీపావళి
శుభాకాంక్షలు
DR.PAVAN KUMAR
Consultant Neuro Physician
DR .V.SRINIVAS
General physician & Diabetologist
DR.SHAILAJA KRISHNA
GYNECOLOGIST AND OBSTETRICIAN
DR. BALU MAHENDRA
GENERAL&LAPAROSCOPIC SURGEON
DR.GANDAM SANDEEP KUMAR
Dr. ABDUL RAWOOF
Consultant Orthopaedic and Trauma surgeon
సాహితి హాస్పిటల్
Opp: Rythu Bazar-Main Road, Sangareddy
PH : 08455-277148, 7993407646
24/7 Emergency Services
RAMU SAHITHI
Managing Director


దీపావళి
శుభాకాంక్షలు
సదాశివపేట పట్టణ
మరియు మండల
ప్రజలకు మరియు అధికారులకు
దీపావళి
శుభాకాంక్షలు
రత్నాకర్ రెడ్డి పబ్బతి


దీపావళి
శుభాకాంక్షలు
సంగారెడ్డి పట్టణ ప్రజలకు
దీపావళి
శుభాకాంక్షలు
CITY SUPER SPECIALITY
HOSPITAL
Opp: Bharat Gas Office,Beside More Super Market, Main Road, Sangareddy - 502001
PH: 08455-279997, CELL: 9133227868


కొడిపల్లి మండల ప్రజలకు మా కస్టమర్ల కు & బంధుమిత్రులకు
దీపావళి
శుభాకాంక్షలు మరియు
'సూర్య' దినపత్రికకు
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
దీపావళి
శుభాకాంక్షలు
రాగుల భూమయ్య పటేల్ - నందిని ట్రేడర్స్
కొడిపల్లి మండలం, మెదక్ జిల్లా
9441617783


దీపావళి
శుభాకాంక్షలు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ప్రజాప్రతినిధులకు మరియు
అమీన్‌పూర్ మునిసిపాలిటీ ప్రజలకు
దీపావళి
శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ ఏనుగుల కవిత శ్రీనివాస్ రెడ్డి
14వ వార్డు మాజీ కౌన్సిలార్